

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

నల్లగొండ  fb.com/vaartha

PUBLISHED FROM NALGONDA, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

11-10-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 252 పేజీలు : 10+4 వెల : 6.50



బంజారాహిల్స్‌లో రూ.3 కోట్ల నగదు పట్టివేత 3లో

ఆర్టీసీ దసరా ధమాకా: బస్సెక్కితే బహుమతులు 6లో




బాంబు దాడుల్లో గాజాలో కూలిపోయిన భవనం నుంచి క్షతగాత్రులను బయటకు తీస్తున్న దృశ్యం

## దిగ్బంధంలో గాజా

### సరిహద్దుల్లో ఆగని పోరు

**ఇజ్రాయెల్‌కు అండగా అమెరికా, బ్రిటన్, ఇటలీ, జర్మనీ**

**గాజాస్ట్రిప్, ఇజ్రాయెల్ దక్షిణ ప్రాంతంలో భారీగా ఆస్తి, ప్రాణ నష్టం**

**ఇరువైపులా 1600 మందిపైగా మృతి**

**జెరూసలెం, అక్టోబరు 10:** పాలస్తీనా ఉగ్రవాద సంస్థ హమాస్ దాడులతో ఇజ్రాయెల్ ఉక్కిరిబిక్కిర వుతోంది. రెండు దేశాల మధ్య నెలకొన్న యుద్ధం తీవ్ర రూపం దాల్చుతోంది. హమాస్ దాడిని ఎదు ర్కొనేందుకు ఇజ్రాయెల్ చేసే అన్ని ప్రయత్నాలకు తాము అండగా ఉంటూ మద్దతు ఇస్తామని అమెరికా సహా యూకె, ఫ్రాన్స్, ఇటలీ, జర్మనీ దేశాలు తాజాగా ప్రకటించాయి. దాడులు, ప్రతిదాడులతో రెండు దేశాల్లోని ప్రభావిత ప్రాంతాలు దద్దరిల్లుతున్నాయి. ప్రధానంగా గాజా స్ట్రిప్, ఇజ్రాయెల్ దక్షిణ ప్రాంతం లో యుద్ధ ప్రభావం ఎక్కువగా కనిపిస్తోంది. ఇప్పటికే రెండు వైపులా 1,600 మందికిపైగా ప్రాణాలు కోల్పోగా, దాదాపు వేల సంఖ్యలో ప్రజలు గాయాలపాలయ్యారు. యుద్ధం నేపథ్యంలో ఇజ్రా యెల్‌కు పలు దేశాలు మద్దతు ప్రకటించాయి. ఇజ్రాయెల్‌కు మద్దతుగా అమెరికా అధ్యక్షుడు ≫2

# కెసిఆరా? మోడీయా!



ఆదిలాబాద్‌లో మంగళవారం బిజెపి జనగర్జన బహిరంగ సభకు హాజరైన అశేష ప్రజానీకం



సభలో ప్రసంగిస్తున్న కేంద్రహోంమంత్రి అమిత్‌షా

**తన కుటుంబం కోసమే పనిచేస్తున్న కెసిఆర్**

**దేశం కోసం శ్రమిస్తున్న మోడీ**

**బిఆర్ఎస్ స్టీరింగ్ మజ్లిస్ చేతిలో ఉంది**

**ఆదివాసీలకు అండగా ఉండేది బిజెపియే**

**ఆదిలాబాద్ సభలో కేంద్రహోంమంత్రి అమిత్‌షా**

**బిఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలు ఒక్కటే: కిషన్‌రెడ్డి**

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త:** మంగళవారం ఆదిలాబాద్‌లో జరిగిన జన గర్జన బహిరంగ సభలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా బిఆర్ఎస్ గురించి చాలా ఘాటుగా మాట్లాడారు. సీఎం కేసీఆర్ తన కుటుంబం కోసం పీఎం మోడీ దేశం కోసం పనిచేస్తున్నారు. ఎవరు ఉండాలో మీరే నిర్ణయించుకోవాలని అమిత్ షా అన్నారు. ఆదిలాబాద్ గడ్డపై ఎన్నికల శంఖారావాన్ని జన గర్జనతో మొదలు పెట్టడం జరిగింది. ఈ సభకు తరలివచ్చిన అఖండమైన జనాన్ని చూస్తుంటే మనసు పులకరిస్తుందని, 10 సంవత్సరాల నుంచి మీరు పడుతున్న కష్టాలు ఢిల్లీ వరకు వినిపిస్తున్నాయి అతి త్వరలో మీ కష్టాలను తీర్చేస్తాం అని అన్నారు. ఆదిలాబాద్ గడ్డ కొమురం భీం అడ్డా ఆదిలాబాద్ పవిత్ర భూమి ఈ భూమి పై కొమురం భీం నడయాడిన జిల్లా ఇక్కడికి రావడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఆదివాసీల బిడ్డ కొమురం భీం పేరు వినగానే రోమాలు నిక్కబడుచుకుంటున్నాయి. గిరిజన ఆడపడుచైన ద్రుపది ముర్మును రాష్ట్రపతిగా నియమించింది మోడీ ≫2


50 యేళ్లలో ప్రపంచంలోనే భారత్ కీలకపాత్ర: అమిత్‌షా 2లో


## గ్రూప్-2 పరీక్ష వాయిదా

**జనవరి 6, 7 తేదీల్లో నిర్వహణ**

### రెండోసారి వాయిదా పడిన పరీక్షలు

**హైదరాబాద్, అక్టోబరు 10, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో నవంబర్ 2, 3 తేదిల్లో నిర్వహించాలని నిర్ణయించిన గ్రూప్-2 పరీక్షలు వాయిదా పడ్డాయి. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు ఉన్నందున పరీక్షలను వాయిదా వేస్తున్నట్టు తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్‌సీ) ప్రకటించింది. తిరిగి పరీక్షలను 2024 జనవరి 6, 7 తేదిల్లో నిర్వహించాలని నిర్ణయించినట్టు కమిషన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపింది. గ్రూప్-2 పరీక్షలు వాయిదా పడటం ఇది రెండో సారి. వాస్తవంగా గ్రూప్-2 పరీక్షలను ప్రకటించినపుడు ఆగస్టు 29, 30 తేదిల్లో నిర్వహించాలని నిర్ణయించారు. అయితే ఆ సమయంలో వరుసగా పోటీ పరీక్షలు ఉన్నందున గ్రూప్-2 పరీక్షలను వాయిదా వేయాలని నిరుద్యోగులు కోరారు. దీంతో గ్రూప్-2 పరీక్షను నవంబర్ 2, 3 తేదిల్లో నిర్వహించనున్నట్టు కమిషన్ ప్రకటించింది. ఇపుడు రాష్ట్రంలో నవంబర్ నెలలో అసెంబ్లీ ఎన్నికలను నిర్వహిస్తున్నందున నవంబర్ 2, 3 తేదీల్లో పరీక్షలను నిర్వహించడం ≫2

# అమిత్‌షా మాటలన్నీ అసత్యాలే

### ఆయన పార్టీకి త్వరలో గుణపాఠం తప్పదు

### తెలంగాణలో మత రాజకీయాలు చెల్లవు

### బిజెపికి 110 స్థానాల్లో డిపాజిట్లు గల్లంతు ఖాయం

### అమిత్‌షా కొడుకు ఎప్పుడు క్రికెట్ ఆడారో స్పష్టం చేయాలి

### కెటిఆర్ ఘాటు కౌంటర్



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబర్10:** మోడీ,అమిత్‌షా ఎన్ని అబద్ధాలాడినా... బిజెపికి తిరస్కారం తప్పదని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,మంత్రి కల్వకుంట్ల తారాక రామారావు స్పష్టం చేశారు. ఆదిలాబాద్ పర్యటనలో కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్‌షా చేసిన వ్యాఖ్యలపై ఆయన ధ్వజమెత్తారు. అబద్ధాల అమిత్‌షా పార్టీకి రాష్ట్రంలో గుణపాఠం తప్పదన్నారు. అమిత్‌షా ప్రసంగమంతా అబద్ధాలేనని... తెలంగాణ ఎన్నికల్లో మళ్లీ బిజెపికి 110 స్థానాల్లో డిపాజిట్ గల్లంతు ఖాయమన్నారు. పరివార్‌వాద్ అంటూ అమిత్‌షా మాట్లాడితే ప్రజలు పరిహాసం చేస్తున్నారన్న కెటిఆర్... ఏ క్రికెట్ కప్ సాధించారని జైషా బీసీసీఐ పదవిలో ఉన్నారని నిలదీశారు. అమిత్‌షా కుమారుడు క్రికెట్ ఎప్పుడు ఆడారో.. ఎక్కడ ఎవరికి కోచింగ్ ఇచ్చారో స్పష్టం చేయాలని కెటిఆర్ డిమాండ్ చేశారు. ఎలాంటి అర్హతలు లేకున్నా బిసిసిఐ సెక్రటరీగా ఉన్న కొడుకు విషయంలో ఉన్న పరివార్‌వాద లబ్ధి గురించి అమిత్‌షా మాట్లాడితే మంచిదని అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజల ఆశీస్సులతో పదేపదే తిరిగి ఎన్నికవుతున్న నాయకుల గురించి,కుటుంబ పాలన పేరుతో ప్రశ్నించే నైతిక హక్కు అమిత్‌షా లాంటి వారికి లేదన్నారు. పదేళ్లలో రాష్ట్రానికి బిజెపి ఒక్క విద్యా సంస్థ ఇవ్వలేదన్నారు. తెలంగాణలో మత రాజకీయాలు చెల్లవని, రైతుల ఆత్మల్లో తెలంగాణ అగ్రస్థానమన్న అమిత్ షా వ్యాఖ్యలు అసత్యమన్నారు. రైతు సంక్షేమం దేశంలో తెలంగాణ అగ్రస్థానంలో ఉందన్నారు. సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు పునరుద్ధరిస్తామని.. ఐదేళ్ల కిందట ఆదిలాబాద్ సభలో అమిత్‌షా ఇచ్చిన హామీ ఏమైంది అని ప్రశ్నించారు. ఇచ్చిన మాట నిలబెట్టుకునే సత్తాలేని ప్రభుత్వమని... బిజెపి కేంద్రంలో ఉండటం తెలంగాణ ప్రజల దురదృష్టమన్నారు. సంవత్సరాల కిందనే గరిజన యూనివర్సిటీకి అవసరమైన స్థలాన్ని రాష్ట్ర ప్రభుత్వం అప్పజెప్పినా ఇప్పటిదాకా యూనివర్సిటీని ఏర్పాటు చేయలేదన్నారు. పైగా యూనివర్సిటీకి భూమి కేటాయించలేదు అనేది పూర్తిగా అబద్ధమన్నారు. తెలంగాణకు కేంద్రం ఒక్క మెడికల్ కాలేజీ, నవోదయ విద్యాలయం,కేజీబీవీ కూడా ఇవ్వలేదని ధ్వజమెత్తారు. బిజెపిని నమ్మే పరిస్థితిలో తెలంగాణ ప్రజలు లేరని,తెలంగాణ ప్రజలు బిజెపికి తగిన బుద్ధి చెప్పారన్నారు. ఆదానీ గురించి మాట్లాడమంటే ప్రధానికి ఎందుకు నోరు పెరగలదని... మా స్టీరింగ్ మా చేతుల్లోనే ఉంది,బిజెపి స్టీరింగ్ ఆదానీ చేతుల్లో ఉందన్నారు. రైతు సంక్షేమంలో తెలంగాణ దేశంలోనే అగ్రస్థానంలో ఉందన్న కెటిఆర్... ప్రజల భావోద్వేగాలు రెచ్చగొట్టేందుకే అమిత్‌షా అబద్ధాలు మాట్లాడుతున్నారంటూ మండిపడ్డారు.తెలంగాణ రాష్ట్రానికి ఒక్కటంటే ≫2


జనగామ అభ్యర్థిగా పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఖరారు 7లో




## ఇక ప్రచార బరిలోకి కెసిఆర్

**41 స్థానాల్లో 3 విడతలుగా ప్రచారం**

### తొలుత మూడు సభలు..

**15న హుస్నాబాద్‌లో తొలిసభ, నవంబర్ 9న రెండు చోట్ల నామినేషన్ దాఖలు**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబర్10:** అసెంబ్లీ ఎన్నికల నగరా మోగడంతో బిఆర్ఎస్ అధినేత,ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు విస్తృతంగా ఎన్నికల ప్రచారానికి సన్నద్ధమవుతున్నారు. అస్వస్థత నుంచి కోలుకుంటున్న ఆయన ఎన్నికల ప్రచార సభలకు ప్రణాళికను రూపొందించుకున్నారు. మొదటి దశలో మొత్తం నాలుగు విడతల్లో 41 స్థానాల్లో ఎన్నికల సభల్లో పాల్గొని ప్రచారం చేయన్నారు. ఈనెల 15న హుస్నాబాద్‌లో సాయంత్రం తొలి ఎన్నికల సభలో ప్రచారం చేయనున్నారు. తొలి విడతలో 16 నుంచి 18 వరకు (జనగాం,భువనగిరి,సిరిసిల్ల,సిద్దిపేట, జడ్చర్ల,మేడ్చల్) ఆరు సభల్లో పాల్గొంటారు. రోజుకు రెండు చొప్పున ప్రచార సభల్లో పాల్గొంటారు. రెండో విడతలో 26 నుంచి 31వ తేదీ వరకు(అచ్చంపేట,నాగర్‌కర్నూల్,మునుగోడు,పాలేరు, స్టేషన్‌ఘన్‌పూర్,కోదాడ్,తుంగతుర్తి,ఆలేరు,జుక్కల్,బాన్సు వాడ,నారాయణఖేడ్,హుజూర్‌నగర్,మిర్యాలగూడ,దేవరకొండ) 14 సభల్లో పాల్గొంటారు. రోజుకు మూడు సభల చొప్పున పాల్గొంటారు. మూడో విడతలో నవంబర్ 1వ తేదీ నుంచి 3వ తేదీ వరకు(సత్తుపల్లి,ఇల్లందు,నిర్మల్,బాలకొండ,ధర్మపురి, భైంసా,ఆర్మూర్,కోరుట్ల) 8 సభల్లో పాల్గొంటారు. మొదటి రోజు రెండు సభల్లో పాల్గొంటారు. 2,3 తేదీల్లో మూడేసి సభల చొప్పున పాల్గొంటారు. నాల్గొవ విడతలో నవంబర్ 5వ తేదీ నుంచి 9వ తేదీ వరకు(కొత్తగూడెం,ఖమ్మం,గద్వాల్,మక్తల్,నారాయణపేట్,చెన్నూర్,మంథని,పెద్దపల్లి,సిర్‌పూర్,ఆసిఫాబాద్,బెల్లంపల్లి,కామారెడ్డి) 12 సభల్లో పాల్గొంటారు. 5వ తేదీన రెండు సభలు, 6,7,8 తేదీల్లో మూడేసి సభల చొప్పున పాల్గొంటారు. 9వ తేదీన గజ్వేల్‌లో మధ్యాహ్నం ఒంటిగంటకు నామినేషన్ దాఖలు చేస్తారు. అదే రోజు కామారెడ్డిలో మధ్యాహ్నం 3 గంటలకు నామినేషన్ దాఖలు చేసి తర్వాత సాయంత్రం 4 గంటలకు అక్కడ జరిగే బహిరంగ సభలో పాల్గొంటారు.



## ఇడి విచారణకు హాజరైన నవదీప్

**10 గంటలపాటు ప్రశ్నల వర్షం**

**హైదరాబాద్, అక్టోబర్ 10, ప్రభాతవార్త:** సంచలనం రేపిన టాలీవుడ్ డ్రగ్స్ కేసులో నటుడు నవదీప్ మంగళవారం కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ ఎదుట హాజరయ్యారు. ఇంతకు ముందు తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో (టి.నాబ్) ఎదుట నవదీప్ హాజరవడం తెలిసిందే. అక్కడ నమోదైన కేసులో ఈడీ విచారణ చేబట్టగా దీనికి సంబంధించి మరిన్ని వివరాలను సేకరించేందుకు ఈడీ అధికారులు నవదీప్‌కు తాఖీదులు ఇచ్చి మంగళవారం విచారణకు రావాలని ఆదేశించడం విదితమే. ఈడీ తాఖీదుల నేపథ్యంలో నవదీప్ మంగళవారం ఉదయం బషీర్‌బాగ్‌లోని ఈడీ కార్యాలయానికి వెళ్లగా అక్కడ ఈడీ అధికారులు నవదీప్‌ను ప్రశ్నించారు. నవదీప్‌కు ముగ్గురు నైజీరియన్లలో సంబంధాలున్నాయని ఆరోపణలు రావడం తెలిసిందే. ఇదే సమయంలో రాంచంద్ అనే వ్యక్తి నుంచి నవదీప్ డ్రగ్స్‌ను ఖరీదు చేసినట్లు ≫2




# వరుస కడుతున్న వారసులు!

### కాంగ్రెస్‌లో తారస్థాయికి చేరిన టిక్కెట్ల గొడవ

### ఉదయ్‌పూర్ డిక్లరేషన్‌కు బ్రేక్‌లు!

**హైదరాబాద్, అక్టోబర్ 10,ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ సామాజిక సమతుల్యత కోసం ప్రకటించిన ఉదయ్‌పూర్ డిక్లరేషన్‌కు ఇతరపార్టీల నుంచి వస్తున్న వలసలు, సీనియర్ నాయకుల వారసుల రాజకీయ ఆరంగేట్రం అవరోధంగా మారుతోన్నది. ఉదయ్‌పూర్ డిక్లరేషన్ అమలు చేస్తూ 34 నియోజకవర్గాలు ఇవ్వాలని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్‌ను కలిసిన వెనుకబడిన తరగతుల నాయకులు డిమాండ్ చేయగా తెలంగాణలో గెలుపు లక్ష్యంగానే పార్టీలు కేటాయిస్తామని ఖరాఖండిగా తెలిపారు. బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమతరావు కారణంగా మేడ్చల్, మెదక్ రెండు జిల్లాల కాంగ్రెస్ అధ్యక్షులు పార్టీకి రాజీనామా చేశారు. మల్కాజిగిరి స్థానం ఆశిస్తున్న బిసి నాయకుడు నందికంటి శ్రీదర్‌కు ఆశాభంగం కలిగింది. మైనంపల్లి హనుమంతరావు తనకు, తన కొడుక్కు టికెట్లు ఇస్తేనే పార్టీలోకి వస్తామని ముందుగానే పెట్టిన షర్తుకు కాంగ్రెస్ అధిష్ఠానం బేషర్తుగా ఒప్పుకొంది. మరోవైపు సీనియర్ నాయకులు వారి కుటుంబసభ్యుల కోసం తీవ్రంగా ఒత్తిడి చేస్తుండటంతో బలహీనవర్గాల అభ్యర్థికి అదిశాపంగా మారబోతున్నది. హుజూర్‌నగర్ అభ్యర్థి మాజి పిసిసి అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తనతో పాటు తన భార్య పద్మావతిరెడ్డికి కోదాడ అభ్యర్థిత్వంకు, జానారెడి తాను ఎంపిగా తన కుమారులు జైవీర్‌రెడ్డికి నాగార్జునసాగర్, రఘువీర్‌రెడ్డికి మిర్యాలగూడా టికెట్లు కావాలని పట్టుబడుతున్నారు. మల్లు రవి కొడుకు కోసం, ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా కొండ మురళి దస్తీ వేసి ఆపుకుంటున్నారు. మురళి తనకు తనభార్య సురేఖకు కూతురు సుష్మితకు టికెట్లు అడుగుతున్నారు. పి.జనార్ధన్‌రెడ్డి సంతానం విష్ణువర్ధన్‌రెడ్డి, విజయారెడ్డి కోరుకుంటున్నారు. సీతక్క తనతో పాటు తన కొడుకు సూర్యకు టికెట్టు అడుగుతున్నది. కేంద్రమాజీ మంత్రి బలరామ్‌నాయక్, అంజన్‌కుమార్‌యాదవ్‌లు తనతోపాటు తమ కొడుకులకు టికెట్టు కోరుతున్నారు. దామోదర రాజనర్సింహ తనతో పాటు తన కూతురు త్రిషకు టికెట్టు కావాలంటున్నారు. ఆదిలాబాద్ పూర్వపు జిల్లాలో ఇటీవలే కాంగ్రెస్‌లోకి చేరిన ట్రాన్స్‌పోర్టు అధికారి శ్యామ్‌నాయక్ తనకు తన భార్య ఎమ్మెల్యే రేఖానాయక్‌కు టికెట్ అడుగుతున్నారు. వారసులు లేదా వలస వచ్చే వారి కారణంగా టికెట్టు తిరస్కరణకు గురైనవారు అవమానభారంతో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వలసలు వారసుల కారణంగా 27 నియోజకవర్గాల్లో అభ్యర్థుల ఎంపిక అత్యంత విషమ పరీక్షగా అదిష్ఠానంకు మారింది. శాసనసభకు టికెట్టు కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఎవరు కూడా అసంతృప్తి చెందకుండా,తిరుగుబాట్లు తలెత్తకుండా వివాదరహితంగా స్క్రీనింగ్ కమిటీ రూపొందించే జాబితా వుండేలా కమిటీ చైర్మన్ మురళీధరన్, సభ్యులు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నట్లు తెలిసింది. మాజీ ఎంపిలు పొన్నం ప్రభాకర్, మధుయాష్కీ గౌడ్‌లు ఎమ్మెల్యేలుగా పోటీ చేయాలనుకోవడంతో ఆ రెండు నియోజకవర్గాల్లో ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ రెండు ధృవాలుగా చీలిపోయింది. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గంలో టికెట్లు ఆశించే ఇరువర్గాలు వీధుల్లో బలప్రదర్శనకు తోపులాటకు దిగుతున్నారు. 2014లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమిపాలైన మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్‌రెడ్డి స్థానికుడైన నన్ను కాదని కరీంనగర్ స్థానికుడికి ఎలా ఇస్తారనే ప్రశ్నను అధిష్ఠానంకు సంధిస్తున్నారు. ప్రవీణ్‌రెడ్డి ఇప్పటికే ఆయన ఇలాఖాలో ప్రచారంతో గోడలన్నింటిని నింపేసినాడు. హుస్నాబాద్ ఎమ్మెల్యేగా ఆ ప్రాంత అభివృద్ధికి పనిచేసిన అనుభవం వున్న ఆయన గత ఎన్నికల్లో 62వేల ఓట్లు పొంది టిఆర్ఎస్ అభ్యర్థి ఒడితెల సతీష్‌పై ఓటమిపాలైనారు. 2019లో కరీంనగర్ ఎంపిగా పోటీ చేసి ఓడిపోయిన పొన్నంప్రభాకర్ ఈ అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థికంటే ≫2



## మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు హైకోర్టులో ఊరట

**ఎన్నిక చెల్లదన్న పిటిషన్ కొట్టివేత**

**హైదరాబాద్, అక్టోబర్ 10, ప్రభాతవార్త:** తెలంగాణ పర్యాటక, ఎక్సైజ్ శాక మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు హైకోర్టులో ఊరట లభించింది. ఆయన ఎన్నికల చెల్లదంటూ దాఖలైన పిటిషన్‌ను ఉన్నత న్యాయస్థానం కొట్టివేసింది. 2018 అసెంబ్లీ ఎన్నికల సమయంలో శ్రీనివాస్‌గౌడ్ సమర్పించిన అఫిడవిట్‌లో మార్పులు చేర్పులు చేశారంటూ 2019లో మహబూబ్‌నగర్‌కు చెందిన రాఘవేంద్రరాజు అనే వ్యక్తి పిటిషన్ దాఖలు చేశారు. ఆ అఫిడవిట్‌లో తన ఆస్తులు, అప్పుల గురించి తప్పుడు సమాచారం అందించారని ఆరోపించారు. ఎన్నికల అఫిడవిట్‌ను ఒకసారి ≫2



ఆదిలాబాద్‌లో మంగళవారం జరిగిన జనగర్జన సభలో అభివాదం చేస్తున్న కేంద్రహోంమంత్రి అమిత్‌షా. చిత్రంలో కిషన్‌రెడ్డి, ఈటల, బండి తదితరులు

# కెసిఆరా? మోడీయా!

≫ సర్కార్, ఆదివాసీలకు ఎప్పుడు అండగా ఉండేది బిజెపి ప్రభుత్వం మాత్రమే, గిరిజన యూనివర్సిటీకి పదేళ్లుగా కేసిఆర్ సర్కార్ స్థలం ఇవ్వలేదు. రానున్నది రామరాజ్యమని ప్రజలు ఇక కంగారు పడాల్సిన అవసరం లేదని అన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ ఆదిలాబాద్‌లో మనమే ఢిల్లీలో మనమే, పసుపు రైతుల కోసం పసుపు బోర్డు ఏర్పాటు కాబోతుంది. కృష్ణా జలాలల వాటా కోసం ట్రిబ్యునల్ ఏర్పాటు చేసింది. చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు తీసుకొచ్చింది. మోడీ సర్కార్ మాత్రమే ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి తన కుటుంబం కోసమైతే, ఈ దేశ ప్రధానమంత్రి తన దేశం కోసం కష్టపడేవారు. కేసిఆర్ గద్దె దించడం కోసం బిజెపి అధికారంలోకి రావడం కోసం పిడికిళ్లు బిగించండి. బిపిపి సర్కారు వస్తే విమోచన దినోత్సవం ప్రతి జిల్లాలో నిర్వహిస్తాం అని అన్నారు. తెలంగాణలో రెండు స్వతంత్ర ఉద్యమాలు జరిగాయి. ఒకటి బ్రిటిష్ వాళ్లపై మరొకటి నిజాములపై, ఒక్కడి నివాదం హైదరాబదులో ఉన్న కేసిఆర్ కు వినిపించేలా గర్జించాలి అన్నారు. రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు రుణమాఫీ చేశారా? దళితులకు దళిత బంధు ఇచ్చారా? బైంసాలో అక్రమ కేసులు మరిచిపోదామా బిఆర్ఎస్, కాంగ్రెస్ ఎంఐఎం, అన్ని పార్టీలు ఒకటేనని అన్నారు. 10సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో తెలంగాణలలో కుటుంబ పాలన కొనసాగుతుంది. వాళ్ల అభివృద్ధి తప్ప బడుగు, బలహీన వార్గల ప్రజల భవిష్యత్తు గురించి కానీ వాళ్ళ అభివృద్ధి గురించి కానీ ఎప్పుడు కేసిఆర్ ఆలోచించలేదని అన్నారు.

కేటీఆర్‌ను ముఖ్యమంత్రి చేయడానికి కేసిఆర్ అష్టకష్టాలు పడుతున్నారని, కేటీఆర్ కాదు కదా రానున్న రోజుల్లో కేసిఆర్‌ను కూడా గద్దె దించి, బిజెపి ప్రభుత్వం కుర్చీ పై కూర్చుంటుందని సవాల్ విసిరారు. ఈ సభలో ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు పాయలు శంకర్ మాట్లాడుతూ ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న తొమ్మిదేళ్లలో ఎలాంటి అభివృద్ధి చేయలేదని కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ రూ.150 కోట్లతో జిల్లా కేంద్రంలో సూపర్ స్పెషాలిటీ కట్టిస్తే కనీసం డాక్టర్లను కూడా నియమించలేని దద్దమ్మ ఎమ్మెల్యే జోగు రామన్న. ఆదిలాబాద్ సిమెంట్ ఫ్యాక్టరీని ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని మీరు రండి చేసుకొండి అని 49, 51 రేషియో ప్రకారం మీకు ఇస్తామంటే ఈ రాష్ట్ర ప్రభుత్వం నుండి కనీసం స్పందన లేదు. సిమెంటన ఫ్యాక్టరీ ఏమైందని ఉల్టా స్థానిక ఎమ్మెల్యే మాపై బురద జల్లడం మానుకోవాలని అన్నారు. ఆదిలాబాద్ ఎయిర్‌ఫోర్ట్ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎస్‌ఓసి ఇవ్వమంటే ఇప్పటివరకు ఏన్‌వోసి ఇవ్వకపోవడం సిగ్గుచేటని, రెండుసార్లు ఎమెల్యేగా ఉండి సొంత లాభాల కోసం తప్ప ఆదిలాబాద్‌ను ఏ రంగంలోను అభివృద్ధి పరచలేదని రానున్న రోజుల్లో ఆదిలాబాద్ ప్రజలు నిన్ను గద్దె దించి, బిజేపి జెండాను ఎగరవేస్తారని, ఇది రాసి పెట్టుకో నీ పతనం మొదలయిదని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు మంత్రి కిషన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు బండి సంజయ్, ఈటెల రాజేందర్, వివేక్ వెంకటస్వామి, ఆదిలాబాద్ ఎంపీ సోయం బాబూరావు, జిల్లా అధ్యక్షులు పాయల శంకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు సుహాసిని రెడ్డి, ఆదిలాబాద్ అధికార ప్రతినిధి లోక ప్రవీణ్ రెడ్డి, రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు సాకటి దశరథ్ రత్నాకర్ రెడ్డి,రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, వేలాడి మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

# 50 యేళ్లలో ప్రపంచంలోనే భారత్ కీలకపాత్ర: అమిత్‌షా

## సిద్ధాంతాలకు అనుగుణంగానే బిజెపి నడుస్తుంది

## మేధావుల సదస్సులో హోంమంత్రి అమిత్ షా



మేధావుల సదస్సులో అమిత్‌షా

**హైదరాబాద్, అక్టోబరు 10 ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పార్టీకి సిద్ధాంతాలతో పనిలేదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. మంగళవారం సాయంత్రం సికింద్రాబాద్‌లో ఇంపీరియల్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన మేధావుల సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా అమిత్ షా మాట్లాడుతూ కెటిఆర్‌ను ముఖ్యమంత్రి చేయడానికి, కవిత జైలుకు పోకుండా కాపాడుకోవటానికి కెసిఆర్ ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. బిఆర్ఎస్ ఒక సిద్ధాంతం అంటూ ఒకటి లేదన్నారు. బిజెపి మాత్రమే సిద్ధాంతానికి అనుగుణంగా నడుస్తుందన్నారు. కెసిఆర్ కార్డు స్టీరింగ్ మజ్లీస్ చేతిలో ఉందన్నారు. తెలంగాణలో పదేళ్ల అవినీతిలో మునిగిపోయిన బిఆర్ఎఎస్‌కు మళ్లీ అవకాశం ఇవ్వోద్దన్నారు. రానున్న ఐదు సంవత్సరాల పాలన ఎవరూ ఇవ్వగలరో తెలంగాణ సమాజం ఆలోచించాలన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు కుటుంబ పార్టీలు అన్నారు. కుటుంబ, అవినీతి పార్టీ అధ్యక్షుడు కెసిఆర్‌ను పక్కన కూర్చోబెట్టుకోమన్నారు. మజ్లీస్‌తో కలిసి ప్రభుత్వాన్ని నడుపుతున్న కెసిఆర్‌ను బిజెపి దగ్గరకు రానివ్వదన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్, మజ్లీస్ ఒకేగూటి పక్షులు అన్నారు. కెసిఆర్ చెప్పిన నీళ్లు, నిధులు, నియామకాలు ఆకాంక్షలు నెరవేరలేదన్నారు. తెలంగాణ ప్రజలు తమ ఓటను ఈ సారి బిజెపికి ఓటు వేయాలన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులు అవినీతిమయంగా మార్చారన్నారు. తొమ్మిదేళ్లలో తెలంగాణ మోడీ ప్రభుత్వం తొమ్మిది లక్షల కోట్లు నిధులు ఇచ్చారన్నారు. కెసిఆర్ తన కుమారుడిని ముఖ్యమంత్రి చేయడానికి పనిచేస్తున్నారన్నారు. కుటుంబ పాలన తెలంగాణాకు అవసరం లేదన్నారు. కెసిఆర్ పార్టీతో మజ్లీస్ కలిసి ప్రభుత్వాన్ని నడపటం సిగ్గుచేటు అన్నారు. బిజెపి తెలంగాణలో అధికారంలోకి రాగానే గ్రామగ్రామాన తెలంగాణ విమోచన దినోత్సవాలు అధికారికంగా నిర్వహిస్తామన్నారు. బిజెపికి అవకాశం ఇచ్చే తెలంగాణను అభివృద్ధిలో ముందుంచుతామన్నారు. ప్రధాని మోడి నాయకత్వంలో దేశ ప్రగతిపథంలో దూసుకుపోతుందన్నారు. వచ్చే 50 సంవత్సరాలలో ప్రపంచంలోనే భారత్ కీలక పాత్ర పోషించబోతుందన్నారు. అనేక రంగాలలో మన దేశం అగ్రస్థానానికి చేరబోతుందని అన్నారు. తాము సిద్ధాంతాల ఆధారంగా నడిచే పార్టీ అని, బిఆర్ఎస్‌కు ఏ విధానం ఉందన్నారు. బిఆర్ఎస్ కుటుంబ పార్టీఅని ఇలాంటి పార్టీలు ప్రజాస్వామ్యబద్ధంగా ఉండవన్నారు. కెటిఆర్‌ను సిఎం చేయడం తప్ప ఏవిధంగా ఉందన్నారు. బిజెపి హయాంలో 12 కోట్ల మందికి ఇళ్లు ఇచ్చామని, మోడి ప్రభుత్వం తొమ్మిది కోట్ల మందికి గ్యాస్ కనెక్షన్లు ఇచ్చిందన్నారు. కోవిడ్‌ను సమర్థవంతంగా ఎదుర్కొన్నామన్నారు. ఇది అమృతకాలం అని, సంకల్పం తీసుకోవాల్సిన సమయం అన్నారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ బిజెపి, మోడి ధ్యేయం తెలంగాణ అభివృద్ధి, తెలంగాణ వికాసం అన్నారు. కానీ తెలంగాణలో అభివృద్ధి నిరోదక సర్కార్ ఉందన్నారు. ఫాంహౌజ్, కుటుంబ రాజకీయాలతో తెలంగాణ ఏలుతుందన్నారు. బిజెపి సర్కార్ రాష్ట్ర వికాసం కోసం పనిచేస్తుందన్నారు. భూములు అడ్డగోలుగా అమ్ముతుందని, తెలంగాణ డబుల్ ఇంజన్ సర్కార్ రాబోతుందని, బిజెపిని ఆశీర్వదించండి అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు.

## మాటలన్నీ అసత్యాలే

≫ ఒక్క మంచి పని కూడా చేయని బిజెపి ఈ రోజు అడ్డగోలుప్రచారంచేసుకుంటోందని దుయ్యబట్టారు. కేవలం ఎన్నికల వేళ చేసే బిజెపి పార్టీ జుమ్లాలు,అబద్దాలను వినివిని దేశప్రజలు ముఖ్యంగా తెలంగాణ ప్రజలు విసిగిపోయారని, వాటిని నమ్మే పరిస్థితి ఏమాత్రం లేదన్నారు. దేశంలో పెరిగిన ధరల గురించి,పెరిగిన నిరుద్యోగం గురించి మాట్లాడితే మంచిదని అమిత్‌షాకు కెటిఆర్ సూచించారు. ప్రధాని మోదీ,అమిత్ షాలు 100 సార్లు అబద్దాలు చెప్పి ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారన్నారు. ఎన్ని అబద్దాలు చెప్పినా తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఆ అబద్దాలకు ప్రభావితమయ్యే అవకాశం లేదని, తెలంగాణ ప్రజలు బిజెపికి తగిన బుద్ధి చెప్తారన్నారు. డబుల్ ఇంజన్ ప్రభుత్వం గురించి మాట్లాడుతున్న అమిత్‌షాకు దమ్ముంటే గత పది సంవత్సరాలలో తెలంగాణ కంటే గొప్పగా అభివృద్ధి చెందిన ఒక్క రాష్ట్రాన్ని అయినా చూపించాలని సవాల్ చేశారు. బిజెపి అధ్వర్యంలో నడుస్తున్న ఒక్క రాష్ట్ర ప్రభుత్వమైనా తెలంగాణలో పోటీ పడుతుందా చెప్పాలని డిమాండ్ చేశారు.

# వరుస కడుతున్న వారసులు!

≫ అధికంగా ఓట్లు పొందారు. అందుకే ఈసారి ఎలాగైనా హుస్నాబాద్ నుంచి పోటీ చేయాలనే సంకల్పంతో ఆయన వున్నారు. హుస్నాబాద్ ఇద్దరు అభ్యర్థులకు కాకుండా పొత్తులో భాగంగా సిపిఐకి ఇచ్చే అవకాశం కూడా వుందని ప్రచారం జరుగుతున్నది. ఇక్కడ నుంచి పొత్తులో భాగంగా చాడావెంకటరెడ్డి (సిపిఐ) అవకాశం ఇస్తే గొడవే ఇక ఉండదు. ఎల్‌బినగర్‌లో మధుయాష్కీ పోటీ చేయాలను కోవడం కూడా వివాదం రాజేసింది. మల్‌రెడ్డి రాంరెడ్డి టికెట్టు వదులు కోవడానికి ససేమిరా అంటున్నారు. స్క్రీనింగ్ కమిటీ గాంధీ భవన్‌కు చేరుకున్న రోజునే మధుయాష్కీకి వ్యతిరేకంగా పోస్టర్లు వేశారు. మల్కాజిగిరి లో నందికంటి శ్రీధర్ గత ఐదు సంవత్సరాలుగా ఎమ్మెల్యే అభ్యర్థిత్వం కోసం క్షేత్రస్థాయిలో పనిచేస్తూ వస్తున్నారు. బిఆర్ఎస్ నుంచి ప్యారాచూట్‌లాండింగ్ అయ్యే మైనంపాటి హనుమంతరావుకు ఇవ్వాలనే సంకల్పంతో కాంగ్రెస్ అగ్రనాయకత్వం వుండటంతో ఆయన అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. జూబ్లి హిల్స్ నియోజకవర్గం కోసం అటు అజరుద్దీన్ ఇటు మాజీ మంత్రి పి జనార్ధన్‌రెడ్డి కొడుకు విష్ణువర్ధన్‌రెడ్డి, అమేర్‌జావిద్‌లు పోటీ పడుతున్నారు.

ఇటీవల అజహర్, విష్ణువర్ధన్‌రెడ్డి గ్రూపులు ఇక్కడ ర్యాలీ తీసిన విషయంలో ముఖాముఖ తలపడినారు. చివరకు అజహారోద్దిన్ ర్యాలీ చేయడం విరమించుకున్నారు కూడా. జనగామ దాదాపు కొమ్మురి ప్రతాపరెడ్డికి టికెట్టు ఖరారు అయినట్లు ప్రచారం జరుగుతున్నది. పొన్నాల లక్ష్మయ్య కొమ్మురి ప్రతాపరెడ్డి తీవ్రంగా ప్రయత్నిస్తూనే వున్నారు. రేవంత్‌రెడ్డి ఆశిస్సులు కొమ్మురి ప్రతాపరెడ్డికి దండిగా వున్నాయి. పరకాల నుంచి కొండా మురళీధర్, ఇనగాల వెంకటరామిరెడ్డి, పోటీగా దరఖాస్తులు చేసుకున్నారు. వరంగల్ పశ్చిమ నుంచి సీనియర్ నేతలు జంగా రాఘవరెడ్డి, నాయిని రాజేందర్‌లు పోటీ పడుతున్నారు. వనపర్తి నుంచి చిన్నారెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు శివసేనారెడ్డి టికెట్టు ఆశిస్తున్నారు. కొల్లాపూర్ నుంచి మాజీ మంత్రి ఇటీవలే బిఆర్ఎస్ నుంచి దిగుమతి అయిన జూపల్లి కృష్ణారావు, 2014నుంచి కాంగ్రెస్ పార్టీ పునర్జీవం కోసం పాటుపడిన జగదీశ్వర్ మధ్య టికెట్టుకోసం పోటీ వుంది. సూర్యపేటలో మాజీ మంత్రి రామిరెడ్డి దామోదర్‌రెడ్డి పటేల్ రమేష్‌రెడ్డి మధ్య టగ్‌ఆఫ్‌వార్ నడుస్తున్నది. మాజి టిపిసిసి అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య వ్యతిరేకంగా కొమ్మూరి ప్రతాపరెడ్డికి అనుకూలంగా సర్వేఫలితాలు తయారైనాయి. నాగర్‌కర్నూల్‌లో నాగం జనార్ధన్‌రెడ్డి కుమారుడి, కూచుమళ్ళ రాజశేఖర్‌రెడ్డి మధ్య పోటీ వుంది. మిర్యాలగూడలో కె. రఘువీరారెడ్డి, బి.లక్ష్మారెడ్డి మధ్య పోటీ వుంది. ఎల్‌బి నగర్‌లో మల్‌రెడ్డి రామిరెడ్డి, మధుయాష్కీగౌడ్, అంబర్‌పేట మోతే రోహిత్, నూతి శ్రీకాంత్‌గౌడ్, జూబ్లీహిల్స్ లో అజారుద్దీన్ పి.విష్ణువర్ధన్‌రెడ్డి, మేడ్చెల్ హరివర్ధన్ జంగయ్య ఖైరతాబాద్ రోహన్‌రెడ్డి, విజయారెడ్డి మధ్య నర్సాపూర్ గాలి అనీల్‌రెడ్డి, రాజిరెడ్డి, వనపర్తి మేఘరెడి-చిన్నారెడ్డి ,హుస్నాబాద్ పొన్నం ప్రభాకర్ ప్రవీణ్‌రెడ్డి ఇలా 27 నుంచి 31 నియోజకవర్గాల్లో ఇద్దరేసి బలమైన అభ్యర్థులు టికెట్లు కోరుకుంటున్నారు. ఎవరికి వారు తగ్గేదేలే అంటున్నారు




మంగళవారం న్యూఢిల్లీలోని మేజర్ ధ్యాన్‌చంద్ స్టేడియలో ఆసియా గేమ్స్‌లో పతకాలు సాధించిన క్రీడాకారులను అభినందిస్తున్న ప్రధాని మోడీ

# మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు హైకోర్టులో ఊరట

≫ రిటర్నింగ్ అధికారికి సమర్పించి మళ్లీ వెనక్కి తీసుకుని అందజేశారని పేర్కొన్నారు. ఇది చట్టవిరుద్ధమనీ, ఆయన ఎన్నికను రద్దు చేయాలని న్యాయస్థానాన్ని కోరారు. ఇరు వర్గాల వాదనలు విన్న ధర్మాసనం మంగళవారం పిటిషన్‌ను కొట్టివేస్తూ తీర్పు వెల్లడించింది. కాగా, హైకోర్టు తీర్పుపై మంత్రి శ్రీనివాస్‌గౌడ్ స్పందించారు. న్యాయం, ధర్మం గెలుస్తుందని జిల్లా ప్రజలకు ముందే తెలుసన్నారు. గతంలో జిల్లాలను పాలించిన కొందరు నేతలు తమ అస్థిత్వం కోసం కేసులు వేయించారనీ, అభివృద్ధిని ఓర్వలేక బీసీలను అడ్డం పెట్టుకుని కేసులు వేయించారని ఆరోపించారు. గత పాలనలో కరవు, వలసలతో అల్లాడిన జిల్లా ఇప్పుడు అభివద్ధి పథంలో దూసుకుపోతున్నదని వ్యాఖ్యానించారు. తప్పుడు ఆరోపణలు చేసిన వాళ్లకు పుట్టగతులు లేకుండా పోతాయని వాళ్ల బంధువులే తనతో ఆవేదన వ్యక్తం చేశారనీ, ఇప్పటికైనా మారండి ప్రజాక్షేత్రంలోకి రావాలని ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాసగౌడ్ వ్యాఖ్యానించారు.

# ఇడి విచారణకు హాజరైన నవదీప్

≫ అభియోగాలు రావడం విదితమే. ఈ అంశాలతో పాటు మనీలాండరింగ్ కోణంలోనూ ఈడీ అధికారులు పది గంటల పాటు నవదీప్‌ను విచారించారు. విచార ణ సందర్భంగా నవదీప్‌కు సంబంధించిన మూడు బ్యాంకు ఖాతాలతో పాటు ఫోన్‌లో వున్న వివరాలను, నంబర్లను ఈడీ అధికారులు సేకరించారు. దీంతో పాటు గతం లో అతను నడిపిన పబ్‌కు సంబంధించిన వివరాలు, అప్పట్లో జరిగిన లావాదేవీలు, భాగస్వాముల వివరాలను ఈడీ అధికారులు సేకరించారు. నైజీరియన్ల డ్రగ్స్ స్మగ్లింగ్ కేసులతో పాటు మనీలాండరింగ్ కేసుల్లోనూ నిందితులుగా వున్నట్లు తెలడం, వీరితో నవదీప్‌కు సంబంధాలు వున్నట్లు అభియోగాలు రావడంతో ఈడీ విచారణకు ప్రా ముఖ్యత ఏర్పడింది.

# గ్రూప్-2 పరీక్ష వాయిదా

≫ సాధ్యం కాదు కాబట్టి.. పరీక్షల తేదిలను మార్చినట్టు కమిషన్ ప్రకటనలో పేర్కొంది. వివిధ ప్రభుత్వ శాఖల్లోని 783 గ్రూప్-2 పోస్టులకు నోటిఫికేషన్‌ను జారీ చేసిన విషయం తెలిసిందే. గ్రూప్-2 పోస్టులకు 5.51 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. సోమవారం దేశవ్యాప్తంగా 5 రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ తేదిలను కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. అందులో భాగంగా తెలంగాణలో నవంబర్ 3న ఎన్నికల నోటిఫికేన్ జారీ చేయాలని నవంబర్ 30న పోలింగ్.. డిసెంబర్ 3న ఎన్నికల కౌంటింగ్ ఉంటుందని సీఈసీ ప్రకటించింది. ఈ నేపథ్యంలో నవంబర్ 2, 3 తేదిల్లో నిర్వహించాల్సిన గ్రూప్-2 పరీక్షలను వాయిదా వేసి.. ఎన్నికల ప్రక్రియ మొత్తం ముగిసిన తరువాత 2024 జనవరి 6, 7 నిర్వహించాలని టీఎస్‌పీఎస్సీ నిర్ణయించింది.

### SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:10/10/23

DAY - SINGAM SERIES Dr No:208
1st Prize Rs.100000/- 341925
2nd Prize Rs.7000/- 69497
3rd Prize Rs.3500/-
14981 24878 25593 46848 60172
61402 72740 73728 83493 85399
4th Prize Rs.200/-
1273 1655 2158 4043 4594 5254 5455
5794 7395 9801
5th Prize Rs.100/-
1146 1303 1731 1837 4226 4231 6125
6361 8347 9698
6th Prize Rs.50/-
0092 2087 4021 5194 6895 8252 9261
0276 2120 4042 5469 6933 8255 9263
0594 2127 4102 5524 6955 8439 9352
0708 2514 4109 5624 7116 8485 9518
0904 2713 4249 5696 7119 8496 9589
0918 2765 4330 5828 7138 8514 9635
0958 2816 4452 5999 7171 8630 9735
1056 2892 4752 6056 7452 8695 9771
1109 2991 4755 6107 7463 8751 9775
1261 3048 4848 6164 7495 8777 9778
1315 3049 4854 6181 7571 8808
1485 3131 4961 6440 7595 8960
1736 3586 4988 6759 7635 9116
1833 3773 5001 6861 7711 9118
1863 3947 5004 6881 8226 9189

DAY - KUIL SERIES Dr No:208
1st Prize Rs.100000/- 736859
2nd Prize Rs.7000/- 00569
3rd Prize Rs.3500/-
17271 29528 30066 39777 41670
70821 74901 95359 95427 98540
4th Prize Rs.200/-
2819 5266 5344 5399 5743 7083 7094
8519 9234 9856
5th Prize Rs.100/-
2504 6464 6598 6702 6988 8307 8383
8786 9405 9888
6th Prize Rs.50/-
0187 1779 3601 5009 6958 8154 8687
0305 1816 3624 5141 6966 8213 8885
0333 1831 3732 5318 6971 8220 9261
0420 1861 3867 5328 6973 8251 9318
0426 1906 3940 5474 7244 8342 9383
0439 2016 3999 5561 7419 8377 9410
0680 2382 4031 5614 7497 8380 9713
0772 2401 4052 5950 7498 8415 9728
0853 2443 4147 5988 7507 8449 9769
0885 2640 4234 6216 7817 8487 9816
0912 2761 4266 6489 7818 8503
1035 2817 4518 6563 7843 8505
1374 2931 4560 6581 7870 8510
1394 3119 4647 6735 7986 8647
1695 3481 4669 6859 8109 8684

### ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:10/10/23

DAY - ROSA SERIES Dr No:208
1st Prize Rs.100000/- 817304
2nd Prize Rs.7000/- 86439
3rd Prize Rs.3500/-
00164 13462 19297 19662 28624
34534 37054 37978 73102 82860
4th Prize Rs.200/-
5641 5766 5788 5844 6917 7125 7175
7817 8478 9336
5th Prize Rs.100/-
2210 3192 4236 4335 7203 8600 8647
8852 9083 9835
6th Prize Rs.50/-
0029 1278 2680 3648 5549 7694 9136
0187 1285 2797 3929 5563 7821 9298
0321 1355 2806 3941 5812 7872 9395
0325 1389 3020 4059 5825 7964 9543
0362 1416 3036 4133 5852 8258 9563
0458 1448 3092 4190 6105 8272 9594
0516 1646 3151 4412 6155 8324 9622
0731 2058 3266 4417 6364 8447 9644
0813 2074 3295 4508 6442 8494 9848
0909 2125 3344 4778 6600 8519 9922
1093 2138 3394 4786 6887 8676
1179 2312 3459 4800 7123 8970
1216 2417 3501 4827 7172 8996
1238 2421 3582 5049 7204 9081
1275 2530 3630 5291 7272 9093

DAY - DEAR SERIES Dr No:208
1st Prize Rs.100000/- 153896
2nd Prize Rs.7000/- 29023
3rd Prize Rs.3500/-
29645 33236 41782 61147 62767
70282 76034 80079 84192 92019
4th Prize Rs.200/-
0343 0745 1771 1815 2243 3228 4285
8082 8710 9943
5th Prize Rs.100/-
0152 0276 0831 1035 2630 6218 6552
7818 7981 9387
6th Prize Rs.50/-
0004 1592 2833 3593 5272 6938 8400
0104 1615 2836 3679 5295 6993 8650
0197 1632 3003 3790 5308 7105 8793
0246 1662 3021 3813 5668 7156 8810
0291 1836 3072 3900 5911 7196 8997
0349 1933 3141 4077 6219 7199 9134
0447 2058 3159 4125 6250 7338 9349
0781 2122 3218 4138 6315 7396 9489
0932 2277 3300 4407 6323 7439 9852
1006 2364 3323 4463 6400 7518 9882
1074 2382 3339 4546 6447 7785
1236 2465 3469 4873 6460 7858
1277 2504 3489 5007 6573 7954
1563 2637 3523 5134 6696 8001
1580 2832 3586 5240 6744 8090

### THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:10/10/23

DAY - THANGAM SERIES Dr No:208
1st Prize Rs.100000/- 987139
2nd Prize Rs.7000/- 38363
3rd Prize Rs.3500/-
06047 35724 41284 50923 63391
67069 73736 81498 90305 95681
4th Prize Rs.200/-
2931 3987 4970 5017 5566 5819 6021
9491 9586 9874
5th Prize Rs.100/-
1662 1703 2585 3405 4618 5611 6206
6895 7864 9725
6th Prize Rs.50/-
0079 1526 3187 4751 6422 7823 9546
0363 1597 3224 4812 6671 7828 9582
0552 1793 3320 5022 6827 7839 9599
0594 1872 3723 5120 7198 7895 9613
0740 1927 3827 5166 7222 8033 9674
0793 2017 3902 5510 7228 8105 9702
0832 2240 4073 5548 7241 8187 9735
0851 2280 4145 5640 7486 8200 9814
0853 2575 4366 5737 7499 8449 9877
0910 2663 4538 5756 7502 8537 9996
1089 2805 4612 5765 7596 8560
1236 2842 4630 6080 7690 9121
1266 2923 4643 6230 7725 9162
1328 2943 4664 6328 7728 9213
1422 3042 4673 6365 7768 9352

DAY - VAIRAM SERIES Dr No:67
1st Prize Rs.50000/- 193446
2nd Prize Rs.7000/- 96437
3rd Prize Rs.3500/-
17288 24034 28107 28484 44025
71651 71787 79740 96653 98149
4th Prize Rs.200/-
0626 1872 2818 3813 4802 5537 6815
7662 8652 9906
5th Prize Rs.100/-
1288 1574 2354 2637 3318 5457 6051
6975 7237 8770
6th Prize Rs.50/-
0015 1510 3420 4527 5909 7156 8885
0019 1708 3608 4536 6047 7158 9131
0154 1980 3739 4580 6054 7208 9277
0278 2006 3757 4634 6063 7224 9313
0355 2196 3771 4711 6124 7247 9346
0405 2225 3810 4728 6176 7499 9366
0477 2296 3866 4826 6281 7513 9397
0540 2597 3894 5271 6336 7688 9525
0704 2629 3898 5511 6342 7925 9542
1095 2705 3996 5533 6384 7960 9998
1118 2814 4002 5547 6387 8115
1123 2866 4089 5740 6439 8131
1152 3018 4189 5753 6602 8319
1242 3382 4366 5805 6765 8426
1503 3389 4493 5907 6985 8521

### NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:10/10/23

DAY - NALLANERAM SERIES Dr No:208
1st Prize Rs.50000/- 164713
2nd Prize Rs.7000/- 83307
3rd Prize Rs.3500/-
00627 09225 13368 32898 43967
45891 60685 87916 97367 97379
4th Prize Rs.200/-
1104 2302 2928 3329 3366 3774 3996
5793 6510 6549
5th Prize Rs.100/-
0330 2723 6104 6702 6710 7130 8277
8670 9247 9472
6th Prize Rs.50/-
0036 1689 3769 5161 6340 7266 9248
0335 1806 3851 5253 6406 7568 9311
0453 1890 4020 5269 6416 7702 9329
0481 2142 4071 5369 6579 7729 9334
0619 2189 4072 5371 6734 7738 9640
0620 2199 4298 5485 6752 7743 9658
0658 2578 4394 5540 6874 8038 9734
0666 2594 4442 5744 6955 8090 9791
0683 2688 4633 5777 6972 8167 9801
0816 2794 4799 5780 6978 8225 9983
0843 2878 4807 5849 7021 8524
1004 3071 4875 5934 7040 8625
1255 3218 4959 6150 7141 8747
1269 3287 5072 6152 7218 8805
1356 3613 5113 6254 7224 9191

DAY - MANI SERIES Dr No:67
1st Prize Rs.50000/- 258336
2nd Prize Rs.7000/- 86261
3rd Prize Rs.3500/-
00125 27007 28848 33146 42971
48559 52111 73569 74592 74956
4th Prize Rs.200/-
2150 2670 2842 4206 4906 5198 7503
7956 9210 9884
5th Prize Rs.100/-
1303 1781 1792 1980 2702 3451 6643
7063 7954 9924
6th Prize Rs.50/-
0106 1544 3536 4808 6133 7160 8681
0279 1705 3623 4886 6183 7210 8823
0314 1810 3768 4888 6207 7211 8850
0409 1870 3774 4946 6227 7310 8879
0584 1933 3795 5007 6270 7349 8918
0781 1959 3953 5147 6312 7486 9165
0794 2239 4056 5430 6379 7645 9377
0839 2350 4175 5448 6403 7744 9410
0911 2353 4250 5527 6409 7790 9587
1027 2502 4414 5541 6461 7944 9747
1028 2661 4446 5553 6558 8060
1075 2836 4546 5864 6597 8093
1097 2948 4579 5895 6664 8224
1197 2954 4634 5954 6668 8339
1247 3450 4642 6081 6930 8500

### KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:10/10/23

DAY - KUMARAN SERIES Dr No:208
1st Prize Rs.50000/- 523628
2nd Prize Rs.7000/- 73406
3rd Prize Rs.3500/-
00843 13142 13465 27222 34803
46355 73015 78323 79397 83220
4th Prize Rs.200/-
2332 3373 4238 5346 5385 6324 6376
6699 7344 9939
5th Prize Rs.100/-
2513 3098 3597 5743 5986 7229 7409
8117 9823 9969
6th Prize Rs.50/-
0099 1294 2709 4021 5404 7310 9139
0106 1322 2758 4127 5414 7342 9266
0308 1396 2792 4148 5446 7478 9442
0351 1556 2858 4292 5505 7677 9488
0391 1566 2986 4303 5673 7710 9569
0478 1784 3031 4314 5757 8017 9590
0527 1878 3071 4384 5942 8272 9607
0582 2075 3160 4423 5972 8281 9642
0614 2124 3266 4469 6013 8451 9678
0656 2176 3378 4680 6358 8498 9960
0905 2180 3474 5077 6623 8577
0950 2301 3659 5184 6688 8583
0995 2409 3661 5219 7128 8686
1053 2443 3687 5319 7137 9006
1115 2664 3792 5387 7260 9033

DAY - VISHNU SERIES Dr No:208
1st Prize Rs.50000/- 335909
2nd Prize Rs.7000/- 45318
3rd Prize Rs.3500/-
06528 14896 21635 28478 32164
49733 54608 84397 87329 89188
4th Prize Rs.200/-
0747 1675 4182 5384 5676 6091 6123
6427 9205 9292
5th Prize Rs.100/-
3430 3600 4308 4543 4811 5441 5860
7148 8531 9933
6th Prize Rs.50/-
0246 1475 2886 4508 5535 7558 9141
0416 1656 2904 4720 5638 7599 9166
0477 1830 3447 4728 5722 7649 9171
0621 1879 3570 4797 5808 7796 9315
0704 1935 3613 4876 5834 7871 9651
0733 2106 3784 4882 5991 8200 9714
0776 2159 3884 4897 6074 8284 9844
0831 2194 4098 4985 6335 8302 9965
0866 2301 4101 5124 6339 8545 9966
1041 2392 4147 5137 6350 8605 9995
1079 2469 4260 5305 6367 8615
1161 2473 4267 5385 6447 8620
1229 2533 4307 5402 6482 8683
1357 2763 4468 5497 7041 8705
1366 2878 4495 5507 7247 9066

### SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:10/10/23

SWARNALAXMI SERIES Dr No:208
1st Prize Rs.50000/- 237938
2nd Prize Rs.7000/- 61713
3rd Prize Rs.3500/-
26338 26415 37550 48462 48987
59379 72604 94282 94666 94972
4th Prize Rs.200/-
0494 2072 3757 3865 3901 4725 5742
6950 7389 9071
5th Prize Rs.100/-
0415 2213 2557 3485 3638 5280 5776
7074 8175 9972
6th Prize Rs.50/-
0047 1644 3405 4590 6095 7756 8969
0167 1738 3482 4901 6259 7811 9092
0253 1810 3501 4986 6364 7842 9161
0267 2091 3609 5131 6397 7861 9369
0435 2394 3648 5154 6541 8007 9387
0486 2443 3669 5174 6710 8021 9389
0634 2688 3849 5208 6794 8103 9445
0678 2877 3869 5428 7012 8277 9746
0731 2882 3950 5617 7155 8416 9900
0941 2908 4290 5634 7171 8441 9946
1093 2944 4306 5637 7213 8569
1122 3021 4325 5809 7390 8636
1428 3142 4359 5946 7718 8695
1496 3198 4411 5949 7730 8815
1628 3330 4529 5973 7745 8875

DAY - LION SERIES Dr No:67
1st Prize Rs.50000/- 725305
2nd Prize Rs.7000/- 58204
3rd Prize Rs.3500/-
14692 25583 36851 47741 58703
69599 71402 71977 82756 93528
4th Prize Rs.200/-
0163 1863 3304 6284 6735 6922 7633
7716 8213 8988
5th Prize Rs.100/-
0170 1605 2866 3036 3229 4838 4853
5356 7950 8763
6th Prize Rs.50/-
0007 1175 2587 4300 5282 7302 8927
0162 1300 2593 4392 5464 7308 9157
0256 1314 2663 4395 5503 7358 9290
0335 1362 2721 4530 5512 7394 9310
0553 1396 2856 4537 5795 7470 9390
0625 1464 2861 4546 5834 7654 9576
0659 1499 2911 4601 6434 7724 9626
0686 1666 2924 4670 6469 7737 9710
0703 1755 3223 4945 6678 7768 9973
0788 1776 3636 5126 6683 7859 9991
0881 1827 3740 5134 6848 8166
0964 1877 3819 5181 7066 8182
1066 1898 3856 5213 7092 8401
1115 2348 4005 5248 7097 8474
1151 2516 4226 5271 7128 8584

## వారం - వర్జ్యం

తేది : 11-10-2023, బుధవారం
శ్రీశోభకృత్‌నామ సంవత్సరం,
భాద్రపద మాసం, దక్షిణాయనం,
వర్షఋుతువు, బహుళపక్షం
ద్వాదశి సా.5.37, మఖ ఉ.8.45,
వ.సా.5.42-7.29
దు.ఉ.11.30-12.17
శుభసమయం లేదు, చిత్త కార్తె
రాహుకాలం మ.12.00-1.30 వరకు

## వార్తాఫలం

**మేషం :** సంతాన పురోభివృద్ధి బాగుంటుంది. మంచి సమాచారం అందుకుంటారు.

**వృషభం :** ఉన్నత స్థాయి వ్యక్తులతో స్నేహాలు మరింత బలపరచుకునే యత్నాలు చేస్తారు.

**మిథునం :** నేర్పుగా వ్యవహరించి సానుకూల ఫలితాలు సాధిస్తారు. మిత్రబృందాలతో చర్చలు సాగిస్తారు.

**కర్కాటకం :** భవిష్యత్తు బంగారు బాటగా కనబడుతుంది. శ్రమకు అదృష్టం తోడవుతుంది

**సింహం :** ఇంటిలోని పెద్దలకు కావలసిన అవసరాలు సకాలంలో తీర్చి మానసిక ప్రశాంతతను పొందుతారు.

**కన్య :** నూతన వ్యక్తులతో పరిచయాలు దీర్ఘకాలిక మిత్రత్వానికి దారి తీస్తాయి.

**తుల :** నిపుణుల సలహాలు పాటించి లాభపడతారు. సన్నిహితుల నుండి మానసిక ప్రశాంతత పొందుతారు.

**వృశ్చికం :** శ్రమకు తగిన ప్రతిఫలాలను అందుకుంటారు. శుభవార్తలు అందుకుంటారు.

**ధనుస్సు :** మంచి మాటతీరుతో పదుగురి మెప్పును పొందుతారు. ఆర్థికంగా బాగుంటుంది.

**మకరం :** పుస్తక పఠనం పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తారు. ఆర్థికంగా బాగుంటుంది.

**కుంభం :** సౌందర్య సాధకాల పట్ల ఆకర్షితులవుతారు. నూతన ఉద్యోగ ప్రయత్నాలు చేస్తారు.

**మీనం :** వినోద కార్యక్రమాలకు ఎక్కువ ప్రాముఖ్యతనిస్తారు. క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## కాంగ్రెస్ జాబితా అంటూ పుకార్లు షికార్లు

**హైదరాబాద్, అక్టోబర్10,ప్రభాతవార్త:** తెలంగాణ శాసనసభ ఎన్నికలకు షెడ్యూల్ విడుదలైనా కాంగ్రెస్ పార్టీ ఇంకా ఎమ్మెల్యే అభ్యర్థుల ఎంపిక జాబితాను ప్రకటించకపై నాను సామాజిక మాద్యమాల్లో కాంగ్రెస్ జాబితా అంటూ పలు రకాల జాబితా చెక్కర్లు కొడుతున్నది. గాంధీ భవన్‌లో రేవంత్‌రెడ్డి జాబితాతో పత్రికలు మమ్మల్ని కూడా పరేషాన్ చేస్తున్నారని అసహనం వ్యక్తం చేసిన కొంతసేపటికే మరో జాబితా 69 మంది అభ్యర్థులతో వెలవరించారు. 14వ తేదిన ఏఐసిసి ఎన్నికల కమిటీ సమావేశమై జాబితాను ప్రకటించే అవకాశం వుంది.

# దిగ్బంధంలో గాజా

≫ జో బైడెన్ అధ్యక్ష భవనం వైట్ హౌస్, న్యూయార్క్‌లోని ది ఎంపైర్ స్టేట్ బిల్డింగ్, బ్రిటన్ ప్రధాని రిషి సునాక్ అధికారిక నివాసం 10 డౌనింగ్ స్ట్రీట్, యూకె పార్లమెంట్ ది ప్యాలెస్ ఆఫ్ వెస్ట్ మినిస్టర్, ఫ్రాన్స్‌లోని ప్రఖ్యాత ఈఫిల్ టవర్, ఆస్ట్రేలియాలోని సిడ్నీ ఒపెరా హౌస్ సహ చారిత్రక కట్టడాలపై ఇజ్రాయెల్ జెండాను, ఆ దేశ జెండా రంగులైన నీలం, తెలుపు వర్ణాలను ప్రదర్శించారు.

ఇజ్రాయెల్ ప్రధానితో ఫోన్‌లో మాట్లాడిన మోడీ, అండగా ఉంటామంటూ ధైర్యం చెప్పిన ప్రధాని. హమాస్‌తో జరుగుతున్న యుద్ధం నేపథ్యంలో ఇజ్రాయెల్‌కు భారత్ అన్ని విధాలుగా మద్దతు ఇస్తుందని ఆ దేశ ప్రధానమంత్రి నెతన్యాహుకు హామీ ఇచ్చానని ప్రధాని మోడీ అన్నారు. ఉగ్రవాదాన్ని అన్నిరకాలుగా భారతదేశం ఖండిస్తుందని మోడీ నొక్కి చెప్పారు. ఈ క్లిష్ట సమయంలో భారతదేశ ప్రజలు ఇజ్రాయెల్‌కి అండగా నిలబడతారన్నారు. అన్ని విధాలుగా భారతదేశం ఉగ్రవాదాన్ని నిస్సందేహంగా ఖండిస్తుందని ప్రధాని మోడీ ట్విటర్ మాధ్యమంగా రాసుకొచ్చారు. అమెరికా, యునైటెడ్ కింగ్‌డ్, జర్మనీ, ఫ్రాన్స్, ఇటలీ దేశాలు ఇజ్రాయెల్‌కు తమ మద్దతు తెలియజేస్తూ హమాస్ ఉగ్రవాద చర్యల్ని ఖండిస్తూ ఒక ప్రకటన విడుదల చేసిన నేపథ్యంలో ప్రధాని మోడీకి ఇజ్రాయెల్ నుండి ఫోన్ కాల్ వచ్చిందన్నారు. ఇజ్రాయెల్‌తో పాటు పాలస్తీనాకు భారత్ మిత్రదేశమని, ప్రస్తుత సంక్షోభాన్ని పరిష్కరించడంలో సహాయం చేయడానికి తప్పనిసరిగా ముందుకు రావాలని భారత్‌లోని పాలస్తీనా రాయబారి వ్యాఖ్యలు చేసిన నేపథ్యంతో మోడీ, నెతన్యాహు మధ్య జరిగిన సంభాషణ ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే పాలస్తీనా విషయంలో భారత్ నుంచి ఎలాంటి స్పందనలేదు. హమాస్ దాడిని వ్యతిరేకిస్తూ ఇజ్రాయెల్‌కు మద్దతుగా నిలిచింది.

# పోలీసు శాఖలో కానిస్టేబుల్ పోస్టుల భర్తీపై మళ్లీ వివాదం

**నాలుగు ప్రశ్నలు తొలగించి నాలుగు మార్కులు కలపాలన్న హైకోర్టు ఆదేశాలు**

**పోలీసు శాఖకు ఎదురుదెబ్బ**

**పోలీసు నియామక మండలి ఒంటెద్దు పోకడలే దీనికి కారణమని నిరుద్యోగుల ఎద్దేవా**

**హైదరాబాద్, అక్టోబర్ 10, ప్రభాతవార్త:** రాష్ట్ర పోలీసు శాఖలో కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి సంబంధించిన వివాదం మళ్లీ మొదటికి వచ్చింది. పోలీసుకొలువుల భర్తీలో పోలీసు నియామక మండలి నుంచి ఒంటెద్దు పోకడలతో, ఇష్టానుసారంగా వ్యవహరించడం వల్లే ఈ పరిస్థితులు నెలకొన్నాయని నిరుద్యోగ సంఘాలతో పాటు భర్తీలో పాల్గొన్న నిరుద్యోగులు విమర్శించారు. కానిస్టేబుల్ కొలువుల భర్తీలో భాగంగా జరిగిన తుది రాత పరీక్షలో నాలుగు ప్రశ్నలు తప్పుగా వచ్చాయని, ఇదే సమయంలో తెలుగు భాషలో పరీక్ష రాసిన వారికి ఆంగ్లంలో అర్థం వచ్చేలా ప్రశ్నలు వున్నాయని, వీటిని వెంటనే సరిదిద్దాలని కొందరు అభ్యర్థులు పలుమార్లు పోలీసు నియామక మండలికి ఫిర్యాదు చేసినా స్పందన లేకపోవడంతో వారు హైకోర్టును ఆశ్రయించి విడుదలైన ఫలితాలను రద్దయ్యేలా చూశారు. దీంతో ఆ నాలుగు ప్రశ్నలను రద్దు చేసి, అందరు అభ్యర్థులకు నాలుగుమార్కులు వచ్చేలా చేయడంలో హైకోర్టును ఆశ్రయించిన అభ్యర్థులు సఫలం అయ్యారు. హైకోర్టు వెల్లడించిన తీర్పు పోలీసు శాఖకు ఎదురుదెబ్బలా చెప్పాలి.

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక జరిగిన పోలీసు భర్తీలు ఏనాడు సవ్యంగా సాగలేదని చెప్పాలి. ఇంతకు ముందు రెండుసార్లు భర్తీలు జరుగగా ఇందులో అనేకచోట్ల అవకతవకలు జరగడం అప్పట్లో సంచలనం రేపాయి. ముఖ్యంగా ఈవెంట్స్ పోటీలలో ఒకరికి బదులు మరొకరు పాల్గొనడం, ఈవెంట్లలో ఫెయిల్ అయిన వారికి కూడా పాస్ అయినట్టు మార్కులు రావడంతో గతంలో గందరగోళం నెలకొనడం మరింత సంచలనం రేపింది. ఇలా జరగడానికి కొందరు పోలీసు అధికారులతో పాటు నిర్వాహణలో పాలుపంచుకున్న ఇంకొందరు అవుట్ సోర్సింగ్ సిబ్బంది కారణంగా తేలింది. ఇదే సమయంలో తుది ఫలితాలు వెలువడ్డాక తమకు అన్యాయం జరిగిందని, తమకు రావాల్సిన మార్కులు రాలేదని కొందరు అభ్యర్థులు రీ కౌంటింగ్ ద్వారా పోలీసు కొలువులను అందుకోగా ఇంకొందరు కోర్టులను ఆశ్రయించి ఉద్యోగాలను పొందారు. ఇలా గతంలో జరిగిన రెండు భర్తీలు పలు వివాదాలకు తావిచ్చాయి. ఇక ఈసారి వరకు వస్తే దరఖాస్తుల సమయంలోనే అయోమయ పరిస్థితులు నెలకొనగా అప్పటి నుంచి వరుసగా నెలకొంటున్న వివాదాలు చివరకు కానిస్టేబుల్ తత్సమాన పోస్టుల భర్తీకి సంబంధించిన ఫలితాలు విడుదలయ్యాక ఇందులో తప్పులు జరిగాయని హైకోర్టు తేల్చి వీటిని రద్దు చేయడం వరకు వెళ్లింది. ఇలా జరగడానికి రిక్రూట్‌మెంట్ బోర్డు వ్యవహారశైలే కారణమని నిరుద్యోగులు ఆరోపించసాగారు. పోలీసు కొలువులపై ప్రకటన వెలువరించిన బోర్డు ఆ సమయంలోనే ఈవెంట్లతో పాటు ఇతర అంశాలపై అధికారిక ప్రకటన చేయాల్సి వుండగా ఇలా చేయకుండా కేవలం దరఖాస్తుల స్వీకరణకే పరిమితం చేశారు. దీంతో నిరుద్యోగులు ఇదివరకు జరిగినట్లుగానే భర్తీ ప్రక్రియ వుంటుందని భావించి దానికి అనుగుణంగానే సన్నద్ధమవగా ఆ తరువాత జరిగిన పరిణామాలు నిరుద్యోగులను మరింత అయోమయానికి గురిచేశాయి. ఇందులో మొదటగా అర్హత పరీక్ష గురించి చెప్పాలి. గతంలో అర్హత పరీక్షలో ఒక్కో కేటగిరి వారికి ఒక్కో రకంగా పాస్ మార్కులు వుండేవి. ఈసారి అందరికి 30 మార్కులుగా నిర్ణయించగా బోర్డు అధికారులు లీకుల ద్వారా చెప్పడం సంచలనం రేపింది. దీనిపై అధికారిక ప్రకటన చేయకుండా ఒకరిద్దరికి చెప్పడం వల్ల చాలా మంది నిరుద్యోగులకు ప్రయోజనం లేకుండా పోయింది. ఇక దీని తరువాత ఈవెంట్ల గురించి మరో గందరగోళం నెలకొనగా దానిపైనా చివరి వరకు స్పష్టత లేకుండా పోయింది. ఇదివరకు జరిగిన భర్తీలో మొదట అర్హత పరీక్షల్లో పాస్ అయిన వారికి ఎత్తుతో పాటు ఛాతి కొలతలు తీసుకుని, ఇందులో పాస్ అయిన వారికి ఆ తరువాత వంద మీటర్లు, 800 మీటర్లు, లాంగ్ జంప్, హై జంప్, షాట్ పుట్ అంశాలలో పోటీలు నిర్వహించే వారు. ఐదింటిలో కనీసం మూడింటిలో ఉత్తీర్ణత సాధించాల్సి వున్నా వంద మీటర్లు, 800 మీటర్లలో కచ్చితంగా పాస్ అవ్వాల్సి వుంది. అయితే మూడింటిలో పాస్ అయిన వారు తుది పరీక్షల్లో తక్కువ మార్కులు అందుకుని ఉద్యోగాలకు అర్హత అందుకోలేని ఉదంతాలు అనేకం వున్నాయి. ఇక ఈసారి జరిగిన భర్తీలో ఐదు ఈవెంట్లకు బదులు మూడింటిని నిర్వహిస్తామని అభ్యర్థులందరు కచ్చితంగా 1600, 800 మీటర్ల పరుగు పందెంలో పాస్ కావాలని లీకులు ఇచ్చారు. కీలకమైన అంశాలపై బోర్డు అధికారులు అధికారికంగా ప్రకటించకుండా కొందరికి లీకులు ఇవ్వడంపైనా నిరుద్యోగులు మండిపడ్డా ప్రయోజనం లేకుండా పోయింది. గతంలో ఉమ్మడి ఏపిలో ఐదు కిలోమీటర్ల పరుగు పందెం నిర్వహించడం తెలిసిందే. ఇందులో పాల్గొన్న అనేక మంది అనారోగ్యానికి గురై మరణించడంతో ఇది వివాదానికి దారితీసింది. దీంతో దీనిని రద్దు చేశారు. ఆ తరువాత ఐదు ఈవెంట్ల ద్వారా భర్తీలు నిర్వహించారు. ఈసారి దీనికి బదులుగా మూడు ఈవెంట్ల ద్వారా నిర్వహించి అభ్యర్థుల్లో గందరగోళం సృష్టించారు. అంతకు ముందు జరిగిన అర్హత పరీక్షలోనూ పదికి పైగా ప్రశ్నలు తప్పుగా వున్నాయని అభ్యర్థులతో పాటు నిరుద్యోగ సంఘాల ప్రతినిధులు సర్కారుకు విన్నవించారు. ఈ ప్రశ్నలకు కొన్ని మార్కులు కలిపేందుకు సర్కారు సూచనప్రాయంగా నిర్ణయించినా ఇది ఏ మేరకు అమలయ్యిందనేది వెల్లడికాలేదు. దీని తరువాత పి ఈడీ, పిఎంటి పోటీలపై పలువురు అభ్యర్థులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేయడం. దీనిపై హైకోర్టు జోక్యం చేసుకునే వరకు వెళ్లడం గమనార్హం. ఎత్తు కొలతలను గతంలో వున్నట్లుగా మాన్యువల్ పద్ధతిలో కాకుండా డిజిటల్ పద్ధతిలో నిర్వహించడంతో నిరుద్యోగులు కోర్టును ఆశ్రయించి తమకు అనుగుణంగా ఆదేశాలు పొందారు. దీంతో పాటు లాంగ్ జంప్ పోటీల విషయంలోనూ వివాదం ఏర్పడింది. ఇలా అనేక వివాదాలను దాటుకుని రాతపరీక్ష వరకు వచ్చేసరికి నాలుగు ప్రశ్నలు తప్పుగా వచ్చాయి. 57,122,190,144 ప్రశ్నలు తప్పుగా వచ్చాయని, ఇదే ప్రశ్నలు తెలుగులో వచ్చేసరికి ఆంగ్లంలో వుండడంపైనా నిరుద్యోగులు అభ్యంతరం చెబుతూ దీనిని సరిదిద్దాలని నియామక మండలిని కోరినా ప్రయోజనం లేకపోయింది. ఇదే సమయంలో వారం రోజుల క్రితం ఏకంగా ఫలితాలను విడుదల చేశారు. దీంతో వారు హైకోర్టును ఆశ్రయించగా ఈ నాలుగు ప్రశ్నలను రద్దు చేయడంతో ఫలితాలను రద్దు చేసింది. దీంతో పాటు దీనికి బదులు అందరు అభ్యర్థులకు నాలుగు మార్కులు కలపాలని హైకోర్టు ఆదేశించింది. ఈ విషయంలో పోలీసు నియామక మండలి ఇప్పుడు ఏం చేస్తుందో...? చూడాల్సి వుంది, హైకోర్టు ఆదేశాలమేరకు అందరు అభ్యర్థులకు నాలుగు మార్కులు కలిపి మరోసారి ఫలితాలు విడుదల చేస్తే ఇదివరకు ఉద్యోగాలు సాధించిన వారిలో చాలా మంది అనర్హులయ్యే వీలుంది. ఇదే సమయంలో గతంలో ఉద్యోగాలు రాని అనేక మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశాలూ వున్నాయి.



పోలీస్ అధికారులకు సూచనలిస్తున్న డీసీపీ నారాయణరెడ్డి

## మూడు కేంద్రాల వద్ద పటిష్టంగా తనిఖీలు

**శంషాబాద్ డిసిపి నారాయణరెడ్డి వెల్లడి**

**లాల్‌పహాడ్ చౌరస్తా వద్ద 2 కిలోల బంగారం పట్టివేత,**

**రాయికల్ టోల్‌ప్లాజా వద్ద రూ.11 లక్షలు స్వాధీనం**

**షాద్‌నగర్, అక్టోబర్ 10 ప్రభాతవార్త:** రాష్ట్రంలో 9వ తేదీ నుంచి ఎన్నికల కోడ్ అమలు కావడంతో శంషాబాద్ జోన్ పరిధిలోని షాద్‌నగర్ నియోజకవర్గంలో మూడు తనిఖీ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని శంషాబాద్ డీసీపీ నారాయణరెడ్డి తెలిపారు. మంగళవారం షాద్‌నగర్ ప్రాంతంలోని రాయికల్, లాల్‌పహాడ్ చౌరస్తా, కేశంపేట రోడ్డులోని తనిఖీ కేంద్రాలను స్థానిక ఏసీపీ రంగస్వామితో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా పలు వాహనాలను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. అదేవిధంగా అక్కడ విధులు నిర్వహిస్తున్న పోలీసులకు పటిష్టంగా తనిఖీలు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ 9వ తేది సాయంత్రం రాయికల్ టోల్‌ఫ్లాజా వద్ద రూ.11 లక్షలకు పైగా నగదును స్వాదీనం చేసుకోవడం జరిగిందని, ఇట్టి నగదుకు సంబంధించిన వివరాలను సంబంధిత వ్యక్తులను అడిగి తెలుసుకుంటున్నామని సరైన ధృవపత్రాలు సమర్పిస్తే వాటిని అప్పగిస్తామన్నారు. అదే విధంగా లాల్‌పహాడ్ వద్ద ఏర్పాటు చేసిన తనిఖీ కేంద్రంలో 2 కిలోల బంగారాన్ని స్వాధీనం చేసుకో వడం జరిగిందని, దీనికి సంబంధించి గుర్తింపు కోసం పూర్తిగా పరిశీలిస్తున్నట్లు ఆయన మీడియాకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ రంగస్వామి, పట్టణ సీఐ ప్రతాప్‌లింగం, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీ: పట్టుబడ్డ 13లక్షలు

**నాగల్‌గిద్ద, అక్టోబరు 10, ప్రభాతవార్త:** ఎన్నికల నియమావళి అమలులోకి వచ్చిన వెంటనే మంగళవారం మండల పరిధిలోని మోర్గి చెక్ పోస్టు వద్ద వాహనాల తనిఖీ నిర్వహించారు. అటుగా వెళుతున్న వాహనాలను ఎస్ఐ సిద్ధిరాములు తనిఖీ చేయడంతో నారాయణఖేడ్ నుంచి గోందేగావుకు వెళుతున్న ఓ కారులో 9లక్షలు, ద్విచక్ర వాహనంపై వెళుతున్న ఓ వ్యక్తి వద్ద 4 లక్షల రూపాయలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడ్డ డబ్బులకు సంబంధించి ఎలాంటి పత్రాలు బాదితుల వద్ద లేకపోవడంతో డబ్బులను సీజ్ చేసి తహసీల్‌దార్ షబానాబీకి అప్పగించినట్లు ఎస్ఐ సిద్ధిరాములు పేర్కొన్నారు.



గవర్నర్ తమిళిసైని అలయ్ బలయ్‌కి మంగళవారం ఆహ్వానిస్తున్న బండారు దత్తాత్రేయ, బండారు విజయలక్ష్మి

## అలయ్ బలయ్‌కి గవర్నర్ తమిళిసైకి ప్రత్యేక ఆహ్వానం

**హైదరాబాద్ (ధర్నాచౌక్), అక్టోబర్ 10, ప్రభాతవార్త:** ఈనెల 25న నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో జరగనున్న అలయ్ బలయ్ కార్యక్రమంకు రావల్సిందిగా తెలంగాణ గవర్నర్ తమిళసై రంగరాజన్‌ను హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, ఆయన కుమార్తె, అలయ్ బలయ్ ఫౌండేషన్ ఛైర్‌పర్సన్ బండారు విజయలక్ష్మితో కలసి ఆహ్వానించారు. ఈ మేరకు మంగళవారం వారు రాజ్ భవన్‌లో గవర్నర్‌ను కలసి, ఆహ్వానపత్రిక అందచేశారు. గత అనేక సంవత్సరాలుగా రాజకీయపార్టీలకు అతీతంగా ప్రతిసంవత్సరం దసరా పండుగ అనంతరం నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో వారు అలయ్ బలయ్ కార్యక్రమం నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. అందులో భాగంగా ఈ సంవత్సరం జరగబోయే అలయ్ బలయ్ కార్యక్రమానికి గవర్నర్‌ను ప్రత్యేకంగా ఆహ్వానించారు.




హుస్నాబాద్ నియోజకవర్గంలో సిఎం బహిరంగ సభకు ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రి హరీష్‌రావు

## హుస్నాబాద్ నుంచే కెసిఆర్ ఎన్నికల శంఖారావం

**లక్ష్మీకటాక్ష నియోజకవర్గంగా సెంటిమెట్**

**15న బహిరంగ సభకు భారీగా ఏర్పాట్లు**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** రాష్ట్ర శాసనసభకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేయడంతో సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గం నుంచి ముచ్చటగా మూడో సారి బిఆర్ఎస్ అధినేత, సిఎం కెసిఆర్ మారో మారు ఈనెల 15న ఎన్నికల శంఖరావానికి శ్రీకారం చుడుతున్నారు. తెలంగాణకు ఈశాన్యంలో ఉన్న హుస్నాబాద్ నియోజకవర్గాన్ని లక్ష్మీకటాక్ష నియోజకవర్గంగా కెసిఆర్ సెంటిమెంట్‌గా భావిస్తూ వస్తున్నారు. ఇక్కడ నుంచే ఎన్నికల శంఖరావానికి శ్రీకారం చుడితే అధికారంలోకి వస్తామన్న గట్టి నమ్మకంతో కెసిఆర్ వస్తున్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొదటి అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా 2014లో హుస్నాబాద్ నియోజకవర్గం నుంచే మొదట ఎన్నికల శంఖరావానికి కెసిఆర్ శ్రీకారం చుట్టారు. ఈనెల 15న హుస్నాబాద్‌లో ప్రజా ఆశీర్వాదం, ఎన్నికల శంఖరావం పేరిట భారీ బహిరంగ సభ నిర్వహిం చడానికి తగు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ మేరకు మంగళవారం రాష్ట్ర అర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు బహిరంగ సభకు సంబంధించిన ఏర్పాట్లను ఎమ్మెల్యే సతీష్‌కుమార్, ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ వినోద్ కుమార్‌తో కలిసి పరిశీలించారు. బహిరంగ సభకు కనీవిని ఎరగని రీతితో జనాలను తరలించడానికి పార్టీ శ్రేణులు ఏర్పాట్లు చేస్తున్నారు.

## రాష్ట్ర వ్యాప్తంగా లైసెన్స్ ఆయుధాలను పోలీసులకు అప్పగించాలి: హోం శాఖ ఆదేశాలు

**హైదరాబాద్, అక్టోబర్ 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో లైసెన్స్ ఆయుధాలు కలిగిన వ్యక్తులు వాటిని సమీప పోలీసు స్టేషన్లలో అప్పగించాలని హోం శాఖ ఆదేశాలు జారీ చేసింది. హోం శాఖ ఆదేశాలు వెలువడిన వెంటనే దీనిపై ఆయా జిల్లాల ఎస్‌పిలు, కమిషనర్లు ప్రత్యేకంగా ఉత్తర్వులు జారీచేశారు. ఎన్నికల సమయంలో లైసెన్స్ ఆయుధాలు అంటే తుపాకులు, వేట కొడవళ్లు, బాకులు సహా ఇంకొన్ని రకాల ఆయుధాలను వాటి సొంతదారులునిబంధనల ప్రకారం సమీప పోలీసు స్టేషన్లలో అప్పగించాల్సి వుంటుంది. వచ్చే డిసెంబర్ పదవ తేదీ తరువాత వీటిని తిరిగి తీసుకునేందుకు వీలు కల్పించారు. లైసెన్స్ ఆయుధాలు కలిగిన వారు వాటిని పోలీసులకు అప్పగించని పక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని ఉన్నతాధికారులు హెచ్చరించారు. అయితే బ్యాంకుల్లో పనిచేసే గార్డులు, పబ్లిక్ సెక్టార్ లో పనిచేసే సెక్యూరిటీ సిబ్బందికి వీటి నుంచి మినహాయింపు ఇచ్చారు. వీరితో పాటు సర్కారునుంచి లైసెన్స్ ఆయుధాల వాడకానికి అనుమతి పొందిన సెక్యూరిటీ సంస్థలు ఎన్నికలవేళ భద్రత అవసరం అనుకున్న ప్రముఖుల వద్ద పనిచేసే గార్డులకు కూడా వీటినుంచి మినహాయింపు ఇచ్చారు. మిగతా సెక్యూరిటీ ఏజెన్సీలు తమ వద్ద వున్న ఆయుధాలను పోలీసులకు అప్పగించాల్సి వుంటుంది.

### బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో

# 3 కోట్ల 35లక్షల హవాలా సొమ్ము పట్టివేత

**కియా వాహనంలో నగదు తరలింపు**

**వివరాలను వెల్లడించిన డిసిపి జోయల్ డేవిస్**

**హైదరాబాద్ (ఫిల్మ్‌నగర్), అక్టోబర్ 10, ప్రభాతవార్త:** ఎన్నికల కోడ్ ఉన్న నేపథ్యంలో నార్త్ జోన్ టాస్క్‌ఫోర్స్, బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 3, టీవీ 9 సిగ్నల్ వద్ద తనిఖీ చేస్తుండగా అనుమానస్పదంగా వెళ్తున్న టీఎస్ 09 జిబి 4488 కియా కారును తనిఖీ చేయగా పెద్ద ఎత్తున డబ్బు లభించింది. బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో మంగళవారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెస్ట్‌జోన్ డిసిపి జోయల్ డేవిస్ తెలిపిన వివరాల ప్రకారం చింపిరెడ్డి హనుమంతరెడ్డి (48) చిత్తూరు నివాసి అనే హవాలా బ్రోకర్ ఒక ప్రైవేటు కంపెనీలో పనిచేస్తున్నాడు. బచ్చల ప్రభాకర్ (52), మండల శ్రీరాములు రెడ్డి (41), మండల ఉదయ కుమార్‌రెడ్డి (23)లను సహాయకులుగా నియమించుకొని హవాలా దందాను నడిపిస్తున్నాడు. హవాలా కార్యకలాపాల కోసమే ప్రత్యేకంగా బంజరా బంజారహిల్స్‌లోని ఆరోరా కాలనీ, సాయికృప బిల్డింగ్‌లో ఫ్లాట్ నెంబర్ 583లో హవాలా కార్యకలాపాలు నిర్వహిస్తున్నాడు. ప్రభాకర్ కస్టమర్ల దగ్గర ఆర్డర్స్ తీసుకొని హనుమంతరెడ్డి, ప్రభాకర్, శ్రీరాముల రెడ్డి, ఉదయ్ కుమార్ రెడ్డిలకు డబ్బు లు వసూలు చేసి, పంపిణీ చేసే బాధ్యతను అప్పగిస్తాడు. అందుకు ప్రతిఫలంగా కోటికి 25వేల రూపాయల కమీషన్‌ను వారికి ముట్టచెబుతాడు. ప్రభాకర్ ఆదేశాల మేరకు సదరు వ్యక్తులు మంగళవారం బేగం బజార్, నాంపల్లి, గోషామహల్, జూబ్లీహిల్స్‌లలో మూడు కోట్ల 35లక్షల హవాలా సొమ్మును సేకరించి బంజారాహిల్స్‌లోని హవాలా కార్యాలయానికి తీసుకెళ్తున్నారు. బంజారాహిల్స్ రోడ్‌నెంబర్ 3, టీవీ 9 సిగ్నల్ దగ్గర పోలీసులు తనిఖీ చేస్తుండగా అనుమానాస్పదంగా వెళ్తున్న టీఎస్ 09 జిబి 4488వాహనాన్ని తనిఖీ చేయగా 3కోట్ల 35లక్షల హవాలా సొమ్ము పట్టుబడింది. నగదును అక్రమంగా తీసుకువెళుతున్న చింపిరెడ్డి హనుమంత రెడ్డి, బచ్చుల ప్రభాకర్, మండల శ్రీరాములు రెడ్డి, మందల ఉదయ్ కుమార్ రెడ్డిలను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు డిసిపి జోయల్ డేవిస్ తెలిపారు. నగదును తరలిస్తున్న వాహనాన్ని, స్వాధీనం చేసుకున్నామని డిసిపి తెలిపారు. నగదును న్యాయస్థానానికి అప్పగిస్తామని, ఐటి అధికారులకు డబ్బు ఇచ్చేస్తామని డిసిపి వివరించారు. విచారణ అనంతరం డబ్బు ఎలా వచ్చింది, డబ్బు విషయంపై సరియైన సమాచారం ఇస్తే వారికి తిరిగి ఇస్తామని డిసిపి తెలిపారు. బంజారాహిల్స్ ఏసిపి సుబ్బయ్య, టాస్క్‌ఫోర్స్ సీఐ సైదులు, బంజారాహిల్స్ సిఐ సతీష్, ఎస్ఐలు బి.అశోక్‌రెడ్డి, జ్ఞానదీప్ నవీన్, వెంకటేష్ టాస్క్‌ఫోర్స్ సిబ్బంది ఈ తనిఖీల్లో పాల్గొన్నారు.



నగదు స్వాధీనం చేసుకున్న పోలీసులు




వివరాలు వెల్లడిస్తున్న పట్టణ సీఐ టంగుటూరు శ్రీను

## వికారాబాద్‌లో రూ.9.50 లక్షలు పట్టివేత

**వికారాబాద్,అక్టోబర్ 10, ప్రభాతవార్త:** ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన నేపథ్యంలో మంగళవారం వికారాబాద్ పోలీసులు పట్టణంలోని ప్రధాన కూడళ్ళ వద్ద ముమ్మరంగా వాహనాల తనిఖీ చేపట్టారు. ఇందులో భాగంగా హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ కు చెందిన ఎం.డి.ముహీద్ హైదరాబాద్ నుంచి వికారాబాద్ మీదుగా తాండూరు కు టీఎస్09 ఎఫ్ఎ 2737 నెంబరు గల కారులో వెళ్తున్నాడు. పట్టణంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో పట్టణ సీఐ టంగుటూరు శ్రీను, ఎస్ఐ అనితలు వాహనాల తనిఖీ చేపట్టగా, ముహీద్ కారులో రూ.9.50 లక్షలు లభించాయి. ఇవి ఎక్కడివని ముహీద్‌ను పోలీసులు ప్రశ్నించగా, కొత్త కారు కొనుగోలు చేసేందుకు తాండూరుకు వెళ్తున్నానని, దీనిలో భాగంగానే నగదు తీసుకెళ్తున్నాని ముహీద్ సమాధానం ఇచ్చారు. సరైన పత్రాలు లేనందున ముహీద్ వద్దనుంచి నగదును స్వాధీనం చేసుకుని స్థానిక తహసీల్దార్‌కు హైండోవర్ చేసినట్లు సీఐ టంగుటూరు శ్రీను తెలిపారు.

## సరిహద్దులో వాహనాల తనిఖీ, 4.50లక్షల స్వాధీనం

**జహీరాబాద్, అక్టోబరు 10, ప్రభాతవార్త:** ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో రాష్ట్ర సరిహద్దులో ఏర్పాటు చేసిన చెక్ పోస్టుల వద్ద వాహనాల తనిఖీ ముమ్మురంగా సాగుతోంది. మంగళవారం సాయంత్రం మండల పరిధిలోని మాడ్గి గ్రామ శివారులోని జాతీయ రహదారిపై గల చెక్ పోస్టు వద్ద వాహ నాలను తనిఖీ చేస్తుండగా ఎలాంటి గుర్తింపు పత్రాలు లేకుండా కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాల నుంచి హైద్రాబాద్ వైపు వెళుతున్న రెండు వాహనాలను తనిఖీ చేశారు. రెండు కార్లలో తరలిస్తున్న 4లక్షల 50వేల రూపాయలను (ఎలాంటి పత్రాలు లేని కారణంగా) చిరాగ్‌పల్లి ఎస్ఐ సురేష్ స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకునన 4 లక్షల 50వేల రూపాయలను ఆదాయం పన్నుల శాఖ అధికారులకు అప్పగించినట్లు ఎస్ఐ సురేష్ వివరించారు.



సరిహద్దులో వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు

# టిక్కెట్ల స్క్రీనింగ్ వేదికపై కులాల వారీగా ఒత్తిడి

**14న కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీ సమావేశం**

**8న స్క్రీనింగ్ కమిటీ రూపొందించిన తాత్కాలిక జాబితానే ప్రామాణికం**

**పలుపర్యాయాలు స్క్రీనింగ్ సమావేశమైనా కొలిక్కి రాని అభ్యర్థుల జాబితా**

**కమ్యునిస్టులు, తెలంగాణ జనసమితితో పంపకాలు**

**హైదరాబాద్,అక్టోబర్ 10 ప్రభాతవార్త:** తెలంగాణ శాసనసభ ఎన్నికలకు ఇంకా యాభై రోజులు మాత్రమే మిగిలి వుండగా, కాంగ్రెస్ స్రీనింగ్ కమిటీకి కొత్త కోరికలు గెలుపు గుర్రాల ఎంపికకు సవాళ్ళు విసురుతున్నాయి. స్రీనింగ్ కమిటీ హైదరాబాద్, ఢిల్లీ వేదికలుగా పలు సమావేశాలు నిర్వహించినా అభ్యర్థుల ఎంపిక కొలిక్కి రావడంలేదు. దీనికి తోడు టిపిసిసి రేవంత్‌రెడ్డి, మాజీ టిపిసిసి అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్ రెడ్డిల మధ్య జాబితా రూపకల్పనలలో తరుచుగా వైరుధ్యాలు తలెత్తడం కూడా స్రీనింగ్ కమిటి సమావేశాలు అర్థాంతరంగా ఏ నిర్ణయాలు తీసుకోకుండా ముగుస్తున్నాయి. ఈనెల 8న రూపొందించిన తాత్కాలిక పరిశీలనచేసిన ( టేన్టటివ్) జాబితాను ఏఐసిసి కేంద్ర ఎన్నికల కమిటీకి పంపినట్లు స్క్రీనింగ్ కమిటీ తెలిపింది. టేన్టటీవ్ జాబిత తోనే అక్టోబర్ 14వ తేదిన కాంగ్రెస్ ఎన్నికల కమిటి సమావేశం కావడానికి ముహూర్తం ఖరారు చేసింది. ఇన్నాళ్ళు ఉదయ్‌పూర్ డిక్లరేషన్ అంటూ బిసిలు ప్రతి పార్లమెంట్ నియోజకవర్గం రెండు అసెంబ్లీ నియోజకవర్గాలు కావాలని డిమాండ్ చేస్తూ ఉండగా వారికి తోడు ఇపుడు కొత్తకొత్త డిమాండ్లు తెరపైకి వస్తున్నాయి. దీనితో స్క్రీనింగ్ చేయడం ఒక పెద్ద సవాల్‌గా మారుతోన్నది. కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు రేణుకా చౌదరి కమ్మసామాజిక వర్గంకు కనీసం 10 నుంచి 12 సీట్లు కేటాయించాలని ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జునఖర్గేను కలిసి డిమాండ్ చేశారు. ప్లాన్ ఏ' ప్లాన్ బి' ఆవె ౨వద్ద వున్నాయి. ముందు ప్లాన్ ఏ కమ్మ జెఎసి తో ఆమె ఢిల్లీలో ఈ డిమాండ్ వినిపించడంతో తెలంగాణలోని ఇతర సామాజిక కులాలు కూడా ఆలోచనలో పడేశాయి. టిపిసిసి మహిళా విభాగం అధ్యక్షురాలు సునీతారావు కూడా మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులకు ఇతర చురుకైన మహిళా కార్యకర్తలకు కనీసం 12 టికెట్లు కావాలని పట్టుబడుతున్నారు. ముస్లింలు కర్నాటక ఫార్ములా ముందుకు తీసుకొచ్చి మమ్మల్ని పాత బస్తీకి పరిమితం చేయవద్దని కోరుట్ల, జగిత్యాల, నిజామాబాద్, వరంగల్,ఖమ్మం, కరీంనగర్, ఆదిలాబాద్ ముథోల్ వంటి నియోజకవర్గాల్లో తమ సత్తా చూపుతామని తొడగొడుతున్నారు. మూడు జనరల్ స్థానాలు ఇవ్వాలని షెడ్యూల్డ్‌కాస్ కులాలు అడుగుతున్నాయి. ఏడు జనరల్ స్థానాలు కేటాయించాలని గిరిజనలు కోరుతున్నారు. దీనితో స్రీనింగ్ కమిటికి నిర్ణయం తీసుకోవడం ఒక పెద్ద సవాల్‌గా మారింది. స్రీనింగ్ కమిటీ చైర్మన్ మురళీధరన్, సభ్యులు బాబాసిద్దిఖ్,జిగ్నేష్‌మోవని సభ్యులుగా, ఎక్స్ అఫియో సభ్యులుగా ఏఐసిసి రాష్ట్రవ్యవహారాల ఇన్‌చార్జ్ మాణిక్‌ఠాక్రే, ఏఐసిసి కార్యదర్శులు రోహిణ్‌చౌదరి, విశ్వనాథ్‌మన్సూర్ అలీఖాన్, టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, సీఎల్‌పి నేత భట్టీ విక్రమార్క, ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి 119 నియోజకవర్గాల బరిలో నిలిపే అభ్యర్థులను ఎంపిక చేయాల్సి వుంటుంది. స్క్రీనింగ్ కమిటీ పైనే కాంగ్రెస్‌లో కీచులాట ప్రారంభం కాగానే భువనగిరి ఎంపి కొమటిరెడ్డి వెంకటరెడ్డి, మధుయాష్కీ,మాజీ మంత్రి షబ్బీర్ అలీ, బలరామ్‌నాయక్ లకు రెండో దఫా స్క్రీనింగ్ కమిటి విస్తరించి చోటు కల్పించారు. డజన్‌సార్లు సమావేశం నిర్వహించినా టికెట్ల కేటాయింపు కొలిక్కి రావడంలేదు. మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునితారావు అంబర్‌పేట స్థానం కోరుతుంటే ఆమెను గోషామహల్ నుంచి పోటీ చేయాలని పార్టీ అదిష్టానం కోరుతుంది.ఆమె ససేమిరా అంటుంది. శంకర్‌నాయక్ మిర్యాలగూడ నిర్మల్ భరత్‌చౌహాన్,కొత్తగూడం మానవతారాయ్, సికిందరాబాద్, రాజేంద్రనగర్ ప్రీతమ్ గోషామహల్ సికె మూర్తి టికెట్లు ఆశిస్తున్నారు. దీనితో సర్వేలు రీ సర్వేలు సామాజిక సమీకరణాలు లెక్కలు వేస్తూ జాబితా రూపకల్పన కత్తిమీద సాముగా మారింది. ఇందులో కమ్యూనిస్టులకు తెలంగాణ జనసమితి గొంతెమ్మకోర్కెలు తీర్చడం కూడా ఇబ్బందిగా మారింది. తెలంగాణ జనసమితి మూడు స్థానాలు కావాలని పట్టుబడుతోన్నది. ఉభయ కమ్యూనిస్టులకు నాలుగు సీట్లు పంచాల్సి వుంది అవి ఏవి అనే తర్జనబర్జనలు కొనసాగుతున్నాయి.

## వివేకా హత్య కేసు.. భాస్కర్ రెడ్డి ఎస్కార్ట్ బెయిల్ పొడిగింపు

**హైదరాబాద్, అక్టోబర్ 10, ప్రభాతవార్త:** మాజీ మంత్రి వివేకానంద రెడ్డి హత్య కేసులో నిందితుడుగా వున్న వై.ఎస్ భాస్కర్ రెడ్డి ఎస్కార్ట్ బెయిల్‌ను నాంపల్లి సిబిఐ కోర్టు మరోసారి పొడిగించింది. నాలుగు నెలలకు పైగా చం చల్‌గూడ జైల్లో రిమాండ్ ఖైదీగా వున్న భాస్కర్ రెడ్డి ఎస్కార్ట్ బెయిల్‌పై విడుదలై కంటికి కటరాక్ట్ ఆపరేషన్ చేయించుకుని హైదరాబాద్‌లో విశ్రాంతి తీసుకుంటుండడం తెలిసిందే. ఇప్పటికే రెండుసార్లు ఎస్కార్ట్ బెయిల్ పొడిగింపు పొందిన ఆయన దీనిని మరో రెండు నెలల పాటు పొడిగించాలని కోర్టును కోరారు. దీనిని పరిశీలించిన న్యాయస్థానం భాస్కర్ రెడ్డి ఎస్కార్ట్ బెయిల్‌ను నవంబర్ ఒకటవ తేదీ వరకు పొడిగించింది.

## సమగ్ర పంటల బీమా పథకం అమలు చేయాలని హైకోర్టులో విచారణ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,అక్టోబర్10:** తెలంగాణలో సమగ్ర పంటల భీమా పథకం అమలు చేయాలని హైకోర్టులో పిల్ దాఖలైంది. ఈ పిల్‌పై హైకోర్టు మంగళవారం నాడు విచారణ చేపట్టింది. న్యాయవాది భాస్కర్ లేఖను సుమోటో పిల్‌గా హైకోర్టు స్వీకరించింది. పంటల భీమా లేకపోవడం వల్ల రైతులు నష్టపోతున్నారని పిటీషనర్ తెలిపారు. పిఎం ఫసల్ బీమా యోజన ఎందుకు అమలు చేయడం లేదని హైకోర్టు తెలంగాణ ప్రభుత్వాన్ని అడిగింది. ఎకరానికి రూ.10వేలిచ్చే బదులు పిఎంఎఫ్‌బీవై అమలు చేస్తే మరింత ప్రయోజనం కాదా అని హైకోర్టు ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. ఆరు వారాల్లో కౌంటర్లు దాఖలు చేయాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు హైకోర్టు నోటీసులు పంపింది. కాగా, రాష్ట్రంలో నకిలీ విత్తనాలను అరికట్టాలని తెలంగాణ హైకోర్టులో పిల్ దాఖలైంది.ఈ పిల్‌పై హైకోర్టు విచారణ చేపట్టింది. న్యాయవాది భాస్కర్ లేఖను సుమోటో పిల్‌గా హైకోర్టు పరిగణించింది. నకిలీ విత్తనాలతో రైతులు నష్టపోతున్నారన్న లేఖపై సీజే ధర్మాసనం విచారణ చేపట్టింది. ఆరు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశించింది.

## చెరువుల ఆక్రమణలపై హైకోర్టులో విచారణ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,అక్టోబర్10:** రామంతపూర్ పెద్ద చెరువులో అక్రమణలు,కాలుష్యంపై తెలంగాణ హైకోర్టు విచారణ చేపట్టింది. హైకోర్టుకు జిహెచ్‌ఎంసీ కమిషనర్ రోనాల్డ్‌రోస్ హాజరై వివరణ ఇచ్చారు. 2016లో గుర్తించిన ఎఫ్‌టీఎల్‌పై హెచ్‌ఎండిఏ నోటిఫికేషన్ ఇవ్వాల్సి ఉందని రోనాల్డ్‌రోస్ హైకోర్టుకు తెలిపారు. చెరువు పూడిక తీసి పరిరక్షణ చర్యలు చేపడతామని జీహెచ్‌ఎంసీ కమిషనర్ నివేదించారు. 2016లో లేఖ రాసి వదిలేస్తే ఎలా అని హైకోర్టు జిహెచ్‌ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్‌పై అసహనం వ్యక్తం చేసింది. నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులు పర్యవసానాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హైకోర్టు హెచ్చరించింది. చెరువు వద్ద చెత్త తొలగించి ఫోటోలు అఫిడవిట్ సమర్పించాలని హైకోర్టు ఆదేశించింది. 12న కూడా విచారణకు హాజరు కావాలని కమిషనర్‌ను ఆదేశించింది. హెచ్‌ఎండిఏను ప్రతివాదిగా చేర్చి సీజే ధర్మాసనం నోటీసులు ఇచ్చింది.

**ట్రాన్స్‌మిషన్ కార్పొరేషన్ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్**
ఇ-టెండరు ప్రకటన
TSTRANSCO (ట్రాన్స్‌మిషన్ కార్పొరేషన్ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్). ఇ-ప్రొక్యూర్‌మెంట్ క్రింద దిగువ పేర్కొన్న ఎక్విప్‌మెంట్ సరఫరాకు ఆన్‌లైన్ బిడ్స్ ఆహ్వానిస్తోంది. 1. స్పెసిఫికేషన్ నం.: TSPMM31-35/2023. వివరణ: 1.5 టన్ ఇన్వెర్టర్ టైప్ స్ప్లిట్ ఎయిర్ కండిషనర్ యూనిట్‌లు,4 KVA స్టెబిలైజర్‌లతో సహా సరఫరా, స్థాపన మరియు కమిషనింగ్. 2. స్పెసిఫికేషన్ నం.:TSPMM22-36/2023, వివరణ: ACSR పాంథర్ కండక్టర్ సేకరణ. టెండరుదారులు తదుపరి వివరాలు మరియు టెండర్ షెడ్యూల్‌ను ఇ- ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్‌ప్లేస్ www.tender.telangana.gov.in నుండి డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును. సంప్రదించవలసిన నం.లు: చీఫ్ ఇంజనీర్/P&MM, TS ట్రాన్స్‌కో.ఫోన్ నం.040-23396000, 040-23303736.Extn:3537/3323/3583/3487/ 3460/3332. www.tstransco.in.
RO: 27/23 — సం/- చీఫ్ ఇంజనీర్ /P&MM

వార్త

మనుషుల వెనుక చెప్పే మాటలను వారి ముఖాలమీదనే చెబితే సమాజం నిలబడటం కష్టం.

-బాల్జాక్

# ఏలినవారి నిర్వాకంతో పెరిగిన ధరలు


ఏవరి గోల వారికి ఆనందం అంటారు. నిన్నటివరకు రకరకాల సమస్యలు రాజకీయ వివాదాలు, ఇప్పుడు తాజాగా తెలంగాణతోసహా ఐదు రాష్ట్రాల శాసనసభ ఎన్నికల నగారా మోగింది. ఆ తర్వాత ఆంధ్రప్రదేశ్‌తోపాటు రాబోయే పార్లమెంటు ఎన్నికలకు దేశవ్యాప్తంగా వ్యూహ ప్రతి వ్యూహాలతో రాజకీయ పార్టీల నేతలు మునిగితేలుతుంటే మరొకపక్క పెరిగిన ధరలతో సామాన్య ప్రజలు అతలా కుతలమవుతున్నారు. ధరల నియంత్రణ విషయంలో పాలకులు చెప్తున్న మాటలకు, ఆచరణకు పొంతన లేకుండాపోతున్నది. అన్నింటికంటే ముఖ్యంగా చట్టాలను అమలు చేయించే సత్తా పాలకులకు లేకపోవడం, అమలు చేయాలనే చిత్తశుద్ధి అధికారగణానికి లోపించడంతో పరిస్థితి అంతకంతకు దిగజారిపోతున్నది. పెరుగుతున్న ధరలపై ఉక్కుపాదం మోపుతాం, నల్లబజారు వ్యాపారులపై ఎస్మాచట్టాన్ని ప్రయోగించడానికి కూడా వెనుకాడడం అంటూ పాలకులు చేస్తున్న ప్రగల్భాలు చూసి సామాన్యులు సైతం ముక్కున వేలు వేసుకుంటున్నారు. ఇప్పుడే కాదు అటు కేంద్రంలోనూ, ఇటు రాష్ట్రాల్లోనూ అధికారంలో ఏ పార్టీ ఉన్నా ధరలు పెరగడానికి మూలకారణమైన అక్రమ నిల్వలు చేసేవారిపై చర్యలు తీసుకొని జైళ్లకు పంపుతామని బెదిరించడం రివాజుగా మారిపోయింది. అయితే ఈ విషయంలో ఎప్పుడూ చర్యలు తీసుకోలేదని చెప్పడం లేదు. అందులో పనిచేసే అధికారులంటే నల్లబజారు దారులు గడగడలాడిన సందర్భాలున్నాయి. ఇప్పుడా పరిస్థితులు లేవు. ఎలుకలను చూసి పిల్లులు భయపడినట్లు నల్లబజారు వ్యాపారులను చూసి అధికారులే భయపడే దురదృష్టపు పరిస్థితులు నెలకొన్నాయి. అందుకే పాలకుల అరుపులను పట్టించుకునేవారు లేకుండాపోయారు. ఇందుకు ప్రధాన కారణం రాజకీయాల్లో కీలకపాత్ర వహిస్తున్న కొందరు పెద్దలు ఈ వ్యాపారులతో మమేకం కావడమే. కొన్ని ప్రాంతాల్లో నాయకులే వారి బంధుమిత్రుల పేరుతో వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. లాభసాటిగా ఉండే దాదాపు అన్ని వ్యాపారాల్లోనూ పరోక్షంగానో, ప్రత్యక్షంగానో రాజకీయ నాయకుల ప్రభావంకన్పిస్తున్నది. ఇదేమీ కొత్తకాకపోయినా ఇప్పటికిప్పుడు పుట్టకపోయినా ఈ సంప్రదాయం రానురాను పెరిగిపోతుండడం ఆందోళన కలిగిస్తున్నది. వాస్తవంగా చూస్తే రాజకీయమే వ్యాపకంగా జీవనం సాగించేవారి సంఖ్యక్రమేపీ తగ్గిపోతున్నది. ఒక్కమాటలో చెప్పాలంటే చుక్కానిపెట్టి చూసినా అలాంటివారు దొరక్కపోవచ్చునేమో. డబ్బే సంపాదనగా మారిపోతున్నది. ఎన్నికలు కూడా అలాగే రూపాంతరం చెందుతున్నాయి. ఏ ఎన్నికలు తీసుకున్నా వేలాది కోట్లు ఖర్చుపెట్టాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. దీంతో బడావ్యాపారులతో కొందరు రాజకీయ నాయకులు అవినాభావ సంబంధాలు ఏర్పర్చుకుంటున్నారు. ఎన్నికల్లో చందాల రూపంలో అందించడం, ఆ తర్వాత అవి రాబట్టుకోవడం కోసం ఇష్టానుసారంగా ధరలు పెంచి అమ్ముకోవడం పరిపాటి అయింది. చివరకు ఈ భారమంతా ప్రజలపై పడుతున్నదనేది కాదనలేని వాస్తవం. దీంతో ఎన్ని కేకలు పెట్టినా, మరెన్ని హెచ్చరికలు చేసినా తమను ఏమీ చేయలేవనే ధీమా ఈ అక్రమ వ్యాపారుల్లో పెరుగుతుంది. ద్రవ్యోల్బణంకంటే మార్కెట్ మాయాజాలం, కొత్తగావచ్చిన జిఎస్టీ విధానం అన్ని కలిపి నిత్యావసర సరుకుల ధరలు సామాన్యులు అందుకోలేనంతగా పెరిగిపోతున్నాయి. ఇవి అవి అనికాదు. ఉప్పు, పప్పు, బియ్యం లాంటివాటి ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. నిన్నమొన్నటివరకు ముప్పై రూపాయలు కిలో బియ్యం ఉండగా నేడు యాభైఐదు, అరవై రూపాయలకు చేరుకున్నాయి. వాస్తవంగా తెలంగాణలో గత రెండేళ్లుగా వరిపంట ఊహించనంతగా సాగు పెరిగి దిగుబడులు దాదాపు రెట్టింపు అయ్యాయనే చెప్పొచ్చు. కొనేవారు లేక రైతులుపడ్డ అవస్థలు అన్నీఇన్నీ కావు. ప్రభుత్వమే రైతుల వద్ద నుంచి కొనుగోలు చేయాల్సి వచ్చింది. అన్నదాతల నుంచి వరిధాన్యం పూర్తిగా మార్కెట్లోకి చేరుకున్న తర్వాత ఇప్పుడు ధరలు పెరిగాయి. ఒక్క వరిపంటే కాదు. ఏ పంటనైనా తీసుకున్నా రైతుల వద్ద ఉత్పత్తులు ఉన్నంతకాలం ఒక వ్యూహం ప్రకారంకొందరు బడా వర్తకులు సిండికేట్‌గా ఏర్పడి ధరలను వారు అనుకున్నట్లుగా నియంత్రించగలుగుతున్నారు. ఇది ప్రతియేడాది జరుగుతున్నదే. ప్రస్తుతం పెసర్ల ధర క్వింటాలుకు ఆరువందలు పలుకుతుంటే రైతుల ఉత్పత్తులు ఎరి గడప దాటిన తర్వాత ఇది నూటయాభై రూపాయలకుపైగా చేరుకుంటుంది. అంతెందుకు మొన్న టమోట ధర కిలో రెండువందల రూపాయల వరకు పలికింది. దీంతో రైతులు పెద్దఎత్తున సాగు చేయడంతో మొన్న కర్నూల్ జిల్లా పత్తికొండలో కిలో యాభైపైసలకు పడిపోయింది. దీంతో రవాణా ఖర్చులు రాక రోడ్లపై ఆ రైతులు టమోటాలను ట్రాక్టర్ల కొద్దీ పారబోశారు. పాలకులు ఎన్ని ప్రయత్నాలు చేస్తున్నా దళారులను నియంత్రించలేకపోతున్నారు. అసలు రేట్లు ఎందుకు పెరుగుతున్నాయో? ఎందుకు ఎప్పుడు తగ్గుతున్నాయో? సామాన్యులెవరికి అర్థం కావడం లేదు. వీటిని అదుపు చేయాల్సిన అధికారులెవరో? ఎక్కడ ఉంటారో గ్రామీణులకు తెలియడం లేదు. దీనికి తోడు కేంద్ర పాలకులు ఇష్టానుసారంగా పెంచినపెట్రోలు, డీజిల్ ధరలు కూడా గోరుచుట్టుపై రోకలిపోటుగా తయారవుతున్నాయి. అన్నిరంగాలకంటే వ్యవసాయరంగంపై తీవ్ర ప్రభావం చూపిస్తున్నది. వ్యాపారులు లాభాల కోసమే వ్యాపారాలు చేస్తున్నారనేది వాస్తవం. కమిషన్ల కోసమే దళారులు ఉన్నారనేది కూడా నిజం. అలా వ్యవహరిస్తే వారిని తప్పు పట్టలేం. కానీ ప్రజాసంక్షేమమే ధ్యేయమని చెప్పి ప్రజల ఓట్లతో పదవులెక్కి ప్రజలు కట్టేపన్నులతో సర్వసౌఖ్యాలు అనుభవిస్తూ ప్రజానాయకులమని చెప్పుకుంటున్ననేతలు, అధికార గణం ఒక్కసారి ఆత్మపరిశీలన చేసుకోవాలి.

మాటలతో నీ శక్తిని వ్యర్థం చేయక, కార్యరూపంలో సాధించి చూపెట్టు.



స్వామి వివేకానంద

నాలుక మనం చెప్పినట్లు వినకపోవడమే అన్ని అనర్థాలకు మూలం.



సెనెకా

## ప్రజావాక్కు



### కుల,మతాలతో భ్రష్టుపట్టిన సమాజం!

మానవత్వానికి అసలైన చిరునామా కులాలను నెత్తికెక్కించుకోకపోవడం, కులాలు, మతాలు అంతరించినప్పుడే మానవత్వం వికసిస్తుంది. నీది ఏ కులం అని ప్రశ్నించినన్ని రోజులు మన జీవితాలకు నిజమైన వెలుగు ఉండదు అంతా చీకటే. అలనాటి స్వాతంత్ర్య సంగ్రామంలో కులాల, మతాలకు అతీతంగా ఒకే మాట, ఒకేబాటపై ప్రతిఒక్కరూ ఉద్యమించారు. కాబట్టి మనం మనదేశానికి స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలను సమాకూర్చుకోగలిగాం. కానీ నేటి కొంత మంది నాయకులు తమ స్వార్థం కోసం కులాల కుంపట్లను అడ్డం పెట్టుకొని మన ప్రజల జీవితాలతో ఆటలాడుకుంటున్నారు. కాబట్టి ఇకనైనా మనం వివేకంతో మేల్కొని, పరిణతితో ఆలోచన గావించికులాలు, మతాలు వంటి అనాగరిక పోకడకు చెక్‌పెట్టకపోతే మన బతుకులు కుక్కలు చింపిన విస్తరిలాగా మారుతాయి.

-బి.మధు, బేతంచెర్ల, నంద్యాలజిల్లా

### వేసవిని తలపిస్తున్న ఎండలు

అక్టోబర్ నెలప్రారంభం నుంచిభిన్నమైన వాతావరణ పరిస్థితులుకనిపిస్తున్నాయి. సాధారణంగా సెప్టెంబర్, అక్టోబర్ మాసాల్లో వర్షాలు కురుస్తాయి. అటువంటిది ఉదయం నుంచే ఉష్ణోగ్రతలు పెరిగి వేడి గాలులు తీవ్రత కొనసాగుతుంది. మధ్యాహ్నం, రాత్రి వేళల్లోనూ గాలి వీచకపోవడంతో విపరీతమైన ఉక్కపోతతో ప్రజలుఇబ్బందులు పడుతున్నారు. వాతావరణ మార్పులతోప్రజల్లో అనారోగ్య సమస్యలు కనిపిస్తున్నాయి. పలువురు జ్వరాలబారిన పడి ఆస్పత్రుల చుట్టూ తిరుగుతున్నారు. పెరుగుతున్న ఉష్ణోగ్రతలు అన్నదాతల్లో ఆందోళన కలిగిస్తున్నాయి. పంటలపై దోమపోటు, రసం పీల్చే పురుగుల తీవ్రత పెరిగేందుకు అవకాశం ఉందని చెబుతున్నారు. గ్లోబల్ వార్మింగ్, కాలుష్యం వంటివి కూడా ఈ ఉష్ణోగ్రతల్లో మార్పులకు కారణం.

-చల్లాచంద్రశేఖర్ రెడ్డి కలువాయి, నెల్లూరుజిల్లా

### సామాజిక మాధ్యమాలకు బానిసలు

ప్రస్తుతం చాలా మంది యువతతోపాటుగా సామాన్య ప్రజలు కూడా సామాజికమాధ్యమాలకు బాగా అలవాటుపడుతున్నారు. దీనివల్ల ఎన్ని ప్రయోజనాలు ఉన్నాయో అంతకంటే పదిరెట్లు నష్టాలే ఎక్కువగా ఉంటున్నాయి. మనకి ఏదైనా ఒక విషయం గురించి తెలియకపోతే దానికోసం పుస్తకాల్లో చూసి చదవడం మానేసి చేతిలో స్మార్ట్‌ఫోన్లు ఉన్నాయి అని అందులోఉన్న యూట్యూబ్, ఇతర యాప్‌లలో చూసి నేర్చుకుంటున్నారు. ఇలా చేయడం వలన కొన్నిసార్లు వ్యాధి తగ్గినా దానికి సంబంధించిన సైడ్‌ఎఫెక్ట్ రావడం లాంటివి జరుగుతున్నాయి.

- ఎ.శ్రీనివాస శర్మ, హైదరాబాద్

### కొరవడిన నిఘా

భద్రత విషయంలో ఒక్క సీసీ కెమెరా వందమంది పోలీసులతో సమానం అని అధికారులు చెబుతుంటారు. కానీ క్షేత్రస్థాయిలో మాత్రం వీటి నిర్వహణను సంబంధిత అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. హైదరాబాద్ మహానగరంలోని కొన్ని ప్రధానరహదారుల్లో ముఖ్యమైనప్రాంతాల్లో జనావాసాలు ఎక్కువగా ఉన్న ప్రదేశాల్లో దొంగతనాలు జరిగినప్పుడు, పసిపిల్లలు, ఎవరైనా వ్యక్తులు కిడ్నాప్‌లకు గురైనప్పుడు, రోడ్డు ప్రమాదాలు సంభవించినప్పుడు పోలీసు అధికారులు ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సిసికెమెరాల్లో నమోదైనదృశ్యాలను ఆధారంగా చేసుకుని నేరస్తులను పట్టుకోవడానికి ఇవిఎంతగానో ఉపయోగపడుతాయి. అయితే గతకాలం నుంచి కొన్నిచోట్ల ఈ కెమెరాలు పనిచేయకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఏదైనా నేరం జరిగితే దాన్నిరుజువు చేసి నిందితుడికి శిక్షపడేలా చేయడానికి న్యాయస్థానాల్లో సాక్ష్యాలు కచ్చితంగా అవసరం.

-కూరపాటి శ్రావణ్, హైదరాబాద్

### పెరుగుతున్న వైద్యఖర్చులు

రాష్ట్ర ప్రభుత్వంప్రభుత్వ ఆస్పత్రుల అభివృద్ధిపట్ల ఎంతో శ్రద్ధాశక్తులు కనబరుస్తూ అక్కడి పరిసరాల పరిశుభ్రతను, మౌలిక వసతులను మెరుగుపరిచేందుకు తగిన బడ్జెట్ ఏర్పాటు చేసి ఎన్నోచర్యలుతీసుకుంటున్నప్పటికీ ప్రభుత్వఆస్పత్రిలోని కొంత మంది సిబ్బంది నిర్లక్ష్యవైఖరిమూలాన అక్కడి రోగుల వార్డులు ఎలుకలకు, దోమలకు, పాములకు విషసర్పాలకు నిలయాలుగా మారుతూ అక్కడికి వైద్యనిమిత్తమై వస్తున్నరోగులకు ప్రభుత్వ ఆస్పత్రుల్లోని వార్డులు ఒక నరక కూపంగా మారుతుండటం కడు శోచనీయం. బీద, బిక్కి నిరుపేదలు తప్పనిసరి పరిస్థితుల్లో వైద్యం చేయించుకునే నిమిత్తమై ప్రభుత్వ ఆస్పత్రులకు వచ్చే వందలాది మంది రోగులకు సరైనవైద్యం అందించి, వార్డులు పరిశుభ్రంగా ఉండేలా తగుచర్యలు తీసుకోవాలి.

-కె.రామారావు, నల్గొండజిల్లా

### విద్యావ్యవస్థను బలోపేతం చేయాలి

కెజి నుండిపిజి వరకు ఉచితవిద్య అద్దెభవనాల్లో అధ్యాపక కొరతతో, వసతుల లేమితో నడిపిస్తూ విద్యఅందరికీ అందిందన్నట్లు డబ్బా కొట్టుకుంటున్నది. మరోపక్క భవనాలుఉండి, విద్యార్థులు ఉన్న ప్రభుత్వ బడులను అబద్ధాలతో, అశాస్త్రీయ కారణాలతో, రేషనలైజేషన్ పేర పాఠశాలలను మూసివేసింది. మిగిలిన పాఠశాలల్లో వసతులులేక చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నాయి. ఇలాంటి సందర్భంలో విద్యావ్యవస్థను బలోపేతం చేసేందుకు మార్గాలను అన్వేషించాలి .

-అమృతరాజ్, హైదరాబాద్

# బాలికలతోనే దేశ భవిత నిర్మాణం

**ఒకప్పుడు ఆడపిల్లకు చదువు ఎందుకు అనే వారే ఇప్పుడు ఆడపిల్ల చదువుకుంటే తనకు ఉన్న జ్ఞానాన్ని ఇంట్లో వారికి బోధిస్తుంది. తన ఇల్లును చక్కబెట్టుకుంటుంది. గతంలో వంటింటికే పరిమితమైన మహిళలు నేడు అన్ని రంగాల్లో పురుషులకు దీటుగా రాణిస్తున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాలు కూడా మహిళలకు రిజర్వేషన్ కల్పించి వారి బంగారు భవి ష్యత్తుకు బాటలు వేస్తున్నారు. దీంతో నేటి తల్లిదండ్రులలో కూడా మార్పు వచ్చింది. బాలురులతో సమానంగా ఉన్నత విద్యను అంది స్తున్నారు. ఈ మధ్యనే మహిళా బిల్లును ప్రవేశపెట్టడం సంతోష కరమైన విషయం. మహిళల సమస్యలపై చట్టసభలలో తమ గళాన్ని వినిపించగలరు.**

**మిద్దె సురేష్**

ఆడపిల్ల చదువు ఇంటికి వెలుగు అన్నాడు ఓ కవి. అవును నిజమే నేడు బాలికలు ఉన్నత చదువులు చదివి ఇంటికి మూలస్తంభంగా నిలబడుతున్నారు. ఒకప్పుడు ఆడపిల్లకు చదువు ఎందుకు అనే వారే ఇప్పుడు ఆడపిల్ల చదువుకుంటే తనకు ఉన్న జ్ఞానాన్ని ఇంట్లో వారికి బోధిస్తుంది. తన ఇల్లును చక్కబెట్టుకుంటుంది. గతంలో వంటింటికే పరిమితమైన మహిళలు నేడు అన్ని రంగాల్లో పురుషులకు దీటుగా రాణిస్తున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కూడా మహిళలకు రిజర్వేషన్ కల్పించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తున్నారు. దీంతో నేటి తల్లిదండ్రులలో కూడా మార్పు వచ్చింది. బాలురులతో సమానంగా ఉన్నత విద్యను అందిస్తున్నారు. ఈ మధ్యనే మహిళా బిల్లును ప్రవేశపెట్టడం సంతోషకరమైన విషయం. మహిళల సమస్యలపై చట్టసభలలో తమ గళాన్ని వినిపించగలరు. అంతర్జాతీయ బాలికా దినోత్సవం ప్రతి సంవత్సరం అక్టోబరు 11న మనదేశమే కాదు ప్రపంచవ్యాప్తంగా అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తారు. ఐక్యరాజ్యసమితి బాలికల రక్షణను దృష్టిలో పెట్టుకుని బాలికలపై జరుగుతున్న అత్యాచారాలు అనర్థాలను నివారించి, వారి హక్కులను తెలియచేసేందుకు ఈ దినోత్సవాన్ని ప్రకటించింది. అమెరికన్ పౌరహక్కుల కార్యకర్త ఎలానార్ రూజ్‌వెల్ట్, 192 దేశాలు సంతకం చేసిన మానవ హక్కుల ప్రకటనలో స్త్రీ, పురుష సమానత్వాన్ని ప్రతిబింబించేలా మ్యాన్ అన్న పదాన్ని పీపుల్‌గా మార్చింది. మహిళల ఆత్మగౌరవం కాపాడడం కోసం పోరాడిన ఎలానార్ రూజ్‌వెల్ట్ పుట్టిన రోజైన అక్టోబరు 11ను అంతర్జాతీయ బాలికా దినోత్సవంగా ఐక్యరాజ్యసమితి గుర్తించి 2012 అక్టోబరు 11న తొలిసారిగా ఈ దినోత్సవం నిర్వహించారు. ప్రపంచవ్యాప్తంగా బాలికలు ఎదుర్కొంటున్న లింగ అసమానతలు విద్య, పోషణ, చట్టపరమైన హక్కులు, వైద్య సంరక్షణ, రక్షణ, హింస, బలవంతపు బాల్యవివాహం, వివక్షతపై అవగాహన పెంచడం ఈ దినోత్సవ ముఖ్య ఉద్దేశ్యం. బాలికలు, యువతులు వారి రంగాల్లో ప్రచారం, పరిశోధనలకు సంబంధించి సాధించిన అభివృద్ధిని ప్రతిబింబించేలా ఈ దినోత్సవ వేడుకలు ప్రతియేటా జరుగుతాయి. స్వయంచాలక ఇంటర్నేషనల్ డే ఆఫ్ ది గర్ల్ చైల్డ్ అనేది ఐక్యరాజ్య సమితిచే ప్రకటించబడిన అంతర్జాతీయ ఆచార దినోత్సవం. దీనిని బాలికల దినోత్సవం, బాలికల అంతర్జాతీయ దినోత్సవం అని కూడా పిలుస్తారు. ప్రపంచవ్యాప్తంగా బాలికలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఈ అంతర్జాతీయ బాలికా దినోత్సవం అవగాహన పెంచుతుంది. ప్రపంచ అభివృద్ధికి సంబంధించిన అనేక థీమ్‌లలో బాలికలను చేర్చడం కానీ, వారిఅభివృద్ధికి ప్రణాళికలు తయారు చేయడం లేదు. అలాగే వారి సమస్యలను కూడా పట్టించుకోవడం లేదు. వాషింగ్టన్‌లోని యునైటెడ్ స్టేట్స్ అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ 2014లో అందించిన వివరాల ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా 62 మిలియన్లకుపైగా బాలికలకు విద్య అందడం లేదని సమాచారం. ప్రపంచవ్యాప్తంగా ఐదు నుండి 14 సంవత్సరాల వయస్సు గల బాలికలు, అదే వయస్సుగల అబ్బాయిల కంటే 160 మిలియన్ గంటలకుపైగా ఇంటి పనుల కోసం తమ సమయాన్ని కేటాయిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా నలుగురి బాలికల్లో ఒకరికి 18 ఏళ్ల కంటే ముందుగానే వివాహం జరుగుతోంది. 2016 అక్టోబరు 11 ఐక్యరాజ్యసమితి ఉమెన్ గుడ్‌విల్ అంబాసిడర్ ఎమ్మావాట్సన్, బలవంతపు బాల్యవివాహాలను




అంతం చేయాలని ప్రపంచ దేశాల, కుటుంబాలను కోరింది. బాలికలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి తెలియచేయడమే కాకుండా ఆ సమస్యలు పరిష్కారమైనప్పుడు వచ్చే మార్పుల గురించి కూడా అవగాహన పెంచుతుంది. బాలికలను విద్యావంతులను చేసి, బాల్యవివాహాలు తగ్గించి, విద్యను అభ్యసించిన బాలికలకు ఉద్యోగాలు కల్పించి వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పడుతుంది. ప్రపంచవ్యాప్తంగా తన కార్యకలాపాలు నిర్వహించే ప్లాన్ ఇంటర్నేషనల్ అనేక ఒక ప్రభుత్వేతర సంస్థ ప్రాజెక్టుగా ఈ అంతర్జాతీయ బాలికా దినోత్సవం ప్రారంభమైంది. ప్లాన్ ఇంటర్నేషనల్ రూపొందించిన బికాజ్ ఐయామ్ గర్ల్ అనే క్యాంపెయిన్ నుండి అంతర్జాతీయ దినోత్సవ నిర్వహణ, వేడుకల ఆలోచన వచ్చింది. ఇది ప్రపంచవ్యాప్తంగా అభివృద్ధి చెందుతున్న దేశాలలో బాలికలను సంరక్షించే బాధ్యతపై అవగాహన కల్పిస్తుంది. కెనడాలోని ప్లాన్ ఇంటర్నేషనల్ ప్రతినిధులు కెనడియన్ ఫెడరల్ ప్రభుత్వాన్ని సంప్రదించి మద్దతుదారుల కూటమిని కోరుతూ అంతర్జాతీయంగా అవగాహన పెంచుతూ చివరికి ఐక్యరాజ్యసమితిని కూడా ఇందులో పాల్గొనాలని కోరింది. ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో కెనడా తన తీర్మానంతో అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని అధికారికంగా ప్రతిపాదించింది. కెనడా మహిళా మంత్రి రోనా అంబ్రోస్ ఈ తీర్మానాన్ని స్పాన్సర్ చేసింది. 55వ ఐక్యరాజ్యసమితి కమిషన్‌లో మహిళల స్థితిగతులపై మద్దతుగా మహిళలు, బాలికల ప్రతినిధి బృందం ప్రదర్శనలు చేసింది. 2011 డిసెంబరు 19న ఐక్యరాజ్యసమితి సర్వసభ్యసమావేశంలో 2012, అక్టోబరు 11న తొలి అంతర్జాతీయ బాలికా దినోత్సవంగా ఆమోదించే తీర్మానానికి ఓట్లు వేయగా అధికారికంగా బాలికా దినోత్సవం గుర్తించబడిందని తీర్మానం పేర్కొంది. బాలికల సంక్షేమానికి కొన్ని చట్టాలు తీసుకువచ్చారు. 2012లో బాల్యవివాహాన్ని రూపుమాపే చట్టం, 2013లో బాలికల విద్య కోసం నూతనత్వం, 2014లో కౌమార బాలికలను సాధికారపరచడం, హింసను రూపుమాపడం, 2015లో కౌమార బాలికల శక్తివిజన్ ఫర్ 2030, 2016లో బాలికల పురోగతి, లక్ష్యాల పురోగతి బాలికల గణనలు, 2017లో సాధికారిక బాలికలు, సంక్షోభాలకు, 2018లో ఆమెతో ఒక నైపుణ్య బాలికల బృందం, వంటి చట్టాలు ఉన్నాయి. భారతదేశంలోని ముంబైలో జరిగిన కచేరీ వంటి కార్యక్రమాలకు ఐక్యరాజ్యసమితి ఆర్థిక సహాయం అందిస్తుంది. గర్ల్‌గైడ్స్ ఆస్ట్రేలియా వంటి ప్రభుత్వేతర సంస్థలు ఈ దినోత్సవం కోసం జరిగే కార్యక్రమాలకు సహకారం అందిస్తాయి. 2012లో అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా టీ-షర్టులను పంపిణీ చేశాయి. 1956లో జరిగిన బ్లాక్ సాష్ మార్చ్‌ను 20వేల మంది మహిళలు గుర్తుచేసుకున్నారు. 2013లో లండన్ సౌత్ బ్యాంక్‌లో ఈ దినోత్సవం సందర్భంగా రోజంతా ఒక కార్యక్రమం జరిగింది. ఇందులో బాడీగాసిప్ నిర్మించిన నాటక, సినిమా ప్రదర్శనలు జరిగాయి. ఇది శరీర ఆకృతి, మానసిక ఆరోగ్య సమస్యలపై ప్రచారం చేస్తుంది. వేలాది మంది కార్యకర్తలను, సంస్థలను ఆన్‌లైన్‌లోకి తీసుకురావడానికి సేజ్ గర్ల్, ఐట్వీక్స్ సంస్థలు ఒక అంతర్జాల వేడుకను కూడా రూపొందించాయి. 2016లో లండన్ వుమెన్ ఆఫ్ ది వరల్డ్ (వావ్) అనే సంస్థ ఒక వేడుకను నిర్వహించింది. ఇందులో 250 మంది లండన్ పాఠశాల బాలికలు, మహిళా ఉపాధ్యాయురాలు పాల్గొన్నారు. 2016లో యునైటెడ్ స్టేట్స్ మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా లింగ అసమానతను రూపుమాపడానికి ఒక ప్రకటన విడుదల చేశాడు. ఇలాంటి మరెన్నో కార్యక్రమాలు ఇతర దేశాలు చేస్తున్నాయి. గత సంవత్సరం అంతర్జాతీయ బాలికా దినోత్సవం 10వ వార్షికోత్సవాన్ని గుర్తుకు చేసుకున్నాయి. మనదేశంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల రక్షణ కోసం ఎన్నో చట్టాలను తీసుకురావడం జరిగింది. అదే విధంగా అంతర్జాతీయ సంస్థలు కూడా బాలికల సంరక్షణకు విశేషమైన కృషి చేస్తున్నాయి. ●

# ఎన్ని'కలలు'.. నిద్రలేని రాత్రులు!

**వామన్**

బాపి పెంచకు సినిమాలో హీరో చెప్పిన డైలాగు ఇప్పుడు నాయకులకు అక్షరాల వర్తిస్తుందేమో. ఒకవైపు బిఆర్ఎస్ ఎన్నికల బరిలోకి అభ్యర్థులను ప్రకటించింది. 119 నియోజకవర్గాలకు గాను 115 మంది అభ్యర్థులను ప్రకటించింది. అయితే ఇంకోవైపు బిజెపి, కాంగ్రెస్ అభ్యర్థుల కసరత్తులోనే కాలం వెల్లదీస్తున్నాయి. ఎన్నికల నోటిఫికేషన్ సోమవారం వెలువడడంతో అన్ని పార్టీల అభ్యర్థుల్లో ఒకటే టెన్షన్ మొదలైంది. సమయం లేదు, మిత్రమా చావో రేవో తేల్చుకోవాలని బిజెపి, కాంగ్రెస్ అధిష్టానంపై అభ్యర్థులు టిక్కెట్ కేటాయింపు త్వరగా చేపట్టాలని పట్టుబడుతున్నారు. ఎన్నో కలలు కంటూ టిక్కెట్ వస్తుందా లేదా అని నిద్రలేని రాత్రులు గడుపుతున్నారు. ఒకవైపు బిఆర్ఎస్ అభ్యర్థులు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాల్లో వేగం పెంచుతూ జనంలో ఉండేందుకు తమవంతు ప్రయత్నాలు చేస్తూవచ్చారు. అయితే టిక్కెట్ వచ్చినా గెలుపు సునాయాసం కాదనివారు ఈసారి ఎలాగైనా గెలవాలని వ్యూహరచనలో నిమగ్నమై నిద్రకు దూరమవుతున్నారు. ఇక బిజెపి, కాంగ్రెస్ పార్టీలు అభ్యర్థుల జాబితా ఇంకా ప్రకటించకపోవడంతో ఆశావాహులు టిక్కెట్ వస్తుందా లేదా అన్న సందిగ్ధంలో పడడంతో బిపి పెరుగుతుందే తప్ప తగ్గడం లేదు. త్వరగా అభ్యర్థులను ప్రకటిస్తే తాము ప్రచారంలోకి దూసుకెళ్లేందుకు సమయం లభిస్తుందని ఆయా పార్టీల అభ్యర్థులుఅనుకుంటున్నా ఇప్పటి నుండే టిక్కెట్లు ప్రకటిస్తే ఆశావాహుల అసంతృప్తి జ్వాలలు తట్టుకునే పరిస్థితి ఉండదని అధిష్టానం యోచిస్తున్నట్లు కనిపిస్తోంది. కొన్ని స్థానాలకు అధిక పోటీ ఉండడమే కారణం. దీంతో ఆయాపార్టీల నుండి టిక్కెట్లు అభ్యర్థిస్తున్న నాయకులను ఇది కలవరపరుస్తోంది. ఒకవైపు ఎన్నికల కోడ్ అమల్లోకి రావడం నవంబర్ 30న పోలింగ్ నిర్వహించి డిసెంబర్ 3న కౌంటింగ్ నిర్వహిస్తున్నట్లు ఎన్నికల కమిషన్ ప్రకటన అభ్యర్థులను మరింత కలవరానికి గురిచేస్తోంది. త్వరగా టిక్కెట్ కేటాయించకపోతే తాము ప్రజల్లోకి వెళ్లి ప్రచారం చేయడానికి తగినంత సమయం ఉండదని అభ్యర్థులు ఆందోళన పడుతున్నారు. ఆయా పార్టీల నుండి టిక్కెట్ అభ్యర్థులు పర్యటిస్తున్నా తగిన రీతిలో ప్రచారంలో ముందుకెళ్లలేకపోతున్నారు. ప్రచారం చేపట్టినా టిక్కెట్ రాకపోవడంతో చేసిందంతా వ్యర్థమవుతుందనివారు ఆందోళన చెందుతున్నారు. బిఆర్ఎస్ అధిష్టానం సంక్షేమ పథకాల్లో వేగం పెంచుతూనే మరోవైపు అభ్యర్థుల జాబితాను ముందస్తుగా ప్రకటించింది. దీంతో ఆయా పార్టీల అభ్యర్థులు, సిట్టింగ్ ఎమ్మెల్యేలు ఒకవైపు సంక్షేమ పథకాల అమలుతోపాటు పలు అభివృద్ధి పనులు ప్రారంభోత్సవం చేస్తూ వచ్చారు. పనిలో పనిగా ఓటు వేయాలని, మరోసారి బిఆర్ఎస్‌కు ఓటేయాలని అడుగుతూ వచ్చారు. దీంతో ప్రజల్లో ఇతర పార్టీల కంటే బిఆర్ఎస్ అభ్యర్థులకు ప్రచారంలో కొంత మైలేజీ వచ్చినట్లే కనిపిస్తోంది. మరోవైపు బిఆర్ఎస్ అధిష్టానం త్వరలో మేనిఫెస్టోలో మరిన్ని సంక్షేమ పథకాలను చేర్చి ఇతర పార్టీలకు దీటుగా ప్రచారం చేపట్టాలని భావిస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే తగిన ప్రణాళికలు సైతం రచించినట్లు మంత్రి మాటల్లో స్పష్టమవుతోంది. బిఆర్ఎస్ అభ్యర్థులను ప్రకటించడంతో సిట్టింగు, ఆయా స్థానాల్లో ఇదివరకే ప్రకటించిన అభ్యర్థులంతా ప్రచారంలో మునిగిపోయారు. మరోవైపు ఎన్నికల కోడ్ కూడా కూయడంతో తెల్లవారితే ఏ గ్రామానికి వెళ్లాలి. ప్రచారం ఎలా చేయాలనే ఆలోచనలో బిఆర్ఎస్ అభ్యర్థులు మునిగిపోయారు. ఈ సమయంలో బిజెపి, కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఇంకా అభ్యర్థుల జాబితాలో తలమునకలయ్యాయి. దీంతో ఆలస్యం అమృతం విషం అని అభ్యర్థులు భావిస్తున్నారు. ప్రచారానికి తక్కువ సమయం ఉండడంతో ఎంత త్వరగా పార్టీలు టిక్కెట్ కేటాయిస్తే అంత త్వరగా ప్రజల్లోకి వెళ్లి ప్రచారం చేసుకునే వెసులుబాటు కలుగుతుందని, లేకపోతే బిఆర్ఎస్‌కే ప్రచారంలో మైలేజీ రావడం ఖాయమని బిజెపి, కాంగ్రెస్ అభ్యర్థులు కలవరపడుతున్నారు. కాంగ్రెస్‌పార్టీ ఇంకా సర్వేల మీద సర్వేలు చేయిస్తోంది. మరోవైపు ఆయా నియోజకవర్గాల్లో అభ్యర్థుల పోటీని నిలువరించి దీటైన అభ్యర్థిని దింపాలని వడపోతల మీద వడపోత చేపడుతోంది. అయితే ఇప్పటికే సిక్స్‌గ్యారంటీలు, డిక్లరేషన్లతో ప్రజల్లో కాంగ్రెస్ కొంత అనుకూల వాతావరణం నెలకొంది. దీన్నిగుర్తించి అభ్యర్థులను వెంటనే రంగంలోకి దింపితేనే సత్వరం లబ్ధిచేకూరే అవకాశం ఉందని, లేకపోతే పరిస్థితి చేయిదాటిపోతుందని టిక్కెట్‌ఆశిస్తున్న అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారు. మరోవైపు బిజెపిబండిని అధిష్టానంతప్పించిన తర్వాత రాష్ట్రంలోకాస్త వ్యతిరేకప్రభావం నెలకొంది. దీన్ని పూడ్చాల్సిన సమయంలో ఇంకా అధిష్టానం ప్రకటించకపోవడం కొంత బిఆర్ఎస్ అనుకూల వాతావరణాన్ని నెలకొల్పుతోందని ఆపార్టీ అభ్యర్థులు చర్చించుకుంటున్నారు. ఇటీవలప్రధాని పలు దఫాలుగా అమిత్‌షా రాష్ట్రానికి వచ్చి పలు ప్రకటనలు చేస్తున్నా పార్టీకి తగిన మైలేజీ కానరావడం లేదు. ఈ పరిస్థితుల్లో వెంటనే అభ్యర్థులను ప్రకటించడం ఒక్కటే దారి అని ఆపార్టీ నాయకులు భావిస్తున్నారు. ఈసారి బిఎస్పీరాష్ట్రంలో గట్టిపోటీ ఇవ్వాలని భావిస్తోంది. ఇక నోటిఫికేషన్ వెలువడడంతో జాబితా ప్రకటించేవరకు ఎన్నికల్లో పోటీచేసి గెలవాలని ఎన్నో కలలు కందామన్నా నిద్రలేనిరాత్రులే వారికిమిగులుతున్నాయి. ●

# సందిగ్ధ కూడలిలో అమెరికా ప్రజలు

**బి.లలితానంద ప్రసాద్**

అగ్రరాజ్యం అన్ని విధాలా అగ్రరాజ్యమే. సానుకూలంగాను, ప్రతికూలంగానూ కూడా. అందుకే ఎవరి కారణాలతో వారికి ఆదేశం పట్ల అపార ఆకర్షణ, వ్యామోహం వగైరాలు. సైద్ధాంతికంగా, పాక్షిక ప్రమాణాలతో అంతగా కాకుండా ఎంతో కొంత వ్యతిరేకత సర్వజన విదితం. ప్రపంచవ్యాప్తంగా ప్రకృతి వనరులనే కాక మానవ వనరులను కూడా గరిష్టస్థాయిలో సద్వినియోగ పరుచుకోవడంలో వారికి గల అసామాన్య శక్తిసామర్థ్యాలు ఇతరులు ఎవరికి లేకుండడం వారి ప్రత్యేకత. ఆర్థికంగా, సాంకేతికంగా, సామాజికంగా, సైనికంగా, రాజకీయంగా, వైజ్ఞానికంగా సంపన్నమైన అమెరికా దేశంలో ప్రజలు అక్కడి పాలన, ప్రభుత్వంలో ఉన్న వారు పాటించే విలువల పట్ల వారి అభిప్రాయాలు, అంచనాలు యావత్తు ప్రపంచానికి ఆసక్తిదాయకంగా ఉండడం సహజం. ప్రపంచానికే నేతృత్వం వహించి ఏకైక ధ్రువంగా వర్ధిల్లాలని తహతహలాడిన ఆ దేశంలో నేతలపట్ల, పార్టీల పట్ల అక్కడి ప్రజల మనోఅభిప్రాయాలు వారి వారి వ్యక్తిత్వాలను వెలుగెత్తి చాటుతాయి. ప్రపంచస్థాయి నేతలు అనబడే వారు ఎలా ఉంటున్నారో, ఎలా ఉండాలో కూడా ఈ అభిప్రాయాల్లో పరోక్షంగా వెల్లడి అవుతున్నాయి. ప్రస్తుతం అమెరికన్లు ఎవరి గురించి ఏమనుకుంటున్నారో తెలియడానికి ఎలాంటి పోలింగ్ అవసరం లేదు. రాజకీయ వ్యవస్థ పట్ల ప్రజాభిప్రాయం అత్యంత అధమ స్థాయికి అక్కడ చేరింది ఇప్పుడు. ఇదే విషయాన్ని 'ప్యూ రీసెర్చ్ సెంటర్ సర్వే రుజువు పరుస్తుంది. వారి ప్రకారం అక్కడ కేవలం 10 శాతం మాత్రమే ప్రస్తుత వ్యవస్థ పట్ల ఆశాజనకంగా ఉన్నారు. ఆసక్తిదాయకంగా ఉన్న వారు నాలుగు శాతం మాత్రమే. ఇందుకు విరుద్ధంగా అభిప్రాయం వెలిబుచ్చినవారు ఏకంగా 55శాతం ప్రస్తుత పాలనపట్ల ఆగ్రహంగా ఉన్నారు. 65 శాతం పూర్తి నిరాశాజనకంగా ఉన్నారు. ఈ సర్వే మొదటిదికాదు. చివరిది కాదు. అమెరికన్లు పరిష్కార రహిత పాక్షిక ఘర్షణలతో విసుగెత్తి ఉన్నారు. ప్రవాసులకు సంబంధించిన ఇమిగ్రేషన్ సమస్య దశాబ్దాలుగా పేరుకుని ఉంది. ఎడతెగక నానుతూనే ఉంది. ఇంకో పక్క సుప్రీంకోర్టు అబార్షన్ అంశం తెరపైకి తెచ్చింది. ఒక విధంగా బైడెన్ వీటిని పరిష్కరించగలనని ఎన్నికల్లో గెలిచాడు. చరిత్రకారులు ఆయన వీటిని మరోలా ఎదుర్కొని ఉండాల్సిందని చర్చించగలరు. కానీ స్పష్టంగా తెలియవచ్చేది ఆయన ఈ విభజనని ఆర్థిక అంశాలతో, విదేశీ విధానాలతో ఏమాత్రం తగ్గించలేరనేది స్పష్టం. అమెరికన్లు వీటికి సంబంధించి ఉభయ పక్షాలని తప్పుపడుతున్నారు. 'ప్యూ' ప్రకారం 60 శాతం అమెరికన్లు డెమొక్రట్లకు సానుకూలంగా లేరు. అలాగే 61 శాతం రిపబ్లికన్లకు అనుకూలంగా లేరు. ఇటీవల సీప్స్ పోల్లో కనుగొన్న దాని ప్రకారం స్పందించిన వారిలో 54 శాతం డెమొక్రటిక్ కన్నా రిపబ్లికన్లు మెరుగని, వారికి ప్రజాదరణ కలదని



చెప్పగా అదే శాతం రిపబ్లికన్లుకన్నా డెమొక్రటిక్ మెరుగని అభిప్రాయపడ్డారు. వాస్తవానికి అక్కడ మెజార్టీ శాతం మాత్రం రెండు రెండేనని, ఎవరికి ఎవరు తీసిపోరని అభిప్రాయపడటం విశేషం. ఇలా ఇరు పార్టీల పట్ల అక్కడ సానుకూలత లేకుండా ఉండడం ఆశ్చర్యకరం కాదు. ఇది మూడు దశాబ్దాల క్రితం ఆరు శాతం నుండి ఇప్పటి 28 శాతానికి చేరింది. 37 శాతం మంది ఎక్కువ పార్టీలు మంచి ఎంపికకు అవసరం అంటున్నారు. ఈ నేపథ్యంలో మరో పార్టీకి లేక స్వతంత్రులకు అవకాశాలు ఈ రెండు పార్టీలు ఎంతవరకు ఇవ్వగలవు అనేది ప్రశ్నార్థకం. కానీ ఓటర్లు మాత్రం మూడో ప్రత్యామ్నాయం ప్రభావం రాజకీయ వ్యక్తుల స్థితిగతులను మెరుగుపరచడానికి దోహదపడగలవని భావిస్తున్నారు. అయితే అక్కడి మూడింట రెండువంతుల మంది రాబోవు 25 సంవత్సరాల్లో స్వతంత్ర అభ్యర్థులు నెగ్గలేరు అంటున్నారు. కేవలం 26 శాతం మంది దేశీయ సమస్యల పరిష్కారాలకు ఎక్కువ పార్టీలతో సులభ సాధ్యం అంటున్నారు. అదే మోతాదులో అదనపుపార్టీలు సమస్యల్ని మరింత సంక్లిష్టం చేస్తాయనడం గమనించదగినఅంశం. ప్రస్తుత పరిస్థితులను బట్టి అక్కడ మరోసారి ట్రంపు, బైడెన్, మధ్యపోటీ అనివార్యమైతే అది అత్యధికులకు అసంతృప్తిదాయకం. సిబిఎస్ ప్రకారం 64శాతం రిజిస్టర్ ఓటర్లు ఈఎన్నిక ప్రాథమిక ప్రక్రియ లోపభూయిష్టంగా భావిస్తున్నారు. వీటికి సంబంధించి బైడెనుకు పరిమితులు అనేకం. ఆయనకి దేశ అధ్యక్షునికి అవసరమైన మేధో సునిశితత్వం, భౌతిక ఆరోగ్య సామర్థ్యం రెండోసారి అధ్యక్షుడిగా ఉండి బాధ్యతలు నిర్వర్తించగల స్థితిలో లేవు. అక్కడ కేవలం 34 శాతం మంది మాత్రమే ఆయన రెండో తరం పూర్తి చేయగలరు అంటున్నారు. రిపబ్లికన్ల అంచనా ప్రకారమైతే బైడెన్ ఓటు అంటే కమలహారీస్‌కి వేసినట్లు అంటున్నారు. అయితే శ్వేత సౌధానికి తిరిగి ట్రంపు రావడానికి గల పరిమితులు ప్రత్యేకమైనవి. అక్కడ సగం ప్రజలు ఆయన తిరిగి ఎన్నికైతే ఈసారి గతంలో కన్నా మరిన్ని అధ్యక్ష అధికారాలను కైవసం చేసుకుంటారు అంటున్నారు. 75 శాతం మంది అది చాలా ప్రమాదకరం అంటున్నారు. డెమొక్రటిక్ వాదన ప్రకారం ట్రంప్ ఎన్నిక నిరంకుశత్వానికి ఎంపికగా అభివర్ణిస్తున్నారు. అయితే అక్కడ జాతీయ సంస్థల పట్ల ప్రజల సమ్మతి లేక అసమ్మతి రాజకీయపార్టీలకు అతీతంగా భిన్నంగా ఉంటుంది. కేవలం 27 శాతం అమెరికన్లు రాజకీయ వ్యవస్థ బాగానే ఉంది. లేదా కొంత బాగుంది అంటున్నారు. 37 శాతంమంది వీటి భవిష్యత్తుపట్ల విశ్వాసం కలిగిఉన్నారు. అయితే ఫెడరల్ గవర్నమెంట్ పట్లనమ్మకం ఎన్నడూ లేనంతగా అడుక్కు 16శాతానికి పడిపోయింది. అక్కడ కాంగ్రెస్‌పట్ల అసమ్మతి కొత్త కాదు. కానీ అక్కడ సుప్రీంకోర్టు పట్ల 54 శాతం విశ్వసనీయత సన్నగిల్లినట్లు వ్యక్తపరచడం అక్కడి ప్రస్తుత పరిస్థితులకు అద్దం పడుతుంది. దాన్ని కొన్ని తీర్పులకు సంబంధించి చట్టబద్ధతకు చెందిన అంశాలు ఎలాఉన్నా కొన్నింటిలో ప్రజాక్షేత్రంలో సందేహాలు రేకెత్తించడం అపార ప్రభావం చూపడం గమనార్హం. రెండు పార్టీలలోను అసమ్మతితో నూతన తరాల తెర తీయడానికి 2028 రావాలి. అందుకు మరో ఐదుసంవత్సరాలు ఆగాలి. అప్పటికైనా అమెరికా అందుకు సన్నద్ధం అవుతుందా? అనేది ప్రశ్న. ●

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# బందీలకు హాని జరిగితే అంతు చూస్తాం

## హమాస్‌ను హెచ్చరించిన ఇజ్రాయెల్

**జెరూసలేం, అక్టోబరు 10:** ఇజ్రాయెల్ నుంచి కిడ్నాప్ చేసి గాజాకు తీసుకువెళ్లిన వారికి ఏమైనా జరిగితే హమాస్ పరిస్థితి మరింత దిగజారుతుందని ఐడిఎఫ్ (ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్) హెచ్చరికలు జారీచేసింది. ఇజ్రాయెల్ దళాల ప్రతినిధి రిచర్డ్ మాట్లాడుతూ' బందీలుగా ఉన్నవారిలో ఒక్క వృద్ధురాలికైనా ఒక్క పసికందుకైనా వారు హాని చేస్తే, అది హమాస్ పరిస్థితిని మరింత దిగజారుస్తుంది. ఈ విషయం వారికి తెలుసు' అని హెచ్చరించారు. అంతేకాకుండా తాము ఎటువంటి హెచ్చరికలు లేకుండా బాంబింగ్ చేయమని వెల్లడించారు. ఐడిఎఫ్ దాడికి ముందు సోషల్ మీడియాలో పోస్టు చేసి లేదా వార్నింగ్ షాట్స్ పేల్చి హెచ్చరికలు జారీ చేస్తుందన్నారు. సామాన్య ప్రజలు కూడా ఆ ప్రదేశాల నుంచి వెళ్లిపోవాలని సూచిస్తామన్నారు. గాజాలోని పౌర, ప్రభుత్వ, సైనిక భవనాలను ఇజ్రాయెల్ దళాలు గుర్తించి దాడి చేస్తున్నాయా? అన్న ప్రశ్నకు ఐడిఎఫ్ ప్రతినిధి స్పందిస్తూ' అక్కడి ప్రజలు ఉండే భవనాల్లోనే ఆయుధాలు ఉండడంతో పాటు హమాస్ నాయకులు కూడా దాక్కొంటున్నారు' అని రిచర్డ్ వెల్లడించారు. మరోవైపు ఇజ్రాయెల్ దళాలు పూర్తిస్థాయిలో గాజాపై నియంత్రణ సాధించే దిశగా అడుగువేయడంతో హమాస్ హెచ్చరికలు జారీచేసింది. ఆ సంస్థ ప్రతినిధి అబు ఉబైద మాట్లాడుతూ, తాము ఇప్పటి వరకు ఇస్లాం ప్రకారం బందీలను సురక్షితంగా ఉంచామని తెలిపాడు. అయితే ఇజ్రాయెల్ జరిపే ప్రతి ఒక్క బాంబింగ్‌కు ఓ పౌరుడిని హత్య చేస్తామని హెచ్చరించాడు. ఇప్పటికే ఇజ్రాయెల్ దాదాపు 3,00,000 మంది సైన్యాన్ని సమీకరించి హమాస్‌పై దాడి చేసేందుకు సిద్ధం చేస్తోంది. విదేశాల్లో ఉన్న వందల మంది ఇజ్రాయెల్ సైనికులు మాతృభూమికి తిరుగు ప్రయాణమవుతున్నారు. ఇజ్రాయెల్ 35 బెటాలియన్లను గాజా సరిహద్దులకు తరలించింది. భవిష్యత్తులో అక్కడ ఆపరేషన్ల కోసం అవసరమైన బేస్‌లు, వసతులు నిర్మిస్తోంది. గాజాలో భారీగా పదాతిదళం పోరాడాల్సి ఉంటుందని ఆ దేశం విశ్వసిస్తోంది.



### గాజాలోని 200 మిలిటెంట్ స్థావరాలపై దాడులు

గాజాలోని 200 మిలిటెంట్ స్థావరాలపై సోమవారం రాత్రి దాడులు చేశామని ఐడిఎఫ్ (ది ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్) ధ్రువీకరించింది. వీటిల్లో మిలిటెంట్ల ఆయుధాలు దాచిన ఓ ప్రార్థనా మందిరం, ఒక అపార్ట్‌మెంట్ భవనాన్ని కూడా కూల్చివేసినట్లు పేర్కొంది. దీంతో పాటు పలు సైనిక లక్ష్యాలను కూడా ధ్వంసం చేశామని వెల్లడించింది. దీనికి సంబంధించిన విడియోలను కూడా తమ వెబ్‌సైట్‌లో ఉంచింది. ఇప్పటి వరకు ఇజ్రాయెల్ వాయుసేన జరిపిన దాడులతో గాజా దద్దరిల్లిపోయింది. దాదాపు 790 హౌసింగ్ యూనిట్లు కుప్పకూలగా, దాదాపు 5,330 ఇళ్లు దెబ్బతిన్నాయని ఐక్యరాజ్యసమితి హ్యూమానిటేరియన్ అఫైర్స్ కార్యాలయం వెల్లడించింది. దీంతో పాటు మూడు తాగునీటి, పారిశుద్ధ్య విభాగ కేంద్రాలు కూడా దెబ్బతిన్నాయని తెలిపింది. దీంతో దాదాపు 4,00,000 మందికి ఈ సేవలు నిలిచిపోయినట్లు వివరించింది. పాలస్తీనా వాసులు గాజా పట్టీ నుంచి వీలైనంత త్వరగా ఈజిప్ట్ వెళ్లిపోవాలని ఇజ్రాయెల్ సైన్యం సూచించింది. ఈ మేరకు మంగళవారం ప్రకటన చేసింది.' నాకు తెలిసినంత వరకు రఫా క్రాసింగ్ (గాజా-ఈజిప్టు సరిహద్దు) ఇప్పటికీ తెరిచి ఉంది. ఎవరైన వెళ్లవచ్చు. ఇక్కడి నుంచి వెళ్లిపొమ్మని నేను వారికి చెబుతున్నాను' అని ఇజ్రాయెల్ చీఫ్ మిలటరీ ప్రతినిధి రిచర్డ్ హెక్ట్ పేర్కొన్నారు. హమాస్ వద్ద బందీలుగా ఉన్న వారి కుటుంబాలను కలిసి సమాచారం ఇచ్చేందుకు ఇజ్రాయెల్ సైన్యం అధికారులను పంపింది. దాదాపు 100 కుటుంబాల వద్దకు ఈ అధికారులు వెళ్లి, వారి ఆత్మీయులు గాజాలో హమాస్ వద్ద బందీలుగా ఉన్న విషయాన్ని వెల్లడించారు. కిడ్నాపైనట్లు గుర్తించిన వారి సంఖ్య 100-150 మధ్యలో ఉంటుందని భద్రతా దళాలు ఇప్పటికే అనుమానిస్తున్నాయి.

### ఇజ్రాయెల్‌కు మద్దతుగా.. నీలం రంగులో అధినేతల భవనాలు

జెరూసలేం, అక్టోబరు 10: హమాస్ ఉగ్రవాదుల దాడితో కల్లోల పరిస్థితులు నెలకొన్న వేళ ఇజ్రాయెల్‌కు అండగా ఉండేందుకు పలు దేశాలు ముందుకొచ్చాయి. హమాస్ నుంచి రక్షించుకునేందుకు ఇజ్రాయెల్ చేసే అన్ని ప్రయత్నాలకు తాము సంపూర్ణ మద్దతు ఇస్తామని అమెరికా, యూకే, ఫ్రాన్స్, ఇటలీ, జర్మనీ దేశాలు తాజాగా సంయుక్త ప్రకటన విడుదల చేశాయి. అటు ఇజ్రాయెల్‌కు మద్దతుగా అమెరికా అధ్యక్ష భవనం శ్వేతసౌధం, యూకే ప్రధాని నివాసం సహా పలు చారిత్రక కట్టడాలు, అధికారిక భవనాలపై నీలం, తెలుపు వర్ణాలను ప్రదర్శించాయి. అమెరికాలో వైట్‌హౌస్, న్యూయార్క్‌లోని ది ఎంపైర్ స్టేట్ బిల్డింగ్, బ్రిటన్ ప్రధాని రిషి సునాక్ అధికారిక నివాసమైన 10 డౌనింగ్ స్ట్రీట్, యూకే పార్లమెంట్ ది ప్యాలెస్ ఆఫ్ వెస్ట్‌మినిస్టర్, బ్రస్సెల్స్‌లోని ఐరోపా సమాఖ్య ప్రధాన కార్యాలయం, ఫ్రాన్స్‌లోని ప్రఖ్యాత ఈఫిల్ టవర్, ఆస్ట్రేలియాలోని ప్రముఖ సిడ్నీ ఒపెరా హౌస్, బెర్లిన్‌లోని ది బ్రాండెన్‌బర్గ్ గేట్ తదితర చారిత్రక కట్టడాలపై ఇజ్రాయెల్ జెండాలను, ఆ దేశ జెండాలోని నీలం, తెలుపు రంగులను ప్రదర్శించారు.' ఇజ్రాయెల్ పౌరులపై హమాస్ ఉగ్రవాదులు పాల్పడిన మారణహోమాన్ని చూసి యావత్ ప్రపంచం దిగ్భ్రాంతికి గురైంది. ఎన్నో కుటుంబాలను చిదిమేశారు. మహిళలు, చిన్నారులపై అకృత్యాలకు పాల్పడ్డారు. హమాస్ ఉగ్ర చర్యలను ఎవరూ సమర్థించరు. వాటిని విశ్వమంతా ఖండించాలి. ఇలాంటి అరాచక దాడుల నుంచి తమ పౌరులను కాపాడుకునేందుకు ఇజ్రాయెల్ చేపట్టే ప్రతి చర్యకు మేం అండగా ఉంటాం' అని ఈ దేశాలు సంయుక్తంగా ప్రకటించాయి.

### పాలస్తీనాకు సౌదీ మద్దతు.. ఇరాన్‌కు వార్నింగ్

ఇజ్రాయెల్- హమాస్ ఉద్రిక్తతల నేపథ్యంలో ఇరాన్‌కు అమెరికా హెచ్చరికలు జారీ చేసింది. మరోవైపు తాను అధ్యక్షుడిగా ఉంటే ఇలాంటి దాడి జరిగేది కాదని మాజీ అధ్యక్షుడు ట్రంప్ వ్యాఖ్యానించారు. హమాస్ మిలిటెంట్ల దాడికి ప్రతిగా గాజాపై ఇజ్రాయెల్‌సైన్యం విరుచుకుపడుతోంది. నగరాన్ని అన్నివైపులా దిగ్బంధం చేసిన ఇజ్రాయెల్ హమాస్ స్థావరాలపై దాడులను తీవ్రం చేసిన క్రమంలోనే పలు దేశాలు ఇజ్రాయిల్‌కు అండగా ఉంటామని ప్రకటించాయి. సౌదీ అరేబియా తన మద్దతు తెలిపింది. పాలస్తీనా అధ్యక్షుడు మహమూద్ అబ్బాస్‌తో సౌదీ యువరాజు ప్రస్తుత పరిస్థితిపై చర్చించారని సౌదీ జాతీయ మీడియా తెలిపింది.పాలస్తీనాకు



సౌదీ మీడియా తెలిపింది. ఇజ్రాయెల్ -హమాస్ మిలిటెంట్ల మధ్య ఉద్రిక్తల నేపథ్యంలో సౌదీ అరేబియా పాలస్తీనా ప్రజలకు తోడుగా ఉంటుంది. గౌరవప్రదమైన జీవితం కోసం చట్టబద్ధమైన హక్కుల కోసం, వారి ఆకాంక్షలను నెరవేర్చుకోడానికి జరిపే పోరాటంలో పాలస్తీనా ప్రజల పక్షాన నిలబతాం" అని సౌదీ యువరాజు పాలస్తీనా అధ్యక్షుడికి స్పష్టం చేసినట్లు సౌదీ జాతీయ మీడియా తెలిపింది. గత నెలలో మహమ్మద్ బిన్ సల్మాన్ మాట్లాడుతూ.. పాలస్తీనా అంశం సౌదీ అరేబియాకు ఎంతో ముఖ్యమని, ఆ సమస్యను పరిష్కరించాలని భావిస్తున్నట్లు తెలిపారు.

### చనిపోయినట్లు నటించినా.. గుర్తించి చంపేశారు!

జెరూసలేం, అక్టోబరు 10: ఇజ్రాయెల్ పౌరులపై హమాస్ ఉగ్రవాదులు పాల్పడిన దురాగతాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. గాజా



సరిహద్దులోని కిబ్బుజ్ రీమ్‌వద్ద జరిగిన నోవా మ్యూజిక్ ఫెస్టివల్‌పై హమాస్ మిలిటెంట్లు విరుచుకుపడి విచ్చలవిడిగా కాల్పులు జరిపిన విషయం విదితమే. ముష్కరులకు భయపడి చెట్లు, పొదల చాటున దాకున్క వారినీ వెతికి మరీ మిలిటెంట్లు కాల్చి చంపారు. ప్రాణాలు కాపాడుకునేందుకు ఓ మహిళ చనిపోయినట్లు నటించినా, ఆమె శ్వాసను గుర్తింరి మరీ ఉగ్రవాదులు ప్రాణం తీశారంటే హమాస్ నరమేధం ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు.

ఇజ్రాయెల్‌కు చెందిన ప్రముఖ టివి హోస్ట్ మాయన్ ఆడమ్ చెల్లెం మాపల్ ఆడమ్ గత శనివారం తన బాయ్‌ఫ్రెండ్‌తో కలిసి నోవా మ్యూజిక్ ఫెస్టివల్‌కు వెళ్లింది. కాసేపటికే ఆ ప్రాంతాన్ని హమాస్ ఉగ్రవాదులు చుట్టుముట్టడంతో వీరిద్దరూ పారిపోయేందుకు ప్రయత్నించారు. ఎక్కడికీ వెళ్లలేని పరిస్థితుల్లో ఓ ట్రక్కు కింద దాక్కుని చనిపోయినట్లు నటించారు. అయితే వీరిని ముష్కరులు గుర్తించారు. దగ్గరికొచ్చి చూసి శ్వాస ఉన్నట్లు గుర్తించి కాల్పులు జరిపారు. ఈ ఘటనలో మాపల్ ఆడమ్ ప్రాణాలు కోల్పోగా, ఆమె బాయ్‌ఫ్రెండ్ రోయ్ తీవ్రంగా గాయపడ్డాడు. చనిపోవడానికి ముందు మాపల్ అక్కడి పరిస్థితిని ట్రక్కు కింద నుంచి ఫోటో తీసి తన సోదరికి పంపించింది. ఆ ఫోటోను మాయన్ ఆడమ్ తన ఇన్‌స్టాలో పోస్ట్ చేస్తూ జరిగిన దారుణాన్ని వివరించార.' మాపల్ తీసిన చివరి ఫోటో ఇది. ప్రాణాలు కాపాడుకోవడం కోసం కొన్ని గంటల పాటు ఆమె కదలకుండా చనిపోయినట్లు నటించింది. కానీ ఉగ్రవాదులు ఆమెను అతి దారుణంగా చంపేశారు. తన బాయ్‌ఫ్రెండ్ తుపాకీ గాయాలతో ఆమె పక్కన పడిపోయాడు' అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. మాపల్ కొంతకాలం పాటు ఇజ్రాయెల్ మిలిటరీలో పనిచేశారు. ఈ మ్యూజిక్ పార్టీ వద్ద హమాస్ జరిపిన దాడిలో 260 మంది ప్రాణాలు కోల్పోయిన విషయం విదితమే. ఇజ్రాయెల్‌పై మెరుపుదాడికి దిగిన హమాస్ మిలిటెంట్లు దేశంలో మారణహోమం సృష్టించారు. ప్రతిగా ఇజ్రాయెల్ సైన్యం గాజాలోని హమాస్ స్థావరాలపై బాంబులతో విరుచుకుపడింది. ఇరువైపులా ప్రాణ నష్టం దాదాపు 1600లకు చేరింది.

### నేను అధ్యక్షునిగా ఉంటే, ఇజ్రాయెల్‌పై దాడి జరిగేది కాదు: డొనాల్డ్ ట్రంప్

ఇజ్రాయెల్-హమాస్ యుద్ధంపై అమెరికా అధ్యక్షుడు జో బైడెన్‌ను మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విమర్శించారు. ఇజ్రాయెల్‌పై హమాస్ ఉగ్రవాదుల దాడులకు బైడెన్ బాధ్యత వహించాలంటూ దుయ్యబట్టారు. తాను అధ్యక్షునిగా పనిచేసిన కాలంలో ఇలాంటి ఘటనలు జరగకుండా చూసుకున్నట్లు చెప్పారు. న్యూ హాంప్‌షైర్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ట్రంప్ ఈ మేరకు మాట్లాడారు. ' అమెరికాకు ఎందరో వస్తుంటారు..పోతుంటారు. ఆ డేటా మన దగ్గర ఉండదు. చాలా కేసుల్లో ఇలా మనదగ్గర ఉండి వెళ్లిన వారే వివిధ దేశాల్లో దాడులు చేస్తుంటారు. ఇజ్రాయెల్‌లోనూ ఇలాంటివారే దాడులకు పాల్పడుతున్నారు. బైడెన్ అమెరికాకు ఏమీ ప్రయోజనం చేకూర్చే పనులు చేయలేదు. నేను అధ్యక్షునిగా ఉంటే, ఇజ్రాయెల్‌పై దాడి జరిగి ఉండేది కాదు'అని ట్రంప్ అన్నారు. ఇజ్రాయెల్‌పై దాడులు చేస్తున్న హమాస్ దళాలు, పిల్లలను, మహిళలను దారుణంగా హింసిస్తున్నారని ట్రంప్ తెలిపారు. తాను ప్రధానిగా ఉన్న కాలంలో స్థిరమైన శాంతిని నెలకొల్పినట్లు వెల్లడించారు. పెద్దన్నగా మారణహోమాలకు అమెరికా అడ్డుకట్ట వేసేదని తెలిపారు.' హమాస్ దాడులు అవమానకరం. ఈ దాడులను ఎదుర్కొనేందుకు ఇజ్రాయెల్ ఎంతో పోరాడుతోంది. పాపం, అమెరికన్ పన్ను చెల్లింపుదారుల డాలర్లు ఈ దాడులకు నిధులు సమకూర్చాయి. బైడెన్ అడ్మినిస్ట్రేషన్ నుంచి వచ్చిన అనేక నివేదికలు కూడా ఇదే విషయాన్ని చెబుతున్నాయి. అమెరికా బలహీనమవుతుందని చెప్పడానికి ప్రస్తుత ఘటనలే నిదర్శనం' అని మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన ప్రకటనలో తెలిపారు. ఇజ్రాయెల్- హమాస్ యుద్ధంలో మృతుల సంఖ్య దాదాపు 1600కు చేరింది. హమాస్ మిలిటెంట్ల దాడిలో ఇజ్రాయెల్‌లో 700 మందికిపైగా బలయ్యారు. ఇజ్రాయెల్ సైన్యం ఎదురుదాడిలో గాజాలో 500 మందికిపైగా మరణించారు. ఇరువైపులా వేలాది మంది క్షతగాత్రులుగా మారారు. ఇజ్రాయెల్‌లో 130 మందికిపైగా పౌరులను బందీలుగా పట్టుకున్నామని, వారంతా తమ ఆధీనంలో ఉన్నారని హమాస్ ప్రకటించింది.

## శరద్‌పవార్ వర్గం పిటిషన్‌పై 13న సుప్రీంలో విచారణ

**న్యూఢిల్లీ, అక్టోబరు 10:** మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్, ఆయన మద్దతుదారులైన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేసేలా రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్‌ను ఆదేశించాలంటూ ఎన్సీపిలోని శరద్ పవార్ వర్గం దాఖలు చేసిన పిటిషన్ ఈ నెల 13న సుప్రీంకోర్టులో విచారణకు రానుంది. ఈ పిటిషన్ ప్రధానన్యాయమూర్తి జస్టిస్ డి.వై చంద్రచూడ్, జస్టిస్ జెబిపార్ధీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్ర ధర్మాసనం ముందుకు వచ్చింది. శివసేన ఎమ్మెల్యేలకు సంబంధించిన మరో పెండింగ్ పిటిషన్‌తో కలిపి విచారణ జరుపుతామని ధర్మాసనం స్పష్టం చేసింది. ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండేకు మద్దతిచ్చిన శివసేన ఎమ్మెల్యేల అనర్హత విషయమై నిర్ణీత వ్యవధిలోగా నిర్ణయం తీసుకోవాలని మహారాష్ట్ర స్పీకర్‌కు సెప్టెంబరు 18న సర్వోన్నత న్యాయస్థానం సూచించింది. అయితే ఇంతవరకు స్పీకర్ చర్యలుమీ తీసుకోలేదు. ఈ రెండు కేసుల్లో తాము ఏమి చేయాలన్నది శుక్రవారం నిర్ణయిస్తామని ధర్మాసనం పేర్కొంది. గుజరాత్ అల్లర్ల (2002) సమయంలో బిల్కిస్ బానోపై సామూహిక అత్యాచారం చేసి, ఆమెకుటుంబంలో ఏడుగురి సభ్యులను హతమార్చిన కేసులో 11 మంది దోషుల ముందస్తు విడుదలను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై విచారణను సుప్రీంకోర్టు బుధవారానికి వాయిదా వేసింది. ఈ మేరకు సోమవారం జస్టిస్ బి.వి.నాగరత్న, జస్టిస్ ఉజ్జల్ భూయాన్ ధర్మాసనం ఉత్తర్వులు జారీ చేసింది. ఆ రోజే తుది వాదనలు విని విచారణ ముగించే అవకాశం ఉంది. అల్లోపతి ఔషధాలపై వ్యాఖ్యలకు గాను దేశంలోని వివిధ ప్రాంతాల్లో తనపై నమోదైన కేసుల్లో చర్యలను నిలిపివేయాలని కోరుతూ యోగా గురువు రాందేవ్ బాబా వేసిన పిటిషన్‌పై కేంద్రం, బీహార్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల స్పందనను సుప్రీంకోర్టు కోరింది. ఈ మేరకు సోమవారం నోటీసులు జారీ చేసింది. నాలుగు వారాల్లో సమాధానమివ్వాలని జస్టిస్ ఎ.ఎస్.బోపన్న, జస్టిస్ ఎం.ఎం.సుందరేశ్‌లతో కూడిన ధర్మాసనం తెలిపింది. ఇండియన్ మెడికల్ అసోసియేషన్‌కు కూడా నోటీసు జారీ అయింది.



## జమ్మూలో ఇద్దరు లష్కరే ఉగ్రవాదులు హతం

**శ్రీనగర్, అక్టోబరు 10:** జమ్మూకశ్మీర్‌లోని షోపియాన్‌లో ఉగ్రవాదులు, భద్రతా బలగాలకు మధ్య జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు లష్కరే తోయిబా ఉగ్రవాదులు హతమయ్యారు. మంగళవారం తెల్లవారుజామున షోపియాన్‌లోని అల్షిపొరా ప్రాంతంలో స్థానిక పోలీసులతో కలిసి భద్రతా దళాలు గాలింపు చేపట్టాయి. ఈ క్రమంలో ఉగ్రవాదులు కాల్పులకు తెగబడడంతో ప్రతి దాడిగా జరిపిన కాల్పుల్లో ఇద్దరు టెర్రరిస్టులు చనిపోయారని జమ్మూకశ్మీర్ పోలీసులు ట్విట్టర్ వేదికగా ప్రకటించారు. మృతులను మోరిఫత్ మక్బూల్, జాజిమ్ ఫరూఖ్ అలియాస్ అబ్రార్‌గా గుర్తించారు. ఇరువురు లష్కరే తొయిబా ఉగ్ర సంస్థకు చెందిన వారని పోలీసులు వెల్లడించారు. అయితే కశ్మీరీ పండిట్ సంజయ్ శర్మ హత్యలో ఈ ఉగ్రవాదుల హస్తం ఉందని పోలీసులు తెలి పారు.

## కేజ్రీవాల్‌కు మరో షాక్.. ఆప్ ఎమ్మెల్యే ఇంట్లో ఇడి దాడులు

**న్యూఢిల్లీ, అక్టోబరు 10:** దేశంలో విడుదలైన వేళ ఆమ్ ఆద్మీ పార్టీ నేతలకు షాక్‌లు తగులుతున్నాయి. ఆప్ ఎమ్మెల్యేల అమానతుల్లా ఖాన్ ఇంట్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ)సోదాలపై ఆప్ నేతలు మండిపడుతున్నారు.వివరాల్లోకి వెళితే ఢిల్లీలో ఆప్ నేతల ఇళ్ళపైకేంద్ర దర్యాప్తు సంస్థల దాడులు కొనసాగుతునే ఉన్నాయి. ఆప్ ఎమ్మెల్యే అమానుతుల్లా ఖాన్ ఇంట్లో ఈడీ తనిఖీలు చేపట్టింది. అమానుల్లా ఢిల్లీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్‌గా ఉన్నసమయంలో జరిగిన అక్రమ నియామాకాలకు సంబంధించి సీబీఐ, ఏసీబీ నమోదు చేసిన కేసుల ఆధారంగా ఈడీ దర్యాప్తు చేస్తున్నది. ఆప్ ఎమ్మెల్యే మనీ లాండరింగ్‌కు పాల్పడ్డారనే కోణంలో విచారిస్తున్నది. తెల్లవారు జాము నుంచి ఢిల్లీలోని ఆయన నివాసంలో సోదాలు నిర్వహిస్తున్నది. ఈడీ సోదాలపై ఆప్



నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇటీవలే ఢిల్లీ లిక్కర్ స్కాం కేసు ఆప్ ఎంపీ సంజయ్ సింగ్‌ను ఈడీ అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే.తదనంతరం సంజయ్ సింగ్‌ను కోర్టులో ప్రవేశపెట్టగా.. ఢిల్లీలోని రెవెన్యూ కోర్టు ఆయనకు ఐదు రోజులు ఈడీ కస్టడీని విధించింది. దీంతో, లిక్కర్ స్కాం గురించి సంజయ్ సింగ్‌ను ఈడీ అధికారులు ప్రశ్నిస్తున్నారు. ఇక, ఆప్ నేతల ఇళ్లపై కేంద్ర దర్యాప్తు సంస్థలు సోదాలు చేపట్టిన నేపథ్యంలో కేజ్రీవాల్ సర్కార్‌కు వ్యతిరేకంగా బీజేపీ నేతలు నిరసనలు తెలుపుతున్నారు.కేజ్రీవాల్ వెంటనే సీఎం పదవికి రాజీనామా చేయాలని బీజేపీ కార్యకర్తలు డిమాండ్ చేస్తున్నారు.

## కొత్త తరాన్ని మరింత ప్రోత్సహిద్దాం

### భవిష్యత్‌లో నూతన స్టార్టప్‌ల ద్వారా సాంకేతిక విప్లవాలు

### ఆర్యభట్ట నుంచి చంద్రయాన్-3 దాకా ఇస్రో పరుగులు

**శ్రీహరికోట (తడ), అక్టోబర్ 10 ప్రభాతవార్త** ఆర్యభట్ట నుంచి చంద్రయాన్-3 ప్రయోగం దాకా భారత అంతరిక్ష పరిశోధన సంస్థ అంచలంచెలుగా అభివృద్ధి చెందిందని, భవిష్యత్ ప్రయోగాలు ఇంకెంతో ఉత్సాహంగా సరికొత్త సాంకేతిక వ్యవస్థలను ఆవిష్కరించనున్నాయని డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజి విశ్రాంత కార్యదర్శి డాక్టర్ టి.రామస్వామి పేర్కొన్నారు. శాస్త్ర సాంకేతిక రంగాలతో పాటు విద్యా రంగంలోనూ ఎన్నో మార్పులు తీసుకొచ్చిన పద్మభూషణ్ అవార్డు గ్రహీత రామస్వామి మంగళవారం సాయంత్రం షార్‌లోని ఎంఆర్ కురుప్పు ఆడిటోరియంలో జరిగిన ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలు-2023 ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన ప్రపంచానికి అంతరిక్ష రంగంలో ఒక విశ్వగురులా ఇస్రో అభివృద్ధి సాధిస్తోందని, దీన్ని ఇంకా నిలబెట్టుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నూతన స్టార్టప్‌ల ద్వారా అంతరిక్ష రంగంతో పాటు వివిధ రంగాల అభివృద్ధి ఎంతో దూరంలో లేదన్నారు. భారత్ ఇప్పటిదాకా సాధించిన వివిధ రంగాల అభివృద్ధి గురించి ఆయన వివరణాత్మకంగా చెప్పారు. అందుకు కారకులైన, ప్రపంచానికి ఆదర్శనీయులైన మేధావుల గురించి కూడా రామస్వామి పేర్కొన్నారు. షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్ తన ప్రసంగంలో ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలను మూడు రాష్ట్రాల్లో విజయవంతంగా నిర్వహించిన వివిధ కమిటీల నిర్వాహకులను అభినందించారు. షార్‌తో పాటు వివిధ ప్రాంతాల్లో ఇస్రోపై నిర్వహించిన వివిధ అంశాల పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశామని చెప్పారు. శ్రీహరికోటలో ప్రతిభావంతులైన విద్యార్థులకు కూడా ఈ సందర్భంగా సర్టిఫికెట్లు ప్రదానం చేశారు.



**ఆకట్టుకున్న సౌండింగ్ రాకెట్ ప్రయోగం:** అంతరిక్ష వారోత్సవాల ముగింపురోజు శ్రీహరికోటలోని సౌండింగ్ రాకెట్ కాంప్లెక్స్ నుంచి ఆర్‌హెచ్ 200 మినీ రాకెట్‌ను ప్రయోగించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బడిపిల్లలు ఈ ప్రయోగాన్ని ఆసక్తిగా తిలకించి కేరింతలు కొట్టారు. షార్ ఆధ్వర్యంలో గత వారంరోజులుగా జరిగిన అంతరిక్ష వారోత్సవాలు మంగళవారంతో ముగిశాయి. వివిధ ప్రాంతాల్లో ఇస్రో ప్రదర్శనలు తిలకించిన వారి వివరాలను షార్ యాజమాన్యం ప్రకటించింది. మొత్తం ఒక లక్షా 50వేల 512 మంది తమ రాకెట్ నమూనాలు, ఉపగ్రహ నమూనాలను తిలకించినట్లు పేర్కొన్నారు. ఏపీలోని రాజమండ్రిలో 29 వేల 300 మంది, కర్నూలులో 20వేల 743 మంది, వైజాగ్‌లో 22వేల 700 మంది, తమిళ నాడులోని తిరుచ్చిలో 10వేల 902 మంది, కోయంబత్తూరులో 15 వేల మంది, విల్లుపురంలో 24వేల 864 మంది, ఒరిస్సాలోని పూరీలో 15వేల 300 మంది, శ్రీహరికోటతో పాటు తిరుపతిలో 11వేల 700 మంది తమ ప్రదర్శనలు ఈ సారి ఆసక్తిగా తిలకించినట్లు చెప్పారు. మొత్తం 35 వేల 453 మంది విద్యార్థులు ఈ కేంద్రాలలో వివిధ పోటీలలో పాల్గొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ డైరెక్టర్ ఎ.సయ్యద్ హమీద్, షార్ కంట్రోలర్ ఎం.శ్రీనివాసులురెడ్డి, ప్రపంచ అంతరిక్ష వారోత్సవాల కమిటీ ఛైర్మన్, డిప్యూటీ డైరెక్టర్ ఆర్.సెంథిల్‌కుమార్, స్థానిక కార్యక్రమాల సబ్ కమిటీ ఛైర్మన్ ఎస్.శంభుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## డికె శివకుమార్ శాశ్వతంగా తీహార్ జైలుకే! హెచ్ డి సంచలన వ్యాఖ్యలు

**బెంగళూరు, అక్టోబరు 10:** కర్ణాటక డిసిఎం డికె శివకుమార్ తీహార్ జైలుకు వెళ్లి వచ్చారని, ఆయన శాశ్వతంగా తీహార్‌కు తిరిగి వెళ్లినా ఆశ్చర్యపోనక్కర్లేదని కర్ణాటక మాజీ ముఖ్య మంత్రి హెచ్‌డి కుమార స్వామి సంచలన వ్యాఖ్యలు చేశారు. కుమార స్వామి వ్యాఖ్యలను ఉప ముఖ్య మంత్రి డికె శివకుమార్ తప్పుబట్టారు. బెంగళూరులో మీడియాతో మాట్లాడిన డికె శివకుమార్ కుమారన్న (కుమారస్వామి) గతంలో ఏం చేశారో, భవిష్యత్తులో ఏం చేయబోతున్నారో ఆయన మాటలతోనే చెప్పారని డిసిఎం డికె శివకుమార్ వ్యంగంగా అన్నారు. కుమారస్వామి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నా మీద, నా సోదరి, సోదరుడిపైనా, నా భార్యపైనా కేసులు పెట్టారని డికె శివకుమార్ గుర్తుచేశారు. తర్వాత ఇప్పుడు కుమారస్వామి ఏం చేయాలో



చెప్పాడు. ఇక ఈ విషయం గురించి తర్వాత మాట్లాడు కుందాం అన్నారు. కాంగ్రెస్, జెడిఎస్‌ల సంకీర్ణ ప్రభుత్వం పతనానికి డికె శివకుమార్ కారణ మని కుమార స్వామి చేసిన ఆరోపణలపై డికె శివకుమార్ మండిపడ్డారు. కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలో కుప్పకూలిపోతుందని చెప్పిన కుమారస్వామి వ్యాఖ్య లపైన డికె శివకుమార్ స్పందించారు. కుమారస్వామి చాలా పెద్ద వ్యక్తి. ఆయన జాతకాలు బాగా చెబుతారని, మా ప్రభుత్వం ఎలా కూలి పోతుంది అని ఆయన ఎలా చెప్పారు అని పూర్తి సమా చారం తెలుసుకుని మాట్లాడుతానని కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్ అన్నారు. బెంగళూరు నగరంలో 5వేల చదరపు అడుగుల భవనం ఉన్న యజ మానులు బిబిఎంపికి 2వేల చదరపు అడుగుల కట్టడం ఉన్న ట్లు తప్పుడు లెక్కలు చూపించి ఆస్తి పన్ను ఎగవేస్తున్నారని, అలాంటి అక్రమాలు అరికట్టి అన్ని సక్రమంగా ఉండేటట్లు చూస్తామని డికె శివకుమార్ అన్నారు. అక్రమ కట్టడాలతో పాటు కరెంట్ బిల్లులు కూడా ఇలాగే ఉన్నాయని, వాటి సమాచారం సేకరించాలని సంబంధిత అధికారులకు ఆదే శాలు జారీచేశామని డికె శివకుమార్ వివరించారు.

## ఆంగ్ల భాష విశ్వవ్యాప్త ఉపాధికి మార్గం: కేరళ యూనివర్సిటీ ప్రొఫెసర్ శ్యామలా శశిధరన్

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,అక్టోబరు10, ప్రభాతవార్త: ఆంగ్ల భాషపై పట్టు సాధిస్తే విశ్వవ్యాప్తంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పుష్కలంగా ఉంటాయని యూనివర్సిటీ ఆఫ్ కేరళ ఇంగ్లీష్ విభాగం సీనియర్ ప్రొఫెసర్ శ్యామలా శశిధరన్ అన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని బాలమోహన్ దాస్ సెమినార్ హాల్‌లో మంగళ వారంరో నేటి ఆధునిక ఆంగ్ల భాష ప్రధాన్యత - ప్రపంచ ఔచిత్యం' అనే అంశంపై ఉపన్యాస కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కీలకో పన్యాసకులుగా పాల్గొన్న ప్రొఫెసర్ శ్యామలా శశిధరన్ మాట్లాడుతూ నేడు ప్రపంచంలో ఏ దేశానికి వెళ్ళినా ఆంగ్లభాషకు ఉన్న ప్రధాన్యత కనిపిస్తుందన్నారు. సాధారణ ప్రజలతోపాటు, పేద కుటుంబాలలో కూడా ఆంగ్ల భాషపై ఆసక్తి పెరిగిందని పేర్కొన్నారు. మనదేశంలోని నాగాలాండ్ రాష్ట్రం ఆంగ్లభాషను మొదటి భాషగా అమలుచేస్తుం దన్నారు. ఆంగ్ల భాషతో ప్రతి ఒక్కరి జీవితంలో మార్పులు వస్తాయ న్నారు. నేటితోపోలిస్తే అవి చాలా వరకు మెరుగ్గా ఉంటాయన్నారు. ఎందుకంటే ప్రతి అంశంలో ఆంగ్ల భాషకు ప్రాధాన్యత పెరుగుతుందని వివరించారు. ఉదాహరణకు ప్రతి ఆన్‌లైన్ ప్లాట్‌ఫాం ఆంగ్ల భాషతో ముడిపడి ఉందన్నారు. ట్రేడ్ అండ్ కామర్స్, సోషల్‌మీడియా ఇలా నేడు ప్రతీఒక్కరు ఉపయోగించే భాషగా ఆంగ్లభాష అవతరించిం దన్నారు. ఇదిలా ఉంటే మాతృభాషను కాదని ఆంగ్లభాషకు ప్రాధాన్యత ఇస్తుండటంపై చేస్తున్న విమర్శలపై స్పందించారు. మాతృ భాషకు




ప్రొఫెసర్ శ్యామలా శశిధర్‌ని సన్మానిస్తున్న విసి ప్రొఫెసర్ పి.రాజశేఖర్

ఎటువంటి దోకా ఉండదని ఎందుకంటే పుట్టినప్పటి నుంచి ఊహ వచ్చేంత వరకు మాతృభాష జీవితంతో ముడిపడి ఉంటుందన్నారు.



మంగళవారం బిసిభవన్‌లో జరిగిన సమావేశంలో ప్రసంగిస్తున్న జాజుల శ్రీనివాస్‌గౌడ్

## బిసిలకు జనాభా దామాషా ప్రకారం టిక్కెట్లు ఇవ్వాలి: జాజుల

### దసరా తరువాత బిఇసిల ఓటు బీసీలకే అనే నినాదంతో

### రాష్ట్ర వ్యాప్తంగా అలయ్ బలయ్ సమావేశాలు

**హైదరాబాద్ (ధర్నాచౌక్), అక్టోబర్ 10, ప్రభాతవార్త:** అన్ని రాజకీయ పార్టీలు బీసీల జనాభా దామాషా ప్రకారం అసెంబ్లీ టిక్కెట్లు ఇవ్వాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. మంగళవారం దోమలగూడలోని బీసీ భవన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీలకు టిక్కెట్లు ఇవ్వకుండా మోసం చేసే పార్టీలు బీసీల ఓట్లు అడిగే నైతిక హక్కును కోల్పోతారని హెచ్చరించారు. బీఆర్ఎస్ పార్టీలాగా కాంగ్రెస్, బీజేపీ పార్టీలు కూడా బీసీలకు టిక్కెట్లు ఇవ్వకుండా మోసం చేస్తే ఊరుకోబోమని, బీసీలకు జనాభా దామాషా ప్రకారం ఎవరు టిక్కెట్లు ఇస్తే వారే వచ్చే ఎన్నికలలో అధికారం చేపడతారని స్పష్టం చేశారు. బీసీల ఓటు బీసీలకే అనే నినాదంతో దసరా తరువాత రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ ఎస్టీ నియోజకవర్గాలు మినహా మిగతా అన్ని నియోజకవర్గాలలో బీసీల అలయ్ బలయ్ సమావేశాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో బీసీ కుల సంఘాల ఐక్యవేదిక ఛైర్మన్ కుందారం గణేష్‌చారి, బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు తాటికొండ విక్రమ్‌గౌడ్, బీసీ సంఘాల నేతలు శ్యాం కురుమ, గూడూరి భాస్కర్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు మాదేశి రాజేందర్, మహిళా నాయకురాలు మాధవి, ఈడిగ శ్రీనివాస్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ టిక్కెట్ల కేటాయింపులలో యువమోర్చాకు ప్రాధాన్యత ఇవ్వాలి

### రాష్ట్ర కార్యాలయంలో బిజెవైఎం నేతల భేటీ

**హైదరాబాద్, అక్టోబరు 10 ప్రభాతవార్త:** అసెంబ్లీ టికెట్ల కేటాయింపులలో యువమోర్చాకు ప్రాధాన్యత ఇవ్వాలని బిజెవైఎం నేతలు కోరుతున్నారు. వచ్చే ఎన్నికలలో సరైన ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతున్నారు. మంగళవారం బిజెపి కార్యాలయంలో బిజెవైఎం నేతలు భేటి అయ్యారు. ఈనెల 12వ తేదీన తెలంగాణ కు బిజెపివైఎం జాతీయ అధ్యక్షుడు తేజస్వీ సూర్య రానున్నారు. తేజస్వీ సూర్య తెలంగాణ పర్యటక నేపథ్యంలో సన్నాహక సమావేశం నిర్వహించే అవకాశాలు ఉన్నాయి. ఈ సమావేశంలో టికెట్ల కేటాయింపులో యువమోర్చాకు ప్రాధాన్యత ఇవ్వాలని తేజస్వీ సూర్యను కోరాలని నిర్ణయం తీసుకున్నారు. యువమోర్చాకు కనీసం పది టికెట్లు ఇవ్వాలని నేతలు కోరుతున్నారు. నిరుద్యోగుల పక్షాన పోరాడామని, పోలీసులు ఎన్నో కేసులు తమపై పెట్టారని, తమకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతున్నారు. కాగా యువమోర్చా అధ్యక్షులు భానుప్రకాష్ మల్కాజిరిగి నుంచి, వైఎస్ ప్రసిడెంట్ శ్రీధర్ రాజేంద్రనగర్‌నగర్, మోహన్‌నాయక్ వైరా, పవన్-మేడ్చేల్, వెంకటకృష్ణ-బెల్లంపల్లి, సురేష్-జనగాం నుంచి టికెట్‌లు ఆశిస్తున్నారు.



మంగళవారం బషీర్‌బాగ్‌లో మీడియా సమావేశంలో మాట్లాడుతున్న అంథుడైన చెట్టి వెంకటరమణ. చిత్రంలో హేమలత

## భూ కబ్జాలకు పాల్పడుతున్న మంత్రి కమలాకర్‌పై చర్యలు తీసుకోవాలి

### హైదరాబాద్‌లో తలదాచుకుంటున్న భార్యభర్తలు సిఎంకు ఫిర్యాదు

**హైదరాబాద్ (సైఫాబాద్), అక్టోబరు 10 ప్రభాతవార్త:** కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో రోజు, రోజకు భూకబ్జాలు పెరుగుతున్నాయని దీనికి కారణమైన రాష్ట్ర మంత్రి గంగుల కమలాకర్‌పై తక్షణమే చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్, హోంశాఖ మంత్రి, రాష్ట్ర డిజిపికి బాధితులు భార్యభర్తలు విజ్ఞప్తి చేశారు. మంగళవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాధితులైన భార్యభర్తలు చెట్టి వెంకటరమణ, చెట్టి హేమలత మాట్లాడుతూ కరీంనగర్‌జిల్లా కొత్తపల్లి మండలం, మల్కాపూర్ గ్రామ పంచాయితీలోని లక్ష్మిపూర్ గ్రామంలో సర్వే నెంబరు 30లో గల ఒక ఎకరం 5 గుంటల భూమిని 2007లో ఖరీదు చేసి ఆధీనంలోకి తీసుకున్నామని తెలిపారు. కాగా ఇందులో పది గుంటల భూమిని కుటుంబ అవసరాల నిమిత్తం విక్రయించుకోవడం జరిగిందని, మిగిలిన 35 గుంటల భూమిపై మంత్రి గంగుల కమలాకర్ కన్నుపడిందని వారు ఆరోపించారు. ఈ భూమిలోకి మంత్రి అనుచరులు మహిపాల్, కర్ర రవీందర్‌రెడ్డి తదితరులు ప్రవేశించి కబ్జా చేయడానికి ప్రయత్నించారని, సిసి కెమెరాలు ఏర్పాటు చేసి ఎవరు రాకుండా కట్టడాలను ప్రారంభించారని, అంతేకాకుండా తమ కుటుంబ సభ్యులను బెదిరించి భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, 4 నుంచి 5 కోట్ల రూపాయల వరకు విలువైన ఈ భూమికి 30 లక్షల రూపాయలు వెలకట్టి తీసుకుని వెళ్లిపోవాలని బెదిరించారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో తాము హైదరాబాద్‌లో తలదాచుకుంటున్నామని వారు తెలిపారు. పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. షుగర్ వ్యాధి వల్ల తన భర్తకు కళ్లు కనిపించడం లేదని, ఈ విషయంలో సిఎం, సంబంధిత ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని న్యాయం చేయాలని హేమలత విజ్ఞప్తి చేశారు.

## నేడు సమ్మక్క-సారలమ్మలకు ప్రత్యేక పూజలు నిర్వహించనున్న కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 10 ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు ప్రతిష్టాత్మక కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం మంజూరు చేసి, దానికి సమ్మక్క-సారల్మ కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం నామకరణం చేసిన సందర్భంగా బిజెపి తెలంగాణ ఆధ్వర్యంలో ఛలో మేడారం కార్యక్రమాన్ని చేపడుతుంది. ఈ సందర్భంగా సమ్మక్క-సారలమ్మకు ప్రత్యేక పూజలు, అనంతరం ప్రధానమంత్రి నరేంద్రమోడి దన్యవాదాలు తెలపడంతో పాటు ఇతర కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. బుధవారం ఉదయం కేంద్ర మంత్రి, రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డితోపాటు పలువురు నేతలు పాల్గొంటున్నారని నేతలు తెలిపారు. ఉదయం 11.00గంటలకు సమక్క-సారలమ్మకు ప్రత్యేక పూజలు, మొక్కలు తీర్చుకోవడం, మధ్యాహ్నం 01.30 గంటలకు మోడికి ధన్యవాదాలు తెలపడం ఉంటుందన్నారు.

## 13న హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం స్నాతకోత్సవం

### పాల్గొననున్న గవర్నర్ తమిళిసై సౌందరరాజన్

**హైదరాబాద్, అక్టోబరు 10, ప్రభాతవార్త:** హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం 23వ స్నాతకోత్సవం ఈ నెల 13న జరగనుంది. గచ్చిబౌలిలోని బ్రహ్మకుమారీస్ ఆడిటోరియంలో ఉదయం 10.45 గంటలకు నిర్వహించనున్నట్టు యూనివర్సిటీ అధికారులు తెలిపారు. స్నాతకోత్సవానికి యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్(యూజీసీ) ఛైర్మన్ ప్రొఫెసర్ ఎం జగదీష్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొననున్నారు. గెస్ట్ ఆఫ్ హానర్‌గా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ పాల్గొంటారు.

# కుల సమీకరణలపై రాజకీయ పార్టీల ఫోకస్

**కుల సంఘాల నేతలను ప్రసన్నం చేసుకునే పనిలో అభ్యర్థులు**

**సామాజికవర్గాల వారీగా తాయిలాలు ప్రకటిస్తూ ఆకట్టుకునే యత్నం**

**హైదరాబాద్, అక్టోబర్ 10, ప్రభాతవార్త :** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో రాష్ట్రంలో రాజ కీయ వాతావరణం వేడెక్కింది. ప్రధాన పార్టీలన్నీ రాజకీయ రణ క్షేత్రంలో యుద్ధానికి సిద్ధమవు తు న్నాయి. ఎన్నికలకు ఇంకా రెండు నెలల సమయం ఉన్నప్పటికీ ఇప్పటికే ఆయా కులసంఘాల నేతలను ఆకట్టుకునే ప్రయత్నాల్లో అభ్యర్థులు ఉన్నారు. వచ్చే ఎన్నికల్లో తమను గెలిపిస్తే ఆయా సామాజిక వర్గాలకు పక్కా భవనాలు నిర్మించి ఇస్తామనీ, లేదా వారు అడిగిన మరేదైనా ప్రయో జనం కల్పిస్తామని హామీలు ఇస్తున్నారు. తమ నియోజకవర్గంలో ఏ సామా జిక వర్గానికి చెందిన ఓటర్లు ఎక్కువ సంఖ్యలో ఉన్నారు అనే వివరాలను సేకరించి ఒకేసారి గంపగుత్తగా ఓట్లన్నీ తమ వైపు తిప్పుకునేందుకు శాయ శక్తులా ప్రయత్నాలు సాగిస్తున్నారు. ఆయా కులాలకు చెందిన వారికి వృ త్తుల వారీగా జీవనోపాధికి పనిముట్లు కొనిస్తామనీ, లేదా ప్రభుత్వ పరంగా ఆర్థిక సహకారం అందిస్తామనీ, పలు పథకాలలో రాయితీలు, సబ్సిడీలు ఇప్పిస్తామని హామీలు ఇస్తున్నాయి. ఇక ఒకవేళ తమ సామాజికవర్గానికి చెందిన ఓటర్లు ఎక్కువగా ఉన్న నేతకు సదరు పార్టీ టికెట్ దక్కినట్లయితే, ఇతరఅంశాలతో పాటు కుల బలమే ప్రధాన ఆయుధంగా ముందుకు సాగుతున్నారు. ఇదే అదనుగా రాష్ట్రంలోని కుల సంఘాలన్నీ సామాజిక వర్గాల వారీగా భారీ బహిరంగ సభలు నిర్వహిస్తున్నాయి. అభ్యర్థిని గెలిపిస్తే తమ సామాజిక వర్గానికి ఏం చేస్తారని ప్రశ్నిస్తున్నాయి. ఇంకా కొన్ని కుల సంఘాలు మరో అడుగు ముందుకేసి ఏకంగా ఆయా నియోజకవర్గాలలో తమ సామాజిక వర్గం ఓటర్ల సంఖ్యను బట్టి టికెట్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాయి. ఓట్లు మావి సీట్లు మీవా అంటూ నినదిస్తున్నాయి. తమ సామాజిక వర్గానికి చెందిన నేతకు టికెట్లు ఇవ్వని పార్టీల అభ్యర్థులను ఓడగొడతామని శపథం చేస్తున్నాయి. దీంతో ఆయా సామాజిక వర్గాల ఓటర్లను ప్రసన్నం చేసుకోవడానికి ప్రధాన పార్టీలకు వారి డిమాండ్లను ఒప్పుకోక తప్పడం లేదు. త్వరలో ప్రకటించే అభ్యర్థుల జాబితాలో తప్పనిసరిగా ఆయా సామాజిక వర్గాలకు సరైన ప్రాతినిధ్యం కల్పిస్తామని హామీ ఇస్తున్నాయి. రాజకీయ సమీకరణాల నేపథ్యంలో టికెట్లు ఇవ్వడం సాధ్యం కాని పక్షంలో తమ పార్టీ అధికారంలోకి రాగానే ఆయా సంఘాలకు నామినేటెడ్ పదవులు ఇస్తామని బుజ్జగిస్తున్నాయి.

## గ్రూప్-1 పరీక్ష నిర్వహణపై టీఎస్‌పీఎస్‌సీ మల్లగుల్లాలు!

### తిరిగి నిర్వహించే తేదీపై లేని స్పష్టత

### సుప్రీంకు వెళ్లే యోచనలో కమిషన్

**హైదరాబాద్, అక్టోబరు 10, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షను రద్దు చేస్తూ హైకోర్టు డివిజన్ బెంచ్ తీర్పు ఇచ్చిన నేపథ్యంలో తిరిగి పరీక్షను ఎప్పుడు నిర్వహించాలనే దానిపై తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్‌సీ) స్పష్టత ఇవ్వలేదు. అయితే హైకోర్టు డివిజన్ బెంచ్ తీర్పుపై టీఎస్‌పీఎస్‌సీ సుప్రీంకోర్టును ఆశ్రయించాలని భావిస్తున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే ఒకసారి పరీక్షను రద్దు చేసి తిరిగి రెండోసారి నిర్వహించిన నేపథ్యంలో మరోసారి పరీక్షను నిర్వహించడం అంటే మెయిన్స్‌కు సిద్ధమయ్యే అభ్యర్థులకు ఇబ్బందికరంగా ఉంటుందని.. అలాగే తిరిగి పరీక్షను నిర్వహించాలంటే శ్రమతో కూడుకున్నది.. ఖర్చు కూడా అవుతుందని ఈ నేపథ్యంలో కమిషన్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేయాలనే ఆలోచనలో ఉన్నట్టు తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన పిటిషన్‌ను దాఖలు చేయడానికి ఇప్పటికే కమిషన్ సభ్యులు ప్రాథమికంగా నిర్ణయించినట్టు తెలుస్తోంది. త్వరలోనే ఇందుకు సంబంధించిన పిటిషన్‌ను సుప్రీంకోర్టులో దాఖలు చేసే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. ఒకవేళ సుప్రీంకోర్టు కూడా పరీక్షను తిరిగి నిర్వహించాలని తీర్పును ఇస్తే వచ్చే ఏడాది(2024) ఫిబ్రవరిలో నిర్వహించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లోని 503 గ్రూప్-1 పోస్టుల భర్తీ కోసం 2022 ఏప్రిల్‌లో టీఎస్‌పీఎస్‌సీ నోటిఫికేషన్‌ను విడుదల చేసిన సంగతి తెలిసిందే. గ్రూప్-1 పరీక్ష కోసం సుమారు 3 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. వారికి గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షను 2022 అక్టోబర్ 16న నిర్వహించారు. ఈ పరీక్షకు 2.82 లక్షల మంది పరీక్ష రాశారు. వారిలో 25,050 మందిని మెయిన్స్ పరీక్షలకు అర్హులుగా ప్రకటించారు. అనంతరం ఈ ఏడాది ఫిబ్రవరిలో టీఎస్‌పీఎస్‌సీ నిర్వహించిన పరీక్షలకు సంబంధించిన ప్రశ్నాపత్రాలు లీక్‌కావడంతో గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షను రద్దు చేస్తున్నట్టు మార్చి 15న టీఎస్‌పీఎస్‌సీ ప్రకటించింది. అనంతరం జూన్ 11న రెండోసారి గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షను నిర్వహించింది. ఈ సారి జరిగిన పరీక్షకు 2.36 లక్షల మంది అభ్యర్థులు హాజరయ్యారు. అయితే ఈ పరీక్షలో అభ్యర్థుల హాల్ టికెట్ నంబర్ లేకుండా ఉన్న ఓఎంఆర్ షీట్స్‌ను అనుమతించారని.. అలాగే బయోమెట్రిక్‌ను అమలు చేయలేదని కొందరు అభ్యర్థులు కోర్టును ఆశ్రయించారు. దీంతో గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షను రద్దు చేసి తిరిగి నిర్వహించాలని సింగిలన జడ్జి తీర్పునిచ్చారు. సింగిల్ జడ్జి తీర్పును సవాలు చేస్తూ టీఎస్‌పీఎస్‌సీ హైకోర్టు డివిజన్ బెంచ్‌లో పిటిషన్ దాఖలు చేసింది. హైకోర్టు డివిజన్ బెంచ్ కూడా గ్రూప్-1ప్రిలిమ్స్ పరీక్షనురద్దు చేసి తిరిగి నిర్వహించాలని తీర్పునిచ్చింది. ఈ నేపథ్యంలో టీఎస్‌పీఎస్‌సీ సుప్రీంకోర్టును ఆశ్రయించాలని నిర్ణయించి అందుకు తగ్గప్రయత్నాలు చేస్తున్నట్టు తెలుస్తోంది.

### సహకార సంఘంలో రూ.30 లక్షలు గోల్‌మాల్

## రుణాలు కట్టినా బకాయిలున్నట్లు రైతులకు నోటీసులు

**హైదరాబాద్, అక్టోబరు 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని పలు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు అవినీతి, అక్రమాలకు చిరునామాగా మారాయి. రైతుల పేర్లతో పంట రుణాలు తీసుకుని స్వాహా చేస్తున్న సంఘటనలు తరచూ జరుగుతున్నాయి. ఈ విధంగాన రాష్ట్రంలోని నిజామాబాద్ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో దాదాపు 30 లక్షల రూపాయల మేర పంటల రుణాలకు సంబంధించిన సొమ్ము గోల్‌మాల్ జరిగినట్లు వెలుగుచూశాయి. రుణాలు చెల్లించినా, బకాయిలు కట్టాలని రైతులకు నోటీసులు రావడంతో అసలు విషయం బయటపడింది. దాదాపు 30 మంది రైతులు కోటగల్లీలోని సహకార సంఘం కార్యాలయానికి వచ్చి అక్కడి ఉద్యోగులను నిలదీశారు. తాము తీసుకున్న పంట రుణాలను 2022లోనే చెల్లించామని స్పష్టం చేశారు. రుణా చెల్లించిన నేపథ్యంలో అప్పటి సహకార సంఘం కార్యదర్శి, క్యాషియర్ ఇచ్చిన రశీదులు, నో డ్యూస్ సర్టిఫికెట్లను సంఘం చైర్మన్, వైస్ చైర్మన్లకు చూపించారు. రుణాలు పూర్తిగా చెల్లించినా, బకాయిలు కట్టాలని నోటీసులు పంపించడం ఏమిటని ప్రశ్నించారు. తమకు ప్రభుత్వం అమలు చేసిన పంట రుణాల మాఫీ కూడా వర్తించ లేదని తెలిపారు. దీంతో చైర్మన్, వైస్ చైర్మన్లు సహకార సంఘం రికార్డులను పరిశీలించగా, పంట రుణాలకు సంబంధించి వాయిదా మీరిన బకాయిలు ఇప్పటికీ ఉన్నట్లు గుర్తించారు. కాగా అవినీతి ఆరోపణలపై సహకార సంఘం కార్యదర్శి గత ఏడాది సస్పెండ్ అయ్యారు. ఈ రుణాలు కూడా అప్పటి సహకార సంఘం కార్యదర్శి ఆధ్వర్యంలోనే గోల్‌మాల్ జరిగిందని, దీనిపై అధికారుల దృష్టికి తీసుకెళ్లతామని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ రైతులకు హామీ ఇచ్చారు.

## రాష్ట్రంలో కాంగ్రెస్‌తో ఇంకా సీట్లపై అవగాహన కుదరలేదు

### ఎన్నికలకు 6 నెలల ముందు ఎలాంటి హామీలను అమలు చేయకుండా చూడాలి: సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ





మంగళవారం హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతున్న నారాయణ

**హైదరాబాద్, అక్టోబరు 10, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీతో రాజకీయ అవగాహన కుదిరిందని, ఇంకా సీట్ల అవగాహన కుదరలేదని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ తెలిపారు. ఊహాగానాలు నమ్మవద్దని, చర్చలు ఆశాజనకంగా ఉన్నాయని అవి పరిష్కారం అవుతాయని విశ్వసిస్తున్నట్టు నారాయణ తెలిపారు. హైదరాబాద్‌లోని సీపీఐ రాష్ట్ర కార్యాలయం మగ్ధూమ్ భవన్‌లో ఆయన తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివ రావు, జాతీయ కార్యదర్శి అజీజ్ పాషా, కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి, రాష్ట్రకార్యదర్శివర్గ సభ్యులు పల్లావెంకట్‌రెడ్డి, ఈటీ నరసింహాలతో కలిసి మంగళవారం మీడియాతో మాట్లాడారు. సీపీఐ, సీపీఎ పార్టీలు చెరి 5 సీట్లు కావాలని కాంగ్రెస్‌ను కోరుతూ జాబితాను ఇచ్చాయని.. దీనిపై జాతీయ నాయకత్వాలు మాట్లాడుతున్నాయని నారాయణ తెలిపారు. ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేతో కూడా సీపీఐ ప్రధాన కార్యదర్శి డి రాజా, అజీజ్ పాషా, తాను కలిసి మాట్లాడామన్నారు. ఇక్కడ కూడా సీపీఐ, సీపీఎంలతో కాంగ్రెస్ విడివిడిగా చర్చలు జరుపుతోందని నారాయణ వెల్లడించారు. ఉభయ కమ్యూనిస్టు పార్టీలు ప్రతిపాదించిన స్థానాలలో పరస్పరం వివాదం లేవని, ఇద్దరిని కలిపి చర్చలు జరిపితే బాగుండేదని అభిప్రాయపడ్డారని అన్నారు. జాతీయస్థాయిలో ఇండియా కూటమిలో కాంగ్రెస్, వామపక్షాలు కలిసి ఉన్నాయని, రాష్ట్రాలలో కొన్ని చోట్ల కలిసి కొన్నిచోట్ల విభేదించుకుంటున్నామని తెలిపారు. కేరళ, పశ్చిమబెంగాల్ ఇండియా కూటమి భాగస్వాముల ఆయా రాష్ట్రాలలో జరిగే ఎన్నికల్లో వేర్వేరుగా పోటీ చేసినా దేశస్థాయిలో మాత్రం బీజేపీకి వ్యతిరేకంగా ఒక్కటిగా ఉన్నాయని స్పష్టం చేశారు. 5 రాష్ట్రాల ఎన్నికల్లో భాగంగా ఛత్తీస్‌ఘడ్‌లో సీపీఐ బస్తర్ ప్రాంతంలో 7 స్థానాలు, ఇతర ప్రాంతాల్లో 7 స్థానాలు కలిపి 14 చోట్ల పోటీ చేస్తున్నదని సీపీఎం, సీపీఐ కలిసి 40 నుంచి 45 స్థానాల్లో పోటీ చేస్తున్నాయని తెలిపారు. మధ్యప్రదేశ్‌లో కూడా సీపీఐ 15 స్థానాల్లో, సీపీఎం 14 స్థానాల్లో ఉమ్మడిగా పోటీ చేస్తున్నాయని నారాయణ తెలిపారు. రాజస్థాన్‌లో సీపీఐ 14, సీపీఎం 15 స్థానాల్లో పోటీ చేస్తున్నాయని తెలిపారు. అక్కడ కాంగ్రెస్‌తో అవగాహన లేదని, తెలంగాణలో మాత్రం రాజకీయ అవగాహన ఉన్నదని నారాయణ వెల్లడించారు. ఎన్నికల షెడ్యూల్ వెలువడేందుకు 6 నెలల ముందు నుండే ఎలాంటి ఎన్నికల హామీలు, వరాలు, పథకాలు ప్రకటించకుండా అధికారుల బదలీలు చేయకుండా నిరోధించాలని కేంద్ర ఎన్నికల కమిషన్ సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ సూచించారు. ఈ మేరకు ప్రధాన ఎన్నికల కమిషనర్‌కు ఆయన లేఖ రాశానని తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ వెలువడేందుకు ఒకటి, రెండు ముందు కూడా పోలీసులు, సివిల్ రెవిన్యూ అధికారులను ప్రభుత్వాలు బదలీలు చేస్తున్నాయని తెలిపారు. పాలక పక్షాలు తమ ఇష్టాఇష్టాలను అనుసరించి, ఎన్నికల్లో రాజకీయ ప్రయోజనాలు పొందేవిధంగా ఈ బదలీలు చేస్తున్నాయని విమర్శించారు.

## థర్మల్ పవర్ ప్రాజెక్టు కార్మికుల ఆందోళన

**హైదరాబాద్, అక్టోబరు 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని జైపూర్ ఎన్టీపీసీ యాజమాన్యం హక్కులను కాలరాస్తోందని ఆరోపిస్తూ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్‌లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులు ఆందోళన చేశారు. కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంటు ఎదురుగా కార్మికులు నిరసన దీక్ష చేశారు. ఈ సందర్భంగా కాంట్రాక్టు కార్మికుల సంఘనేతలు మాట్లాడుతూ ఐదేండ్ల నుండి పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని నొక్కిచెప్పిందన్నారు. అలాగే స్కిల్డ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మికుల శ్రమను దోచుకుంటున్న కాంట్రాక్టర్లను తొలగించాలని, ఎన్టీపీసీ ప్రభావిత గ్రామాల కార్మికులకు బస్సు సౌకర్యం కల్పించాలన్నారు. అంతేకాకుండా ఎన్టీపీసీ క్యాంటిన్‌లో భోజనం నాసిరకంగా ఉందని, వెంటనే క్యాంటిన్ కాంట్రాక్ట్‌ను రద్దు చేయాలని, కాంట్రాక్టు కార్మికులకు ఎన్టీపీసీ యాజమాన్యం బోనస్ చెల్లించకపోవడం బాధాకరమన్నారు.

### ప్రభుత్వ నిర్లక్ష్యంతో అన్ని వర్గాలలో నిరాశ

## 14న సడక్ బంద్ విజయవంతం చేయాలి: ప్రొ.కోదండరాం పిలుపు

**హైదరాబాద్, అక్టోబర్ 10, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న అప్రజాస్వామిక పద్ధతుల కారణంగా అన్ని వర్గాల ప్రజలు నిరాశలో కూరుకుపోయారని తెలంగాణ జన సమితి అధినేత ప్రొ.కోదండరాం అభిప్రాయపడ్డారు. ప్రభుత్వంపై నిరుద్యోగులు, యువత అసంతృప్తిని వ్యక్తం చేయడానికి, టీఎస్‌పీఎస్‌సీ వైఫల్యంపై చర్యలు తీసుకోవాలన్న డిమాండ్‌తో ఈనెల 14న తలపెట్టిన సడక్ బంద్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని నాలుగు రహదారులపై అఖిలపక్ష పార్టీలతో కలసి నిర్వహించే ఈ కార్యక్రమంలో ప్రజలంతా భారీ సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

హైదరాబాద్ మహబూబ్‌నగర్, హైదరాబాద్ వరంగల్, హైదరాబాద్ రామ గుండం, హైదరాబాద్ విజయవాడ రహదారిలో సడక్ బంద్ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. టీఎస్‌పీఎస్సీ ప్రస్తుత బోర్డు చైర్మన్‌తో సహా సభ్యులను తొలగించి నిబంధనల ప్రకారం కొత్త సభ్యులను నియమించాలనీ, టీఎస్‌పీఎస్సీని సంపూర్ణంగా ప్రక్షాళన చేయాలనీ, పరీక్షల రద్దుకు పబ్లిక్ సర్వీస్ కమిషన్ బాధ్యత వహించి పరీక్ష రాసిన అభ్యర్థులకు రూ.మూడు లక్షల పరిహారం చెల్లించాలని ఈ సందర్భంగా ప్రొ.కోదండరాం డిమాండ్ చేశారు.



టిపిసిసి ఉపాధ్యక్షుడు, మేనిఫెస్టో సలహాదారు మల్లురవికి వినతిపత్రం సమర్పిస్తున్న బాలగౌని బాలరాజ్‌గౌడ్, అయిలి వెంకన్నగౌడ్

## రూ.5వేల కోట్లతో గౌడల సంక్షేమానికి సబ్‌ప్లాన్ ప్రవేశపెట్టాలి

### తెలంగాణ గౌడ కల్లుగీత సమన్వయ కమిటీ

**హైదరాబాద్, అక్టోబరు 10 ప్రభాతవార్త:** రూ.5వేల కోట్లతో గౌడల సంక్షేమానికి సబ్‌ప్లాన్ ప్రవేశపెట్టాలని తెలంగాణ గౌడ కల్లుగీత సమన్వయ కమిటీ ఛైర్మన్ బాలగౌని బాలరాజ్‌గౌడ్, రాష్ట్ర కన్వీనర్ అయిలి వెంకన్నగౌడ్ కోరారు. మంగళవారం సమన్వకమిటీ ఆధ్వర్యంలో టిపిసిసి ఉపాధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో సలహాదారు మల్లు రవికి గౌడ్‌ల సమస్యలపై మేనిఫెస్టోలో చేర్చాలని కోరుతూ వినతిపత్రాన్ని సమర్పించారు. అనంతరం బాగ్‌లింగంపల్లిలోని కమిటీ రాష్ట్ర కార్యాలయంలో మాట్లాడారు. వైన్స్, బార్లలో 50శాతం సబ్సిడీతో కల్లు గీత సొసైటీలకు ఇవ్వాలని, లిక్కర్ కంపెనీలకు 50శాతం గౌడ్‌లకే ఇవ్వాలని, 50సంవత్సరాలు పైబడిన గీత వృత్తిదారులకు రూ.5వేల పెన్షన్ ఇవ్వాలని, గీత వృత్తిని ఆబ్కారీ శాఖ నుంచి తొలగించి ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయాలని, జనగాం జిల్లాకు సర్దార్ సర్వాయిపాపన్న పేరు పెట్టాలని, సూర్యాపేట జిల్లాకు ధర్మభిక్షం పేరును పెట్టాలని, హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయానికి పాపన్న పేరును పెట్టాలని వినతిపత్రాన్ని అందించి కోరడం జరిగిందన్నారు. అంతేకాకుండా ఎన్నో సంవత్సరాల తెలంగాణ ప్రజల చిరకాల స్వప్నమైన తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు సహకరించిన సోనియాగాంధీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపినట్లు తెలిపారు. గౌడల సమస్యలను ఏ పార్టీ అయితే తమ మేనిఫెస్టోలో చేర్చుతుందో ఆపార్టీలకు తమ సంపూర్ణమద్దతు ఉంటుందన్నారు.

## టిఎస్‌ఆర్టీసీ దసరా ధమాకా..

### బస్కెక్కితే బహుమతులు, విజయదశమికి లక్కీడ్రా నిర్వహణ

**హైదరాబాద్, అక్టోబర్ 10, ప్రభాతవార్త :** దసరా పండుగకు సొంత ఊళ్లకు ప్రయాణించే వారికి టీఎస్‌ఆర్టీసీ బంపర్ ఆఫర్ ప్రకటించింది. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలసి సొంత ఊళ్లకు వెళితే రూ.11 లక్షల విలువైన బహుమతులు గెలుచుకునే అద్భుత అవకాశాన్ని కల్పిస్తోంది. ప్రయాణికులు తమ ప్రయాణం పూర్తయ్యాక టికెట్ వెనకాల పూర్తి పేరు ఫోన్ నంబరు వారి బస్టాండ్లలో ఏర్పాటు చేసిన డ్రాప్ బాక్స్‌లలో వేస్తే సరిపోతుంది. రాఖీ పౌర్ణమి మాదిరిగానే దసరాకు సైతం లక్కీ డ్రా నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేసి ఘనంగా సత్కరించాలని టీఎస్‌ఆర్టీసీ నిర్ణయించింది. ఈ లక్కీ డ్రాలో గెలుపొందిన ప్రయాణికులకు రూ.11లక్షల నగదు బహుమతులు అందించనుంది. ప్రతీ రీజియన్‌కు ఐదుగురు పురుషులు, ఐదుగురు మహిళలు కలిపి మొత్తంగా 110మందికి ఒక్కొక్కరికి రూ.9900 చొప్పున బహుమతులు ఇవ్వనుంది. ఈ సందర్భంగా టీఎస్‌ఆర్టీసీ ఎండి వీసీ సజ్జన్నార్ మాట్లాడుతూ తెలంగాణలో బతుకమ్మ, దసరా చాలా పెద్ద పండుగలనీ, ఈ పర్వదినాల్లో పెద్ద సంఖ్యలో ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారని చెప్పారు. ఈనెల 21 నుంచి 23 తేదీ వరకు తిరిగి 28 నుంచి 30 తేదీల్లో ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే ప్రతీ ఒక్కరూ ఈ లక్కీ డ్రాలో పాల్గొనవచ్చని పేర్కొన్నారు. ఆయా తేదీల్లో ముందస్తు రిజర్వేషన్ చేసుకున్న ప్రయాణికులు కూడా ఈ లక్కీ డ్రాకు అర్హులేనని చెప్పారు. ప్రయాణికుల సౌకర్యార్థం 5265 బస్సులను ఏర్పాటు చేస్తున్నట్లు ఇప్పటికే ప్రకటించింది. ఈనెల 13 నుంచి 24 వరకు ఈ ప్రత్యేక బస్సులు ప్రయాణికులకు అందుబాటులో ఉండనున్నాయి. ప్రయాణికుల రద్దీని బట్టి మరిన్ని ప్రత్యేక బస్సులను నడపాలని ఆర్టీసీ నిర్ణయించింది.

## తెలంగాణలో రెండు రోజుల పాటు వర్షాలు

**హైదరాబాద్, అక్టోబరు 10, ప్రభాతవార్త:** తెలంగాణలో విభిన్న వాతావరణం చోటు చేసుకుంటోంది. గత పది రోజులుగా వర్షం జాడ లేకుండా పోవమే కాకుండా ఉష్ణోగ్రతలు సైతం భారీగా పెరిగాయి. ఈ క్రమంలో వర్షాలపై హైదరాబాద్ వాతావరణ శాఖ కీలక సమాచారం అందించింది. రాష్ట్రంలో ఈ నెల 11వ తేదీ నుండి తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురుస్తాయని తెలిపింది. అంతేకాకుండా ఒకటి, రెండు చోట్ల భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. నైరుతి రుతుపవనాల తిరోగమనం ఇప్పటికేన ప్రారంభం కాగా, వీటి ప్రభావంతో తెలంగాణలో వర్షాలు కురుస్తాయని వెల్లడించారు. కాగా ఈ ఏడాది నైరుతి రుతుపవనాల రాక ఆలస్యం కాగా, జూన్ నెలలో ఆశించినంతగా వర్షాలు కురవలేదు. జూలై చివరి వారంలో వానలు దంచి కొట్టగా, వాగులు, వంకలు పొంగిపొర్లాయి. ఇక అగస్టు నెలలో అంతంత మాత్రంగానే వర్షాలు పడ్డాయి. సెప్టెంబరు నెలలో అడపాదడపా వానలు కురిశాయి. ఈ సారి తెలంగాణలోని 18 జిల్లాల్లో అధిక వర్షపాతం నమోదు కాగా, మిగిలిన జిల్లాల్లో లోటు వర్షపాతం రికార్డయింది.

## ఎఫ్‌సిఐకి లెవీగా ఫోర్టిఫైడ్ బియ్యం

**హైదరాబాద్, అక్టోబరు 10, ప్రభాతవార్త:** ఫోర్టిఫైడ్ బియ్యాన్ని భారత ఆహార సంస్థ (ఎఫ్‌సిఐ)కు లెవీగా ఇచ్చేందుకు తెలంగాణ ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. మొత్తంగా రాష్ట్రంలోని 2,760 రైస్ మిల్లులు అతి తక్కువ వ్యవధిలో ఫోర్టిఫైడ్ బియ్యాన్ని సరఫరా చేయడానికి బ్లెండింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను సైతం ఇప్పటికే అందుబాటులోకి తెలచ్చింది. కస్టమైజ్డ్ మిల్లింగ్ రైస్ డెలివరీ ప్రక్రియలో పాల్గొనేందుకు మిల్లర్లలో ఎవరైనా ఆసక్తి కలిగి ఉంటే బ్లెండింగ్ యంత్రాల ఏర్పాటు తప్పనిసరి అని రాష్ట్రం స్పష్టం చేసింది. 2022-23 ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ నుండి ఇప్పటి వరకూ తెలంగాణ 77 లక్షల టన్నుల ఫోర్టిఫైడ్ బియ్యాన్ని లెవీగా పంపిణీ చేసింది. అయితే ఇందులో నిబంధనలకు అనుగుణంగా లేవని 10 వేల టన్నుల బియ్యాన్ని కేంద్రం తిరస్కరించింది. ఈ నేపథ్యంలో గత అగస్టు నుండి జరిగిన డెలివరీలన్నీ ఫోర్టిఫైడ్ బియ్యం మాత్రమే. కేంద్రం నిబంధనలకు అనుగుణంగా లెవీ బియ్యం సరఫరాకు అవసరైన స్టాండర్డ్ ఆపరేషన్ విధానాలను సవరించడం జరిగింది. ఈ నేపథ్యంలో అగస్టు నుండి కేవలం ఫోర్టిఫైడ్ బియ్యాన్ని మాత్రమే పంపిణీ చేస్తోంది. అయితే సంక్షేమ హాస్టళ్ల అవసరాలకు అనుగుణంగా నెలకు సరఫరా చేసే దాదాపు 8 వేల టన్నులకు మాత్రం మినహాయింపు ఉంది.

## రూ.9,400 కోట్లతో ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్

**హైదరాబాద్, అక్టోబరు 10, ప్రభాతవార్త :** బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్‌ను అభివృద్ధి చేసేందుకు 3,760 కోట్ల రూపాయల మేరకు బడ్జెటరీ సపోర్టుతో సహా 9,400 కోట్ల రూపాయల ప్రారంభ పెట్టుబడితో కేంద్రం చర్యలు చేపట్టింది. ఈ బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్‌ను అభివృద్ధి నిమిత్తం వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ పథకాన్ని అమలు చేయనుంది. ఈ పథకంలో భాగంగా మూలధన వ్యయంలో 40 శాతం వరకూ ఆర్థిక సహాయాన్ని వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ రూపంలో బడ్జెటరీ సపోర్టుగా అందచేయనుంది. తద్వారా 4000 మెగావాట్లు పర్ అవర్‌తో కూడిన బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్‌ను 2030-31 నాటాకి అభివృద్ధి చేయాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఈ మేరకు దీనికి సంబంధించి మంత్రివర్గ ఉప సంఘం సైతం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్లు తెలిపింది. తద్వారా బ్యాటరీ నిల్వ వ్యవస్థలకు అయ్యే వ్యయాన్ని తగ్గించడంతో పాటు, వాటి లాభదాయకతను పెంచుతుందని వెల్లడించింది. ప్రధానంగా సౌర, పవన విద్యుత్ వంటి సాంప్రదాయేతర ఇంధన వనరుల సామర్థ్యాన్ని పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవడం కోసం రూపొందించిన ఈ పథకం ద్వారా వినియోగదారులకు తక్కువ ఖర్చుతో కూడిన విద్యుత్‌ను అందచేయడమే ధ్యేయమని పేర్కొంది.

# బిజెపి గెలుపు వ్యూహాం పారేనా?

**తెలంగాణపై జాతీయ నేతల పత్యేక దృష్టి**

**తేలని అభ్యర్థుల ప్రకటన...కీలకం**

**కానున్న జాతీయ నేతల ప్రచారం**

**హైదరాబాద్, అక్టోబరు 10 ప్రభాతవార్త:** తెలంగాణలో ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో పార్టీలు ఎన్నికలకు సిద్ధమవుతున్నాయి. ఎట్టి పరిస్థితుల్లోనూ గెలుస్తామన్న ధీమాను బిజెపి నేతలు వ్యక్తం చేస్తున్నారు. అందులో భాగంగానే గెలుపు వ్యూహాలకు పదును పెడుతున్నారు. ఓవైపు ప్రజలను ఆకట్టుకోవడంతో పాటు విస్తృతంగా హామీలు ఇస్తూనే ఉన్నారు. తమకు ఎందుకు ఓటు వేయాలని, ప్రస్తుతం ఉన్న బిఆర్ఎస్ అవినీతి ఎండగట్టాలని భావిస్తున్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్‌లు రెండు పార్టీలు ఒక్కటేనని వారి కారణంగానే తెలంగాణ ఉద్యమంలో ఎంతో మంది యువత, విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారంటూ బిజెపి నేతలు మండిపడుతున్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో ఒకే పార్టీ అధికారంలో ఉండటం వల్ల డబుల్ ఇంజన్ పద్దతిలో అభివృద్ధి వరవేగంగా జరుగుతుందన్నారు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని తమ పార్టీకి అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు. తెలంగాణ వచ్చినప్పటి నుంచి కేంద్రం భారీగా నిధులను కేటాయిస్తూ వస్తుందన్నారు. రాష్ట్రానికి ఇప్పటి వరకు రూ.9లక్షల కోట్ల రూపాయల వరకు కేటాయించిందని, కానీ ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగడం లేదని నేతలు అంటున్నారు. కేంద్రం ఇచ్చిన నిధులను మళ్లించడంతో పాటు అవినీతి పాల్పడిందని మండిపడుతున్నారు. రాష్ట్రంలో కెసిఆర్ కుటుంబం వల్ల రాష్ట్ర అభివృద్ధి దూరమైందని, కెసిఆర్ ఫ్యామిలీ తప్ప బాగుపడింది ఎవరూలేదని, ఈ ధోరణికి అడ్డుకట్టవేయాలంటే అది బిజెపితోనే సాధ్యమని నేతలు అంటున్నారు. కాగా బిజెపి నేతల్లో ఉత్సాహం నింపేందుకు అగ్రనాయకత్వం దృష్టిసారించింది. అందులో భాగంగానే కీలక నేతలు రాష్ట్రంలో పర్యటనల మీద పర్యటనలు చేస్తున్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడి నెల రోజుల వ్యవధిలో రెండు సార్లు పర్యటించారు. మరో రెండు సార్లు పర్యటించేందుకు నేతలు సిద్ధం చేస్తున్నారు. ఇటీవల పాలమూరు, నిజామాబాద్ సభలలో పాల్గొని హామీల వర్షం కురిపించారు. ములుగులో గిరిజన యూనివర్సిటీ, నిజామబాద్‌లో పసుపుబోర్డులకు హామీలు ఇవ్వడంతో కీలకనప్రాజెక్టులకు ఇటీవల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఇక కేంద్ర హోంమంత్రి అమిత్ షా పర్యటనలు తెలంగాణలో కొనసాగుతూనే ఉన్నారు. మంగళవారం ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించారు.ఈ సందర్భంగా రాష్ట్రంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. వచ్చే బిజెపి ప్రభుత్వం, డబుల్ ఇంజన్ సర్కార్ అని, ప్రజలు మద్దతు ఇవ్వాలని కోరారు.

రాష్ట్ర నాయకత్వం ఎన్నికలకు సంబంధించిన అభ్యర్థులు, మ్యానిఫెస్టోపై కసరత్తును ముమ్మరం చేసింది. క్షేత్రస్థాయిలో ఉన్న నాయకులు ఎవరు? గెలిచే పరిస్థితులు తదితర అంశాలపై ప్రత్యేకంగా సర్వేలు నిర్వహించి అభ్యర్థుల ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. అయితే పలు నియోజకవర్గాలలో కసరత్తు పూర్తయింది. అభ్యర్థుల ప్రకటించడం మిగిలింది. కానీ కొన్ని ప్రాంతాలలో మాత్రం ఇంకా సస్పెన్స్‌గా ఉందని చెప్పొచ్చు. రాష్ట్ర ముఖ్యనేతలు అందరూ ఈ సారి ఎన్నికల బరిలో దిగాల్సి ఉంటుందని, కేంద్రం నాయకత్వం స్పష్టం చేసింది. ఒకరిద్దరు ముఖ్యనేతలు మినహా అందరూ పోటీ చేస్తారని పార్టీ శ్రేణులు చెబుతున్నారు. గతంలో ఎన్నడూ లేని బారీగా దరఖాస్తులు అందాయి. 6000 దరఖాస్తుల నుంచి 2500 వరకు వాటిని 1000 వరకు కుదించింది. ఒక్కోక్క నియోజకవర్గంలో ఇద్దరు, ముగ్గురు చొప్పున ఉన్న జాబితాను కేంద్ర నాయకత్వానికి పంపించనున్నారు. 119 నియోజకవర్గాలలో 40 నియోజకవర్గాలకు సంబంధించి కసరత్తు పూర్తయినట్లు సమాచారం. ఈనెల 14వ తేదిన మొదటి జాబితాను విడుదల చేయనున్నారు. మరోవైపు జాతీయ నాయకత్వం తెలంగాణలో పాగా వేయాలన్న టార్గెట్‌తో ముందుకు వెళ్తుంది. అందులో భాగంగానే ప్రతి జిల్లాకు, ప్రతి లోకసభ నియోజకవర్గానికి ఒక చొప్పున ఇతర రాష్ట్రాల ఎమ్మెల్యేలు, కేంద్ర సహాయ మంత్రులకు బాధ్యతలు అప్పగించాలని నిర్ణయించారు. అంతేకాకుండా ఎన్నికలు ముగిసే వరకు వీరంగా రాష్ట్రంలో ఉండడంతో పాటు రాష్ట్ర నాయకత్వానికి సహాయం అందించనున్నారు.



## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న సిఎం కెసిఆర్ సతీమణి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,అక్టోబర్10:** తిరుమల శ్రీవారిని తెలంగాణ ముఖ్యమంత్రికల్వకుంట్ల చంద్రశేఖరరావు సతీమణి శోభ దర్శించుకున్నారు. స్వామివారికి తలనీలాలు సమర్పించారు. దర్శనానంతరం ఆలయ రంగనాయకుల మండపంలో కెసిఆర్ సతీమణికి పండితులు వేద ఆశీర్వచనం అందజేశారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందించారు. ఆమెవెంట చంద్రగిరి ఎమ్మెల్యే ఏపీ ప్రభుత్వవిప్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఉన్నారు.

## జనగామ అభ్యర్థిగా పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఖరారు

**పల్లా,ముత్తిరెడ్డి మధ్య సయోధ్య కుదిర్చిన కెటిఆర్**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,అక్టోబర్10:** బిఆర్ఎస్ పార్టీలో జనగామ పంచాయతీ కొలిక్కి వచ్చింది. బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మంత్రి కల్వకుంట్ల తారక రామారావు సారధ్యంలో అక్కడి నేతలు ఒక్కటయ్యారు. జనగామ అభ్యర్థిగా పల్లా రాజేశ్వర్‌రెడ్డికి మద్దతివ్వాలని ఆ నియోజకవర్గం టికెట్ ఆశిస్తున్న నేతలకు బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మంత్రి కల్వకుంట్ల తారక రామారావు తెలిపారు. ఎన్నికల్లో పల్లా రాజేశ్వర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. అలాగే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, ఇతర ఆశావాహులమధ్య మంత్రి సయోధ్య కుదిర్చారు. మంగళవారం మంత్రుల క్వార్టర్స్‌లో జనగామ నేతల సమావేశం జరిగింది. రాష్ట్రంలో బిఆర్ఎస్ హ్యాట్రిక్ ఖాయమని కష్టపడిన నేతలు,కార్యకర్తలందరికీ తగిన అవకాశాలు ఉంటాయని మంత్రి కెటిఆర్ పేర్కొన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు అవకాశం ఇచ్చినందుకు కెటిఆర్‌కు పల్లా రాజేశ్వర్‌రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. బిఆర్ఎస్ అభ్యర్థుల ఖరారు కొలిక్కి వచ్చిన దశలో. జనగామ రాజకీయం వేడెక్కింది. సిట్టింగ్ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డితో పాటు ఎమ్మెల్సీలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి జనగామ టికెట్‌ను ఆశిస్తున్న విషయం తెలిసిందే. కొంతకాలంగా అంతర్గతంగా ఉన్న నేతల మధ్య పోటీ బహిరంగమయ్యాయి. కొంతకాలంగా ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి,పల్లా రాజేశ్వర్‌రెడ్డి బలప్రదర్శనకు దిగుతున్నారు. తనపై రాజకీయంగా కుట్రలు జరుగుతున్నాయని ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి పలు ఆరోపణలు చేస్తూ వచ్చారు. నియోజకవర్గంలో కార్పొరేట్ పద్ధతిలో కుట్రలు చేస్తూ పల్లా రాజేశ్వర్‌రెడ్డి తన బిడ్డను,అల్లుడిని రెచ్చగొట్టారని ఫైర్ అయ్యారు. ఏనాడూ జనగామ ప్రజలను ఆదుకోలేని వ్యక్తి... ఈనాడు పార్టీకి ఇబ్బందిగా మారారని దుయ్య బట్టారు. నియోజకవర్గంలో రాజకీయంగా ఓడించలేక.. తన ఇంట్లో చిచ్చు పెట్టారని ధ్వజమెత్తారు. ఇదిలా ఉండగా... జనగామ అసెంబ్లీ టికెట్ పల్లాకే ఖరారైందన్న ప్రచారంతో నియోజకవర్గంలో బిఆర్ఎస్ శ్రేణులు రెండు వర్గాలు విడిపోయాయి.అయితే తాజాగా మంత్రి కెటిఆర్ ముత్తిరెడ్డి యాదిగిరిరెడ్డి,పల్లా రాజేశ్వర్‌రెడ్డి మధ్య సయోధ్య కుదిర్చారు. అలాగే జనగామ ప్రజలకు సైతం జనగామ బిఆర్ఎస్ అభ్యర్థి పల్లాను గెలిపించాలని కోరారు. ముత్తిరెడ్డిని బుజ్జగించడానికి... ఆర్టీసీ చైర్మన్ పదవిని ఆయనకు కట్టబెట్టారు. దీంతో ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి రెండు రోజుల క్రితం టిఎస్ ఆర్టీసి నూతన చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించారు.

# పొత్తులపై ఇంకా చర్చిస్తున్నాం

**బిఆర్ఎస్ కొమ్ముకాసే అధికారుల**

**వివరాలు సేకరిస్తున్నాం**

**పిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి**

**హైదరాబాద్, అక్టోబర్ 10,ప్రభాతవార్త :** నరమాంసానికి అలవాటుపడ్డ కుటుంబం పులులతో పోల్చుకుంటోంది, మునిసిపల్‌శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు తన తండ్రి ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావును (పులి) జంతువుతో కరెక్టుగానే పోల్చారని అని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఎద్దేవా చేశారు. మంగళవారం గాంధీభవన్‌లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి రాజకీయ వ్యవహారాల కమిటి సమావేశం అనంతరం విలేఖరులతో రేవంత్‌రెడ్డి మాట్లాడినారు. రెండోవారం తెలంగాణలో ప్రారంభం కానున్న పార్టీ బస్సు యాత్ర తాజా రాజకీయ వ్యవహారాలపై చర్చించామని ఆయన చెప్పారు. తెలంగాణలో ఎన్నికల నియమావళిని అపహాస్యం చేస్తున్నారని పించన్లు తప్ప ఎన్నికలకోడ్ అమలులోకి వచ్చాక ఓటర్లకు ఏలాంటి నిధలు విడుదల చేయకూడదని డిమాండ్ చేశారు. ఆర్థికశాఖ అధికారులు



మొదలు కొని మంత్రులు నిధుల విడుదలలో ఎన్నిక నిబంధనలు పాటించాలి. పోయిన సారి ఎన్నికల్లో లైన్లో నిలబడ్డవారి సెల్‌ఫోన్‌లకు నీకు రైతుబంధు పథకం నిధులుపడ్డాయని మెసేజ్ వచ్చాయని రేవంత్ గుర్తు చేశారు. డిజిపి నుంచి డిఎస్‌పి వరకు కొన్ని చోట్ల సిఐలు అత్యుత్సాహం చూపుతున్నారని ఆయన దుయ్య బట్టారు. స్టీఫెన్ రవీంద్ర, ఆర్థికశాఖ కార్యదర్శి రామకృష్ణా రావు ఇతర కెసిఆర్ బంధువులు కీలకమైన పోస్టుల్లో వుండి ఎన్నికలలో ఓటరును ప్రలోభపెట్టేలా వ్యహరించే నిర్ణయాలు తీసుకుంటున్నారని వారి వివరాలు సేకరిస్తున్నామని వారిపై ఎన్నికల సంఘంకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. రాష్ట్రంలో కొందరు అధికారులు బిఆర్ఎస్ కార్యకర్తల్లా పనిచేస్తున్నారని మండిపడ్డారు. అనేక హోదాల్లో రిటైరైన వారిని బిఆర్ఎస్ కోసం పనిచేసేవారిని మోహరించుకున్నారని ఆరోపించారు. ఉన్నత హోదాలో ఉన్న ఐఏఎస్‌లు బిఆర్ఎస్ కోసం పనిచేస్తున్నారని విమర్శించారు. ఎన్నికలంటే అధికారుల పాత్ర కీలకం, గత కొన్ని సంవత్సరాలుగా చూస్తున్నాం. ఐపిఎస్ ఎఐఎస్ బిఆర్ఎస్ కార్యకర్తల కంటే దిగజారి పనిచేస్తున్నారు. కాంగ్రెస్‌పై తప్పుడు వార్తలు రాస్తే చర్యలు తీసుకుంటామని రేవంత్ హెచ్చరించారు.మీడియా తమకిష్టమొచ్చినట్లు కాంగ్రెస్ అభ్యర్థులను ప్రకటించి మమ్మల్ని గందరగోళానికి గురిచేయవద్దని అన్నారు. అభ్యర్థుల ప్రక్రియ ఇంకా కొనసాగుతూనే వుందని తెలిపారు. పార్టీలో టికెట్టు విషయంలో చిన్నపాటి వైరుద్యాలు వుంటాయి అవి సహజం కూడా అంతమాత్రాన మేము గొడవ పడ్డామని గల్లాలు పట్టుకొన్నామని రాయడంసరికాదు అన్ని బేరీజువేసుకొని అభ్యర్థుల ప్రకటన చేస్తాం. కాంగ్రెస్ తో కలిసివచ్చే ఇండియా కూటమి పార్టీలతో పొత్తుల విషయం చర్చలు జరుగుతున్నాయని ఇంకా అవి చర్చల దశలోనే వున్నాయనని ఆయన తెలిపారు.కొందరు పొత్తు కుదుర్చుకున్నామంటూ వార్తలు రాస్తున్నారని అన్నారు. పార్టీలో కష్టపడి పనిచేసిన వారిని ఎంపిలుగా, ఎమ్మెల్సీలుగా పదవులు ఇచ్చి గౌరవించకుంటామని ఆయన తెలిపారు.

**వామపక్షాలతో పొత్తుల చర్చలు జరుగుతున్నాయి : భట్టివిక్రమార్క:**

వామపక్షాలు డిమాండ్ చేస్తున్న స్థానాలపై చర్చలు ఇంకా ప్రాథమిక దశలోనే వున్నాయని ఇంకా ఫైనల్ కాలేదని సిఎల్‌పి నేత భట్టీ విక్రమార్క అన్నారు. పొత్తులు అదిష్ఠానం చూసుకుంటుంది అని ఆయన అన్నారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించే అధికారులు ఎంతటి వారైనా ఉపేక్షించబోమని భట్టి హెచ్చరించారు. సిడబ్ల్యుసి సమావేశాల్లో కులగణన చేస్తామని రాహుల్ తెలిపారని ఆయన గుర్తుచేశారు. లిస్టుఊహాగాహానాలతో విడుదల చేయవద్దని అన్నారు. మేనిఫెస్టో లో పొందు పరచాల్సిన అంశాలను అధ్యయనం చేస్తున్నామని తెలిపారు.

# చంద్రబాబు క్వాష్ పిటిషన్‌పై 'సుప్రీం' విచారణ 13కు వాయిదా

**విజయవాడ,అక్టోబరు10,ప్రభాతవార్త ప్రతినిధి:** స్కిల్‌డెవలప్‌మెంట్ కేసులో సుప్రీం కోర్టులో శాసన సభలో విపక్షనేత చంద్రబాబు నాయుడు దాఖలు చేసి క్వాష్ పిటిషన్‌పై విచారణ శుక్రవారం మధ్యాహ్నం 2 గంటలకు వాయిదా పడింది. అదే రోజు వాదనలను పూర్తి చేయాలని సుప్రీం కోర్టు ధర్మాసనం నిర్ణయించింది.నేటి విచారణలో చంద్ర బాబు తరపున సీనియర్ న్యాయవాదులు హరీష్ సాల్వే,అభిషేక్ మను సింఘ్వీ, సిద్దార్థ లూథ్రా సుదీర్ఘవాదనలు వినిపించారు.17-ఏ ప్రకారం చంద్రబాబును గవర్నర్ అనుమతిలేకుండా అరెస్ట్ చేయకూడదని వాదించారు. సిఐడితరపున ముకుల్ రోహత్గీ వాదించారు.చంద్రబాబు తరపు న్యాయ వాదులు హరీష్ సాల్వే,అభిషేక్ మను సింఘ్వీ, సిద్దార్థ లూథ్రాలు తమ వాదనల్లో 17ఏ సెక్షన్‌కు సంబంధించిన వివిధ అంశాలు,మరి కొన్ని విషయాలు, వివిధకేసుల్లో వచ్చిన తీర్పులను ధర్మాసం ఎదుట ప్రస్తావించారు.రఫేల్ కొనుగోళ్లపై యశ్వంత్ సిన్హా వేసిన పిటిషన్, అనంతరం దాఖలైన పలు కేసులపై వచ్చిన తీర్పులను సుప్రీంకోర్టు దృష్టికి తీసుకుని వెళ్లారు. రఫేల్ కేసులో జస్టిస్ కేఎం జోసెప్ ఇచ్చిన తీర్పుతో సహా వివిధ రాష్ట్రాల హైకోర్టు తీర్పులను కుడా ఈ సందర్భంగా చంద్ర బాబు న్యాయవాదులు ధర్మాసనంకు వివరించారు. ఈ కేసులో సిఐడి తరపు న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదనలు విన్పించారు. 2018మేలో



ఈ కేసులో మెమో దాఖలు చేసారు. అందులో అన్ని వివరాలు ఉన్నాయన్నారు,అందుకు సంబంధించిన వివరాలు, డాక్యుమెంట్లు అన్నింటిని ముకుల్ రోహత్గీ ధర్మాసనం ఎదుట ఉంచారు. 2018 చట్ట సవరణ తరువాత చంద్రబాబును ఎఫ్ఐఆర్‌లో చేర్చినప్పటికి ఆ అంశాన్ని ప్రతీకార చర్యగా చూడకూడదన్నారు.చట్ట సవరణ కన్నా ముందు చంద్రబాబు కేసు ఉన్నందున ఈ అంశంలో17-ఏ వర్తించదన్నారు.జస్టిస్ అనిరుద్ధ బోస్, జస్టిస్ బేలా ఎం.త్రివేదిలతో కూడిన ధర్మా సనం చంద్రబాబు, సిఐడి తరపు న్యాయవాదుల వాదనలను



విన్నది.అనంతరం జస్టిస్ అనిరుద్ధ బోస్, జస్టిస్ బేలా ఎం.త్రివేదిలతో కూడిన ధర్మా సనం కేసు విచారణను ఈ నెల 13కు వాయిదా వేసినట్లు ప్రకటించింది.ఆరోజు మధ్యాహ్నం రెండు గంటల నుంచి ఈ కేసులో వాదనలు వింటామని జస్టిస్ అనిరుద్ధబోస్, జస్టిస్ బేలా ఎం.త్రివేదిలతో కూడిన ధర్మాసనం తెల్చిచెప్పింది.

## స్కిల్‌స్కామ్‌లో బెయిల్‌పై విచారణకు న్యాయమూర్తి నిరాకరణ

**విజయవాడ,అక్టోబరు10,ప్రభాతవార్త ప్రతినిధి:** చంద్రబాబు తనకు స్కిల్‌డెవలప్‌మెంట్ స్కామ్ కేసులో బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ మంగళవారం దాఖలు చేసిన లంచ్‌మోషన్ పిటి షన్‌పై తక్షణ విచారణకు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు నిరాకరించింది.స్కిల్ స్కామ్‌కేసులో పిటిషన్ ఇవ్వా లని కోరుతూ చంద్రబాబు విజయవాడ కేసులో బెయిల్ పిటిషన్ దాఖలు చేసారు. నెల రోజులకు పైగా చంద్రబాబు ఈ కేసులో రాజమండ్రి కేంద్ర కారాగారంలో రిమాండ్‌లో కొనసాగుతున్నారు. కేసులో తనను నిందితునిగా అన్యాయంగా రాజకీయ కక్షలతో ఇరికించారని ఆయన ఎసిబి కోర్టులో బెయిల్ పిటిషన్ దాఖలు సందర్భంలో ప్రస్తావించారు. ఈ పిటిషన్‌ను విచారించిన తరువాత సోమవారం ఎసిబి కోర్టు న్యాయమూర్తి డిస్మిస్ చేసారు. దాంతో ఆయన తరపున న్యాయ వాదులు హైకోర్టు లంచ్‌మోషన్ పిటిషన్ దాఖలు చేసారు. తక్షణం పిటిషన్‌పై విచారించి,బెయిల్ ఇవ్వాలని కోరారు. విచారణకు న్యాయమూర్తి నిరాకరించారు.ఇంత అత్యవసరంగా విచారణ జరపాల్సిన అవసరం ఏముందని న్యాయమూర్తి చంద్రబాబు న్యాయ వాదులను ప్రశ్నించారు.లంచ్‌మోషన్ పిటిషన్‌పై న్యాయమూర్తి నిరాకరించడంతో చంద్రబాబు బెయిల్ విషయమై రెగ్యూలర్ పిటిషన్ దాఖలు చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. బుధ వారం ఈ కేసు విచారణకు వచ్చే అవకాశం ఉందని చంద్రబాబు న్యాయవాదులంటున్నారు.

## అక్టోబర్ 16లోగా రేవంత్ కేసుల వివరాలు ఇవ్వండి: డిజిపికి హైకోర్టు ఆదేశం

**హైదరాబాద్, అక్టోబర్10,ప్రభాతవార్త:** టిపిసిసి అధ్యక్షడు రేవంత్‌రెడ్డి కేసుల వివరాలు ఈనెల 16లోగా ఇవ్వాలని తెలంగాణ హైకోర్టు రాష్ట్ర డిజిపిని ఆదేశించింది. తెలంగాణ శాసనసభ ఎన్నికలలో ఆయన కేసుల వివరాలు ఇవ్వకపోతే ఆయన నామినేషన్‌లో తనపై ఉన్న కేసుల వివరాలను ఎలా ఎన్నికల సంఘానికి సమర్పిస్తాడని హైకోర్టు డిజిపిని ప్రశ్నించింది. అక్టోబర్ 3న రేవంత్ రెడ్డి తనపై వున్న కేసుల వివరాలు కావాలని డిజిపిని లిఃతపూర్వకంగా వినతిపత్రంలో కోరారు. ప్రభుత్వం స్పందించలేదు. దీనితో ఆయన కోర్టును ఆశ్రయించారు. అక్టోబర్ 17న హైకోర్టులో విచారణ చేపట్టనున్నారు.

## కౌలు రైతు దంపతుల ఆత్మహత్య

**ఎక్లాస్‌పూర్‌లో విషాదం**

**మంథని రూరల్ - ప్రభాతవార్త:** కాళేశ్వరం ప్రాజెక్టు అన్నారం బ్యారేజీ బ్యాక్ వాటర్ మూలంగా కౌలుకు తీసుకున్న 2ఎకరాల పత్తి, 3 ఎకరాల వరి పంట నీటమునిగి పంట తీవ్రంగా నష్టపోగా చేసిన అప్పులు తీర్చేలేక పురుగుల మందు తాగి కౌలు రైతు యువదంపతులు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని ఎక్లాస్‌పూర్ గ్రామంలో జరిగింది. వివరాలు ఈవిధంగా ఎక్లాస్‌పూర్ గ్రామపంచాయితీ పరిధిలోని నెల్లిపల్లి గ్రామంలో కటుకు ఆశోక్ (32) అతని భార్య కటుకు సంగీత (27) మంగళవారం తెల్లవారు జామున పురుగుల మందుతాగి ఆత్మహత్య చేసుకున్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కాళేశ్వరం ప్రాజెక్టు అన్నారం బ్యారేజీ బ్యాక్ వాటర్ గోదావరి నది ఉప్పొంగి పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి కాగా అశోక్ కౌలు చేస్తున్నన 2ఎకరాల పత్తి, 3ఎకరాల వరి పంట పూర్తిగా దెబ్బతింది. దీనికోసం పలువురి దగ్గర అప్పులు చేయగా అవి తీర్చలేక మదనపడుతూ బార్యభర్తలు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు. వీరికి 5సంవత్సరా కుమారుడు సాయి, నాలుగు సంవత్సరాల కుమార్తె సనా ఉన్నారు. మంథని ఎస్సై కిరణ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. తల్లిదండ్రులు ఇద్దరు ఆత్మహత్య చేసుకోగా చిన్నారులు ఆనాథలుగా మారారు. కాగా గ్రామస్థులు చిన్నారులను చూసి కంటతడి పెడుతున్నారు.

## కోడ్ అమలుకు ప్రత్యేక స్క్రీనింగ్ కమిటీ

**ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి**

**జి.ఓ.నెంబరు.1414 జారీ చేసిన ప్రభుత్వం**

**హైదరాబాద్, అక్టోబరు 10 ప్రభాతవార్తం** రాష్ట్రంలో జరగనున్న శాసనసభ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల ప్రవర్తనా నియమావళిని మరింత పకడ్బందీగా అమలు చేసేందుకు ప్రత్యేకంగా స్క్రీనింగ్ కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి(ఎంసిసి) అమలుకై వచ్చే ప్రతిపాదనలు పరిశీలించేందుకు ఈ ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కేంద్ర ఎన్నికల సంఘం సూచనలమేరకు ఏర్పాటు చేసిన కమిటీకి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి చైర్మన్‌గా, ఆయా ప్రతిపాదనలకు సంబంధిం సంబంధిత కార్యదర్శులు, ముఖ్యకార్యదర్శులు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు సభ్యులుగా, జిఏడి కార్యదర్శి సభ్యులుగా ఉంటారని తెలిపారు.

ఎంసిసి అమలు ప్రతిపాదనలను ఈ కమిటీ పరిశీలించి ముఖ్య ఎన్నికల అధికారి ద్వారా కేంద్ర ఎన్నికల సంఘానికి ప్రతిపాదిస్తుందని జినెంబరు.1414ను మంగళవారం జారీ చేసిందని తెలిపారు. ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ స్క్రీనింగ్ కమిటీల ఏర్పాటు ఈ ఉత్తర్వులు జారీ చేసింది.

ఎన్నికల సమ యంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ నియంత్రణ, అమలుకు సంబంధించిన ప్రతిపాదనలు పరిశీలించడానికి సంబంధిత శాఖల వారీగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్యకార్య దర్శులు, కార్యదర్శులు, సాధారణ పరిపాలన విభాగానికి చెందిన కార్యదర్శులతో కమిటీ ఏర్పాటు చేసుకోవాలని ఈ ఉత్తర్వులలో పేర్కొన్నారు. ఈ స్క్రీనింగ్ కమిటీ ఎలక్షన్ కమిషన్‌లో ప్రతిపాదించే అంశాలపై కమిటీ సభ్యులు పరిశీలించి తగు నిర్ణయాల కోసం ఎలక్షన్ కమిషన్‌కు ప్రతిపాదిస్తారు.

# రాజమండ్రిలో అంతర్జాతీయ తెలుగుమహాసభలు

**ఆంధ్ర సారస్వత పరిషత్, చైతన్య విద్యాసంస్థల ఆధ్వర్యంలో జనవరిలో నిర్వహణ: డా.గజల్ శ్రీనివాస్, చైతన్యరాజు**





మంగళవారం రాజమహేంద్రవరంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న గజల్ శ్రీనివాస్ అంతర్జాతీయ తెలుగు మహాసభల పోస్టర్లను విడుదల చేస్తున్న నిర్వాహకులు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబరు 10, ప్రభాతవార్త:** ఆంధ్ర సారస్వత పరిషత్,చైతన్య విద్యా సంస్థల సంయుక్త ఆద్వర్యంలో శ్రీ రాజరాజ నరేంద్రులవారి పట్టాభిషేక సహస్రాబ్ది ఉత్సవాల నీరాజనంగా వచ్చే ఏడాది జనవరి 5,6,7 తేదీలలో 2వ అంతర్జాతీయ తెలుగు మహాసభలు గోదావరి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్,టెక్నాలజీ ( గైట్) ప్రాంగణంలో నిర్వహిం చనున్నారు.ఈ మూడు రోజులు ఉదయం గం: 8:30 ల నుండి మహాసభలు కొనసాగుతాయని ఆంధ్ర సారస్వత పరిషత్ అద్యక్షులు డాక్టర్ గజల్ శ్రీనివాస్,చైతన్య విద్యా సంస్థల వ్యవస్థాపకులు కె.వి.వి. సత్యనారాయణరాజు ( చైతన్యరాజు),పరిషత్ కార్యదర్శి రెడ్డప్ప ధవేజీలు మంగళవారం జరిగిన పాత్రికేయుల సమావేశంలో వెల్లడించారు. రాజరాజ నరేంద్రుడు పట్టాభిషిక్తుడై వేయ్యేళ్ళు పూర్తికావడం, నన్నయ్య తెలుగులో భారత రచన చేయడం నేపధ్యంలో అమ్మబాష తెలుగుబాషా వికాసం కోసం మూడు రోజులు పాటు తెలుగు మహా సభలు నిర్వహిస్తున్నట్లు చైతన్యరాజు తెలిపారు.ప్రధాన వేదికతో పాటు మరో నాలుగు ఉప వేదికలపై వివిద కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.రోజుకు 40 వేల మంది చొప్పున మూడు రోజుల్లో సుమారు లక్ష మంది ఈ మహాసభల్లో పాల్గొని తెలుగుబాష పట్ల మమకారాన్ని చాటి చెబుతారని ఆశిస్తున్నట్లు ఆయన చెప్పారు.ఎలాంటి ప్రవేశ రుసుము లేకుండా మహాసభల సాంస్కృతిక,సాహితీ వేదికల నిర్వాహణ జరుగుతుందని తెలిపారు.వెయ్యేళ్ళ వైభవాన్ని చాటిచెప్పేలా నిర్వహించే అరుదైన అవకాశం మన తరానికి వచ్చినందుకు ఆనందించాలని ఆయన చెబుతూ అందుకే ఈ ఉత్సవాల్లో ప్రతీ ఒక్కరూ పాల్గొనాలని చైతన్యరాజు కోరారు.గజల్ శ్రీనివాస్ మాట్లాడుతూ 2022లో భీమవరంలో తొలి అంతర్జాతీయ తెలుగు మహాసభలు ఆంధ్ర సారస్వత పరిషత్ నిర్వహించిందని,రెండవ మహాసభలు గైట్‌లో నిర్వహించడానికి చైతన్యరాజు ముందుకురావడం ఆనందంగా ఉందన్నారు.ఆంధ్రమేవ జయతే అన్న నినాదంతో తెలుగుబాషలోని సుమారు 25 సాహితీ ప్రక్రియలపై ప్రముఖులతో సదస్సులు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. వేలాదిమంది విద్యార్థులు తెలుగు సంస్కృతి, భారతీయతలపై సాంస్కృతిక ప్రదర్శనలు ఇవ్వనున్నట్లు, జాతీయ,రాష్ట్రస్థాయి నాయకులు, పీఠాధిపతులు, చలనచిత్ర ప్రముఖులు, ప్రజాప్రతినిధులు,పత్రికా సంపాధకులు,ప్రచురణ కర్తలు అతిధులుగా రానున్నట్లు గజల్ శ్రీనివాస్ తెలిపారు.తెలుగు తీర్థయాత్రకు వచ్చిన అనుబూతి కలిగించేలా ఒక ప్రధాన వేదిక,నాలుగు ఉప వేదికలపై ఆ మూడు రోజులూ కార్యక్రమాలు జరుగుతాయని ఆయన చెప్పారు.కరోనా సమయంలో జూమ్ ద్వారా కవితల పోటీలు వంటివి నిర్వహించినట్లు తెలిపారు. పరిషత్ ఉపాధ్యక్షులు కడిమెళ్ళ వరప్రసాద్ మాట్లాడుతూ చంటిపిల్లాడి దగ్గరనుంచి మహాకావ్యం రాసే పండితుని వరకు అందరికీ బాషే ముఖ్యమని,బాషే లేకుంటే ఏదీ సాధ్యం కాదన్నారు. రాజరాజనరేంద్రుడు,నన్నయ్యలు లేకుంటే తెలుగుబాష ఇంతగా వృద్ధి చెందేదికాదన్నారు.ఏ బాషకు లేని పద్య ప్రక్రియ తెలుగుబాష సొంతమన్నారు.తీయనైన, మదురమైన తెలుగుబాషను సుసంపన్నం చేసుకోవడానికి అందరం కృషిచేయాలన్నారు.అనంతరం తెలుగు మహాసభల పోస్టర్లను విడుదల చేసారు.మహాసభల సమ న్వయకర్తలైన ప్రిన్సిపాల్ శర్మ,కేశిరాజు రాంప్రసాద్,బాబూశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ బావకు 'మ్యాడ్' చాలా నచ్చింది

## రోషన్‌కు బ్లాక్‌బస్టర్ స్టార్ట్ అవుతుంది: నాని

ప్రముఖ నటుడు రాజీవ్ కనకాల, పాపులర్ యాంకర్ సుమ కనకాల తనయుడు రోషన్ కనకాల 'బబుల్‌గమ్' సినిమాతో హీరోగా పరిచయం అవుతున్నారు. ప్రముఖ దర్శకుడు రవికాంత్ పేరెపు దర్శకత్వం వహించారు.. ఈచిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ ,మహేశ్వరి మూవీస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. మానస చౌదరి హీరోయిన్‌గా నటించింది.. ఇటీవల విడుదలైన ఫస్ట్‌లుక్‌కి మంచి స్పందన వచ్చింది.. తాజాగా నాచురల్‌స్టార్ నాని ముఖ్యఅతిథిగా పాల్గొని టీజర్‌ను లాంచ్ చేశారు. ప్రేమను బబుల్‌గమ్‌తో పోలుసూనత వాయిస్ ఓవర్‌తోప్రారంభమైన టీజర్ ఆద్యంతం ఆకట్టుకుంది.. హైదరాబాద్‌ని క్లబ్‌లో డీజేగా ఉన్న ఆదిత్య (రోషన్) జీవితంలోకి జెన్జీ గర్ల్ జాహ్నవి



(మానస) వచ్చిన తర్వాత వీరి ప్రయాణం, ప్రామిసింగ్ న్యూ ఏజ్ లవ్‌స్టోరీని ప్రజెంట్ చేసింది.. ఆదిత్య పాత్రను చాలా యూజ్‌తో రోషన్ పోషించాడు.. రోషన్, మానస స్క్రీన్ ప్రజెన్స్ బ్యూటిఫుల్‌గా ఉంది..వీరిద్దరి కెమిస్ట్రీ ప్రధాన ఆకర్షణగా నిలిచింది. నాని మాట్లాడుతూ, రోషన్ మాట్లాడుతున్నంతసేపు సుమగారి కళ్లల్లో ఆనందం చూశానని, రోషన్ తొలి సినిమాకే ఇలా కాన్ఫిడెంట్‌గా కన్పిస్తున్నాడని అన్నారు.. టీజర్ చూసినపుడు మా తమ్ముడు చాలా అద్భుతంగా తీశాడని అన్పిస్తోందన్నారు. యూనిట్‌కు ఆల్‌ది బెస్ట్ విషెస్ అని తెలిపారు. కార్యక్రమంలో రోషన్ కనకాల, మానస, దర్శకుడు రవికాంత్ పేరెపు,టీజీ విశ్వప్రసాద్, వివేక్, రాజీవ్ కనకాల మాట్లాడారు.

## గణపథ్: మెగా యాక్షన్ కొత్త ప్రపంచం



పూజ ఎంటర్‌టైన్‌మెంట్ ఇప్పటికే దూసుకుపోతున్న భారతీయ చిత్ర పరిశ్రమలో మరోసంచల నానికి నాంది పలికింది.. కొత్త తరహా ప్రపంచంలో వినూత్నమైన యాక్షన్‌ను పరిచయం చేస్తూ విడుదల చేసిన గణపథ్ ట్రైలర్ ప్రేక్షకులను మెస్మరైజ్ చేస్తోంది.. అందరూ ఎంతగానో ఎదురుచూస్తున్న గణపథ్ ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేవారు.. వినూత్న యాక్షన్‌తో కూడిన ఈ ట్రైలర్ చిత్రవర్గాలతో పాటు ప్రేక్షకులను సంభ్రమాశ్చర్యాలకు గురిచేసి, అక్టోబర్ 20న చిత్రం విడుదల కోసం ఎంతగానో ఎదురుచూసేలా చేసింది.. టైగర్ ష్రాఫ్‌తో పాటు కృతిసనన్, అమితాబ్ బచ్చన్‌ల కలయికలో వచ్చిన ఈచిత్రం పట్ల ప్రేక్షకుల్లో విపరీత అంచనాలు ఉన్నాయి.. ఈ ఆసక్తిని మరింత పెంచేందుకు యూనిట్ ట్రైలర్‌ను విడుదల చేసింది. నిర్మాత జాకీభజ్ఞాని మాట్లాడుతూ, గణపథ్ ట్రైలర్‌కు, ఫస్ట్ సాంగ్‌కు వస్తున్న పాజిటివ్ రెస్పాన్స్ చూస్తుంటే పడ్డ కష్టం అంతా మర్చిపోయి ప్రేక్షకుల అంచనాలు అందుకున్నందుకు సంతోషంగా ఉందని తెలిపారు. అక్టోబర్ 20న విడుదల కానున్న సినిమాను కూడ ఆదరిస్తారని నమ్మకంగా ఉందన్నారు. గణపథ్ ట్రైలర్‌నుచూసిన ప్రేక్షకులు టైగర్ ష్రాఫ్ మ్యాచో ఫైట్స్, కృతి సనన్ చేసిన స్టన్నింగ్ యాక్షన్, లెజెండ్ అమితాబ్ బచ్చన్ ముఖ్యపాత్రలో ఉండటంతో అంచనాలు భారీస్థాయిలో ఉన్నాయి. ఈచిత్రాన్ని ప్రసిద్ధ పూజ ఎంటర్‌టైన్‌మెంట్, గుడ్‌కో తో కలిసి వికాస్ బహ్ల్ దర్శకత్వంలో దేనికీ రాజీపడకుండా నిర్మించారు. పశు భగ్నాని, జాకీ భాగన్నని, దీప్శిక దేష్ముఖ్, వికాస్ బహ్ల్ కలిసి నిర్మించారు.. దసరా కానుకగా ప్రపంచ వ్యాప్తంగా అక్టోబర్ 20న హిందీ, తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో భారీఎత్తున విడుదలకు సిద్ధమవుతోంది.

## రక్షిత్ అట్లూరి 'నరకాసుర' రెడీ

రక్షిత్ అట్లూరి హీరోగా నటిస్తున్న చిత్రం 'నరకాసుర'.. అపర్ణ జనార్ధన్, సంకీర్తన విపిన్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈసినిమాను సుముఖ క్రియేషన్స్ ఐడియల్ ఫిలిం మేకర్స్ బ్యానర్‌లో డాక్టర్ అజ్జ శ్రీనివాస్ నిర్మిస్తున్నారు.. సెబాస్టియన్ నోవా అకోస్టా జూనియర్ దర్శకత్వం వహిస్తున్నారు. నవంబర్ 3న నరకాసుర సినిమా ఉషా పిక్చర్స్ ద్వారా థియేటర్లలో విడుదలకు రెడీ అవుతోంది.. ఈసందర్భంగా యూనిట్ మీడియాతో మాట్లాడింది.. డైరెక్టర్ సెబాస్టియన్ మాట్లాడుతూ, లాక్‌కౌన్‌లో అంతా షట్‌డౌన్ అయినపుడు మా నిర్మాతలు రఘు, శ్రీనివాస్ నన్ను పిలిచి ఈసినిమాకు డైరెక్షన్ చేసే అవకాశం ఇచ్చారన్నారు. టీం అంతా కష్టపడ్డామన్నారు. ఉషా పిక్చర్స్



ద్వారా నవంబర్ 3న గ్రాండ్‌గా థియేటర్లలోవిడుదల కాబోతోందని తెలిపారు. మాసినిమా తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకోగలదు అని నమ్మకం చెబుతున్నామన్నారు. హీరోరక్షిత్ మాట్లాడుతూ, నాకు ఏ సినిమా బ్యాగ్రౌండ్ లేదని, మంచి సినిమాలు చేసి తెచ్చుకునే గుర్తింపే నా బ్యాగ్రౌండ్ అని అన్నారు.ఈసినిమా బిగ్గెస్ట్ కమర్షియల్ హిట్ అవుతుందని అన్నారు. క్లాస్,మాస్ అందరికీ నచ్చుతుందని, ఇందులో యాక్షన్, కామెడీ, ఎమోషన్,లవ్ అన్నీ ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో హీరోయిన్ అపర్ణ, ప్రొడ్యూసర్ డాక్టర్ అజ్జ శ్రీనివాస్, ఉషా పిక్చర్స్ డిస్ట్రిబ్యూటర్ సురేష్ తదితరులు మాట్లాడారు.

## 'ఆదికేశవ' రెండో సాంగ్ డేట్‌ఫిక్స్



మెగా టాలెంటెడ్ హీరో పంజా వైష్ణవ్ తేజ్ హీరోగా యంగ్ సెన్సేషనల్ శ్రీలీల హీరోయిన్‌గా దర్శకుడు శ్రీకాంత్ ఎన్‌రెడ్డి తెరకెక్కిస్తున్న ఇంట్రెస్టింగ్ యాక్షన్‌డ్రామా చిత్రం 'ఆదికేశవ'.. మరి టీజర్‌తో మంచి బజ్‌ను అందుకున్న ఈచిత్రం నెక్ట్స్ ఫస్ట్‌సాంగ్‌కు కూడ మంచి స్పందన వచ్చింది. ఈచిత్రం నుంచి రెండో పాటను విడుదలచేయటానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. నా బుజ్జి బంగారం.. పాట అక్టోబర్ 11న రిలీజ్ చేస్తున్నట్టు మేకర్స్ బ్యూటిఫుల్ మెలొడీగా ఉండబోతోందని తెలిపారు..

ప్రముఖ నిర్మాత సూర్యదేవర రాధాకృష్ణ (చినబాబు) కుమార్తె హారిక సూర్యదేవర నిర్మాతగా పరిచయమైన యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ 'మ్యాడ్'.. సూర్యదేవర నాగవంశీ సమర్పించిన ఈచిత్రానికి ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్‌పై సాయిసౌజన్య సహ నిర్మాతగా వ్యవహరించారు. ఈచిత్రంతో కళ్యాణ్ శంకర్‌దర్శకుడిగా పరిచయం అయ్యారు. ఈచిత్రంలోనార్నే నితిన్, సంగీత్ శోభ్,

### సక్సెస్ మీట్‌లో హీరో నార్నే నితిన్

రామ్ నితిన్, శ్రీగౌరీ ప్రియారెడ్డి, అవంతిక సనీల్‌కుమార్, గోపికా ఉద్యాన్ నటించారు.. అక్టోబర్6న విడుదలై పాజిటివ్ టాక్ తెచ్చుకుంది..రోజురోజుకీ భారీ వసూళ్లు రాబట్టుకుంటోంది.. ఈ నేపథ్యంలో తాజాగా యూనిట్ సక్సెస్‌మీట్ నిర్వహించింది.. నిర్మాత నాగవంశీ మాట్లాడుతూ, కళ్యాణ్ ముందు నాకు ఒక కథ చెప్పి, నేను ఓకే అనుకుని, హీరో డేట్స్ కుదరకపోవంటతోలేట్ అయ్యిందన్నారు. ఆ టైంలోకాలేజ్ బ్యాక్‌డ్రాప్‌లోఇంకోసినిమా చేద్దామనుకుని, బాబాయ్ (చినబాబు)కి ఈ కథ చెప్పమన్నానని, కథ చెప్పిన దగ్గర నుంచి రిలీజ్ రోజు దాకా ప్రతిరోజు బాబాయ్‌తోనే డిస్కస్ చేశాడని అన్నారు. బాబాయ్ ఆల్‌మోస్ట్ ఒక రైటర్‌గా ఈసినిమా కోసం ఎఫర్ట్ పెట్టారన్నారు. దర్శకుడు మాట్లాడుతూ, మ్యాడ్ కథ చినబాబు గారికి నచ్చటంతోనాతోపాటు దాదాపు 40 మంది లైఫ్ మారిపోయిందన్నారు. జూనియర్



ఎన్టీఆర్ గారు ట్రైలర్‌నురిలీజ్ చేసి మా సినిమాకు హైప్ తీసుకొచ్చారన్నారు.ఆయన హ్యాండ్ ఎంత మంచిదో మళ్లీ రుజు వైందన్నారు. కార్యక్రమంలో నిర్మాత హారిక మాట్లాడుతూ మా చిత్రా న్ని ఆదరిస్తున్న ప్రేక్షకులకు థాంక్స్ అన్నారు. హీరో సంగీత్ శోభన్ మాట్లాడుతూ,మేం అనుకున్నదానికంటే ప్రేక్షకులు ఎక్కువ ఎంజాయ్ చేస్తున్నారని అన్నారు. నార్నే నితిన్ మాట్లాడుతూ, ఈ విజయానికి కారణం మా డైరెక్టర్ కళ్యాణ్ గారే అన్నారు. రామ్ నితిన్, శ్రీగౌరీ ప్రియారెడ్డి, గోపిక ఉద్యాన్, అనుదీప్, సంగీత దర్శకుడు బీమ్స్ సిసిరోలియో తదితరులు మాట్లాడారు.




## క్రైమ్‌డ్రామాగా 'రాక్షస కావ్యం'

అభయ్‌నవీన్, అన్వేష్ మైఖేల్, పవన్ రమేష్, దయానంద్‌రెడ్డి, కుశాలిని, రోహిణి ప్రధాన పాత్రల్లో నటించిన సినిఆ రాక్షర కావ్యం.. ఈచిత్రాన్ని గరుడ ప్రొడక్షన్స్ పింగో పిక్చర్స్, సినీ వ్యాలీ మూవీస్ బ్యానర్లలో రామురెడ్డి, శింగనమల కల్యాణ్ నిర్మించారు.. నవీన్‌రెడ్డి, వసుంధర దేవి సహనిర్మాతలుగా వ్యవహరించారు. ఉమేష్ చిక్కు ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్. ఈచిత్రాన్ని దర్శకఉడు శ్రీమాన్ కీర్తి రూపొందించారు.. రా అండ్‌రస్టిక్ మూవీగా ప్రేక్షకుల్లో మంచి బజ్ ఏర్పడింది. ఈ మూవీ ఈనెల 13న విడుదల కానుంది.. ఈనేపథ్యంలో యూనిట్‌మీడియాతో మాట్లాడింది.. హీరో అభయ్‌నవీన్ మాట్లాడుతూ, నేను ఇప్పటి దాకా చేయని క్యారెక్టర్ ఈ సినిమాలో చేశానని అన్నారు. ఈ క్యారెక్టర్ చేయగలను అను నమ్మిన నిర్మాత రాము అన్నకు,



దర్శకుడుడికి థాంక్స్ అన్నారు. ఈసినిమాతో మంచి క్యారెక్టర్ దొరికిందన్నారు. డిఫరెంట్ షేడ్స్ ఉన్న క్యారెక్టర్స్ చేస్తే నటుడిగా నేను అన్ని రకాల పాత్రల్లో నటించగలను అనే పేరు దక్కుతుందన్నారు.అందరికీ ఈసినిమా నచ్చుతుందనే నమ్మకం ఉందన్నారు. దర్శకుడు శ్రీమాన్ కీర్తి మాట్లాడుతూ, బడ్జెట్ వైజ్ చిన్న సినిమా అయినా ఇది కంటెంట్ పరంగా చాలా పెద్ద సినిమా అన్నారు. పురాణాల్లోని జయవిజయముల పాత్రల్ని స్ఫూర్తిగా తీసుకుని కలియుగంలో వారు జన్మిస్తే ఎలా ఉంటుందనే ఊహతో రాసుకున్న స్క్రిప్టు అన్నారు. ఎలాంటి వివాదాస్పద అంశాలు లేవన్నారు. .నిర్మాతదాముురెడ్డి మాట్లాడుతూ, ఈ సినిమాతో మేం ఒక డిఫరెంట్ ప్రయోగాత్మక సినిమా చేశామన్నారు.. సినిమాలోమంచి ఎమోషన్ ఉంటుందన్నారు. ఫ్యామిలీ డ్రామాగా ఉంటుందని తెలిపారు స్లమ్‌లో జరిగే కథ అన్నారు. స్లమ్‌లైఫ్ తెలంగాణలోనే కాదు ఎపి, బీహార్, ఒరిస్సా ఎక్కడికి వెళ్లినా ఒకేలా ఉంటుందన్నారు. తెలంగాణ సినిమాల్లో ఆల్కహాల్ అలవాటును ఎక్కువగా చూపిస్తారనే విమర్శకు సమాధానంగా మాసినిమా ఉంటుందన్నారు. కార్యక్రమంలో యాదమ్మరాజు, హీరోయిన్ కుశాలిని, హీరోఅన్వేష్ మైఖేల్ తదితరులు మాట్లాడారు.

## త్వరలో 'మా ఊరి పొలిమేర-2'

కొత్త కాన్సెప్ట్, డిఫరెంట్ నేపథ్య చిత్రాలను మన తెలుగు ఆడియెన్స్ ఎపుడూ ఆదరిస్తుంటారు. ఆ కోవలోనే వచ్చిన చిత్రం 'మా ఊరి పొలిమేర'. ఈచిత్రం ఆడియెన్స్‌ను ఎంతగానో ఆకట్టుకుంది.. ప్రస్తుతం ఈచిత్రం హాట్‌స్టార్‌లో స్ట్రీమింగ్ అవుతోంది.. అయితే ప్రస్తుతం మా ఊరి పొలిమేరకు సీక్వెల్‌గా రాబోతున్న చిత్రం 'మా ఊరి పొలిమేర-2' చిత్రీకరణ పూర్తిచేసుకుని నిర్మాణానంతర పనుల్లో ఉంది.. ఈచిత్రం నవంబర్ 3న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో విడుదలకు సిద్ధమైంది.. అయితే ఈచిత్రాన్ని చూసి ఎంతగానోనచ్చిన ప్రముఖ పంపిణీదారు వంశీ నందిపాటి ఈచిత్రం హక్కులను ఫ్యాన్సీ రేటుతో కొనుగోలుచేసి ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేస్తున్నారు.



శ్రీకృష్ణ క్రియేషన్స్ బ్యానర్‌పై గౌరుగణబాబు సమర్పణలో గౌరికృష్ణ నిర్మాతగా రూపొందుతోంది.. ఈచిత్రానికి డాక్టర్ అనిల్ విశ్వనాథ్ దర్శకుడు, సత్యం రాజేష్ డాక్టర్ కామాక్షి, భాస్కర్ల, గెటప్ శ్రీను, రాకెండ్ మౌళి, బాలాదిత్య , సాహిత్య దాసరి, రవి వర్మ, చిత్రం శ్రీను, అక్షత శ్రీనివాస్ నటిస్తున్నారు.. నిర్మాత మాట్లాడుతూ, ఈచిత్రం మొదటి పార్ట్ ఎంతటి ఘన విజయం సాధించిందో అందరికీ తెలిసిందే అన్నారు. సెకండ్ పార్ట్‌పై ఇప్పటికే భారీ అంచనాలు ఏర్పడ్డాయన్నారు.. నవంబర్ 3న థియేటర్లలోకి రాబోతోందని తెలిపారు. కార్యక్రమంలో దర్శకుడు డాక్టర్ అనిల్ విశ్వనాథ్ తదితరులు మాట్లాడారు.

## దసరా స్పెషల్‌గా 'సర్వం శక్తిమయం'

ప్రియమణి, సంజయ్ సూరి మెయిన్ లీడ్‌గా సర్వం శక్తిమయం.. అనే వెబ్‌సిరీస్‌ను ప్రదీప్ మద్దాలి తెరకెక్కించారు. బివిఎస్ రవి కథ అందంచటంతోపాటు క్రియేటర్‌గా వ్యవహరించారు. హేమంత్ మధుకర్ క్రియేటివ్‌కన్సల్టెంట్‌గా వ్యవహరించారు.. అంకిత్, విజయ్ చాడ, కౌముది కె నేమాని ఈ వెబ్‌సిరీస్‌ను సంయుక్తంగా నిర్మించారు.. తాజాగా ఈ ప్రాజెక్టుకు సంబంధించిన రిలీజ్‌డేట్‌ను నిర్మాతలు తెలిపారు. ఆహాలో ఈ వెబ్‌సిరీస్ అక్టోబర్ 20 నుంచి స్ట్రీమింగ్ కాబో తోంది.. ఈమేరకు యూనిట్ రిలీజ్ డేట్‌ను అధికారికంగా ప్రకటించింది.. ఈ వెబ్‌సిరీస్ అంతా కూడ అష్టాదశ శక్తి పీఠాల గురించి తిరుగుతుంది.. ఒక వ్యక్తి తన సమస్యల పరిషానకరం కోసం కుటుంబంతో కలిసి అన్ని శక్తిపీఠాలు దర్శించుకునే క్రమంలో ఏర్పడిన పరిస్థితులు, దేవుడి మీద కలిగిన నమ్మకం, అతనిలో వచ్చిన మార్పుల చుట్టూ కథం తిరుగుతుంది.. మరోవైపు ఒక నాస్తికుడు అసినతకుడయ్యే ప్రయాణంగా సనాతన ధర్మం గురించిచర్చగా కూడ కథ సాగుతుంది.. ఈ వెబ్‌సిరీస్‌లో మొత్తంగా పది ఎపిసోడ్‌లు ఉంటాయి.. ఇక ఈ దసరా శరన్నవరాత్రుల ఉత్సవాల్లో అమ్మవారి దర్శనం జరుగుతుంది.. మరోవైపు ఓటిటిలో ఇలా అష్టాదశక్తిపీఠాల మహత్యం గురించి చెప్పేలా వెబ్‌సిరీస్ రానుంది. ఈసిరీస్ ద్వారా మొత్తం భారతదేశంలోని 17 శక్తిపీఠాలతో పాటు శ్రీలంకలోని శక్తిపీఠం కూడ దర్శనం చేసుకోవచ్చు.. ఈ దసరాకు సర్వం శక్తిమయం అనే ఈ వెబ్‌సిరీస్ ఓటిటిలోనూ పండుగ వాతావరణాన్ని తీసుకొస్తుందని అంటున్నారు. ఈ ప్రాజెక్టులో ప్రియమణి, సంజయ్ సూరిలతోపాటు, సమీర్ సోని, సుబ్బరాజు, అభయ్ సింహా, అశ్లేషఠాకూర్, కుపితా కల్లావపు వంటి వారు ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు.



## 'అంబాజీపేట మ్యారేజి బ్యాండు' టీజర్

సుహాస్ హీరోగా నటిస్తున్న కొత్త సినిమా అంబాజీపేట మ్యారేజి బ్యాండు.. ఈచిత్రాన్ని జీఏ2 పిక్చర్స్ దర్శకుడు వెంకటేష్ మహా బ్యానర్ మహాయన మోషన్ పిక్చర్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్లు సంయుక్తంఆ నిర్మిస్తునాననయి.. అంబాజీపేట మ్యారేజి బ్యాండు సినిమాకు దుశ్యంత్ కటికినేని దర్శకత్వం వహించారు. కామెడీ డ్రామా కథతో తెరకెక్కుతున్న ఈసినిమా త్వరలో థియేటర్లలో విడుదల కానుంది.. ఈసినిమా టీజర్‌ను తాజాగా యూనిట్ హైదరాబాద్‌లో విడుదలచేసింది.. కార్యక్రమంలో ప్రముఖ దర్శకుడు మారుతి, హను రాఘవపూడి, శైలేష్ కాలను, సాయి రాజేష్, సందీప్‌రాజ్, ప్రశాంత్ మెహర్, భరత్ కమ్మ నిర్మాత ఎస్కేఎన్, చాయ్‌బిస్కెట్ శరత్ తదితరులు పాల్గొన్నారు. ముఖ్యఅతిథి మారుతి మాట్లాడుతూ, ఈసినిమా పోస్టర్,టైటిల్ చూసినపుడేవీళ్లు ఎంత నేటివ్‌గా కథను తెరకెక్కిస్తున్నారో అర్థమైందన్నారు. అలాగే టీజర్ చూసి ఇంప్రెస్ అయ్యానని తెలిపారు. ఈసినిమాచూపించమని అడిగతే వాళ్ల చూపించారని, చాలా మెచ్యూర్డ్ రైటంగ్‌తో దుశ్యంత్ సినిమాను తెరకెక్కించారని అన్నారు. సుహాస్ యాక్టర్‌గా కలర్‌ఫోటో లాంటి నేషనల్ అవార్డు విన్నింగ్ మూవీ చేశాడని, ఆ తర్వాత అతని సినిమాలన్నీ కంటెంట్ ఉన్నవి ఎంచుకుం టున్నాడని అన్నారు. ఈమూవీ కూడ పెద్దహిట్ కావాలని అన్నారు.శరణ్యప్రదీప్, జగదీశ్, నితిన్,సినిమాటోగ్రాఫర్ వాజిద్ బేగ్, సంగీత దర్శకుడు శేఖర్‌చంద్ర, హీరోయిన్ శివానీ నాగరం, డైరెక్టర్ సందీప్ రాజ్, హనురాఘవపూడి, శైలేష్ కొలను, సాయి రాజేష్, నిర్మాత ఎస్కే ఎన్, హీరో సుహాస్, చిత్ర దర్శకఉడు దుశ్యంత్ కటికినేని తదితరులు మాట్లాడారు.



# ఈ పొరపాట్లు వద్దు ..



సౌందర్య సంరక్షణ విషయంలో మనకు తెలియకుండానే కొన్ని పొరపాట్లు దొర్లుతూ ఉంటాయి. వాటిని సరిదిద్దుకోకపోతే అసలుకే మోసం వచ్చే ప్రమాదం ఉంది. ఈ క్రమంలో అవేంటో చూద్దాం రండి.

**త్రెడింగ్ చేసేటప్పుడు...** కనుబొమ్మలను త్రెండింగ్ చేసుకునేటప్పుడు అద్దం ముందు మరీ దగ్గరగా నిలబడకూడదు. కాస్త దూరంలో ఉండి త్రెడింగ్ చేసుకుంటే లోటు పాట్లు స్పష్టంగా తెలుస్తాయి. ఫలితంగా ఎక్కువ లేదా తక్కువ సమస్య లేకుండా కనుబొమ్మలు సమానంగా, ఆకృతి కూడా అందంగా ఉంటాయి.

**నుదురుపై తక్కువగా..** .మేకప్ చేసుకునేటప్పుడు మనకి తెలియకుండానే నుదురు మీద కాస్త ఎక్కువగా అప్లై చేసేస్తాం. ఇలా చేయడం వల్ల చర్మం ముడతల్లో కనుక మేకప్ చేరితే మచ్చల్లా కనిపించి అందాన్ని తగ్గించేస్తుంది. అందుకే నుదుటిపై వీలైనంత తక్కువగా మేకప్ వేసుకోవడం మంచిది.

**లిప్ లైనర్.. జాగ్రత్తగా..**



సాధారణంగా లిప్‌స్టిక్ వేసుకునే ముందు లిప్ లైనర్‌తో పెదాలకు ఆకృతినిచ్చి తర్వాత లిప్‌స్టిక్ అప్లై చేస్తాం. అయితే లిప్ లైనర్ ఉపయోగించడంలో కూడా జాగ్రత్త వహించాలి. ఎందుకంటే పొడి పెదాలపై లైనర్ అంత తొందరగా కదలదు. అదే లిప్‌స్టిక్ వేసిన పెదాలపై చాలా సునాయాసంగా కదులుతుంది. కాబట్టి పెదవుల ఆకృతి సులభంగా అందంగా రావడానికి అవకాశం ఉంటుంది. అందుకే ఈసారి ముందుగా లిప్‌స్టిక్ వేసుకుని తర్వాత లైనర్‌తో అవుట్‌లైన్ ఇచ్చుకుని మళ్లీ లిప్‌స్టిక్‌తో ఫినిషింగ్ టచ్ ఇచ్చుకోండి.



**ఐ మేకప్ చేసుకోనేటప్పుడు....** కొంతమంది ఐ మేకప్ చేసుకునేటప్పుడు మస్కారా వేసుకున్న తర్వాత ఐ షాడో వేసుకుంటూ ఉంటారు. ఇది కూడా పొరపాటే ముందు ఐ షాడో వేసుకుని, తర్వాత మస్కారా వేసుకోవాలి. లేదంటే తడిగా ఉన్న రెప్పలపై ఐ షాడో పడితే కనురెప్పలకు దుమ్ము అంటుకున్నట్లు కనిపిస్తుంది. అందుకే ముందు ఐషోడో అప్లై చేసుకుని తర్వాత మస్కారా వేసుకోవాలి.

# మహిళా శ్రామిక శక్తి అధ్యయనానికి 'నోబెల్' !



**సమాజంలోనే కాదు.. పని ప్రదేశంలోనూ మహిళలపై ఎన్నో అసమానతలున్నాయి. అవకాశాలు కల్పించడం దగ్గర్నుంచి.. పనికి తగ్గ వేతనం, పదోన్నతులు.. ఇలా ప్రతి విషయంలోనూ వారికి వివక్షే ఎదురవుతోందని చెప్పచ్చు. అయితే ఇందుకు గల కారణాలు, కాలంతో పాటే మారుతూ వస్తోన్న మహిళా శ్రామిక శక్తి, మహిళల కెరీర్ అభివృద్ధికి ఆటంకంగా మారుతోన్న అంశాలు.. తదితర విషయాలపై లోతుగా అధ్యయనం చేశారు అమెరికాకు చెందిన ఆర్థిక శాస్త్రవేత్త క్లాడియా గోల్డిన్. ఇలా తన అధ్యయనంతో ఆయా అంశాలపై అందరిలో మరింత అవగాహనను పెంచినందుకుగాను ఈ ఏడాది అర్థశాస్త్ర విభాగంలో 'నోబెల్ పురస్కారం' ఆమెను వరించింది. 'నేనెప్పుడూ డిటెక్టివ్‌గా ఉండడానికే ఇష్టపడతా. ఆ పరిశోధనల ప్రతిఫలమే ఇది' అంటోన్న ఈ ఎకనమిస్ట్ గురించి కొన్ని ఆసక్తికర విశేషాలు తెలుసుకుందాం...**

న్యూయార్క్‌లో జ్యూయిష్ కుటుంబంలో పుట్టారు గోల్డిన్. భవిష్యత్తులో పురావస్తు శాస్త్రవేత్త కావాలని కలలు కన్నారు. చిన్నతనం నుంచి పుస్తకాలు ఎక్కువగా చదివే అలవాటున్న ఆమె. పాఠశాల దశలో అమెరికన్ బయాలజిస్ట్ పాల్ రాసిన 'ది మైక్రోబ్ హంటర్స్' అనే పుస్తకం చదివారు. దాంతో ఆమెకు ఈ సబ్జెక్ట్‌పై ఆసక్తి ఏర్పడింది. ఈ మక్కువతోనే మైక్రోబయాలజీలో ఉన్నత విద్యనభ్యసించాలని లక్ష్యంగా పెట్టుకున్నారామె. అయితే గోల్డిన్ పదో తరగతిలో ఉన్నప్పుడు ఓ రోజు ప్రముఖ అమెరికా ఆర్థికవేత్త అల్ఫ్రెడ్ కాన్ తాను చదువుకునే స్కూల్‌కు వచ్చారు. పలు ఆర్థికాంశాలపై ప్రసంగించారు. 'అర్థశాస్త్రంలో ఆయనకున్న లోతైన అవగాహన, ఇందులోని నిగూఢ రహస్యాలను వెలికి తీసేందుకు అర్థశాస్త్రాన్ని ఉపయోగించిన తీరు నన్ను కట్టిపడేశాయి. అంటోన్న గోల్డిన్ ఈ క్లాస్‌తో తన కెరీర్ ఆలోచనల్ని అర్థశాస్త్రం వైపు మళ్లించారు.

**హార్వర్డ్‌లో పాఠాలు !.....** కార్నెల్ యూనివర్సిటీ నుంచి ఎకనమిక్స్‌లో బిఎ పూర్తిచేసిన గోల్డిన్. చికాగో విశ్వవిద్యాయలంలో పారిశ్రామిక సంస్థలపై అధ్యయనం చేసి 1972లో పిహెచ్‌డి పట్టా అందుకున్నారు. చదువు పూర్తయ్యాక సుమారు 18 ఏళ్లపాటు 'విస్కాన్సిన్-మాడిసన్', ప్రిన్స్‌టన్, పెన్సిల్వేనియా.. వంటి ప్రతిష్టాత్మక విశ్వవిద్యాలయాల్లో అర్థశాస్త్రం ప్రొఫెసర్‌గా చేరిన గోల్డిన్‌ను. విశ్వవిద్యాలయం నిరవధిక నియామకం (దాదాపు శాశ్వత ఉద్యోగిగా నియమించడం) రూపంలో నియమించుకుంది. ఇలా ఆ శాఖలో ఈ తరహా ఘనత అందుకున్న తొలి మహిళగానూ గుర్తింపు పొందారామె. 2013-14లో అమెరికన్ ఎకనామిక్ అసోసియేషన్‌కు అధ్యక్షురాలిగా వ్యవహరించిన ఈ మహిళా ఎకనమిస్ట్.. ప్రస్తుతం హార్వర్డ్ యూనివర్సిటీలో అర్థశాస్త్ర విభాగానికి 'హెన్రీ లీ ప్రొఫెసర్‌గా కొనసాగుతున్నారు.

**ఎన్నెన్నో పరిశోధనలు ..** 1989 నుంచి 2017 వరకు అమెరికాకు చెందిన పరిశోధన స్వచ్ఛంద సంస్థ ఎన్‌బిఇఆర్ నిర్వహించిన అమెరికా ఆర్థికాభివృద్ధి కార్యక్రమానికి డైరెక్టర్‌గా వ్యవహరించారు గోల్డిన్. ప్రస్తుతం ఇదే సంస్థలోని జెండర్ ఇన్ ది ఎకానమీ స్టడీ గ్రూప్‌కు కో- డైరెక్టర్‌గా కొనసాగుతోన్న ఆమె.. ఈ సుదీర్ఘ వ్యవధిలో అర్థశాస్త్రానికి సంబంధించిన పలు అంశాలపై అధ్యయనం చేశారు. ముఖ్యంగా.. మహిళా కార్మిక శక్తి, పని ప్రదేశంలో వేతన వ్యత్యాసం, ఆదాయ అసమానతలు, సాంకేతిక మార్పులు, విద్య వలసలు.. వంటి అంశాలపై ఆమె చేసిన లోతైన పరిశోధనలు.. గత అనుభవాల ద్వారా వర్తమానాన్ని కళ్లకు కట్టాయి. ప్రస్తుత సమస్యల మూలాలను అన్వేషించడంలో కీలకంగా మారాయి. అంతేకాదు. పని ప్రదేశంలో మహిళల సమస్యలు, వారు ఎదుర్కొంటోన్న వివక్షపై ఎక్కువగా దృష్టి సారించే గోల్డిన్. ఇవే అంశాల్ని గూర్చి కెరియర్ అండ్ ఫ్యామిలి, మహిళల సుదీర్ఘ ప్రయాణం వంటి పుస్తకాలు రాశారు. 2021లో విడుదలైన ఈ పుస్తకానికి ప్రపంచవ్యాప్తంగా మంచి స్పందన వచ్చింది.

**అసమానతల్ని ఎత్తి చూపి...** దేశ ఆర్థికాభివృద్ధిలో మహిళల శ్రామిక శక్తి కూడా కీలక పాత్ర పోషిస్తుందని నొక్కి చెబుతుంటారు గోల్డిన్. అయితే పని ప్రదేశంలో మాత్రం వీరి పనికి తగ్గ ప్రతిఫలం దక్కట్లేదని, ఈ సమస్య శతాబ్దాల కాలం నుంచీ కొనసాగుతోందని అంటారామె. ఈ క్రమంలోనే మహిళా



శ్రామిక శక్తిపై లోతైన అధ్యయనం చేశారు గోల్డిన్. అమెరికాలో 200 ఏళ్ల నాటి పరిస్థితుల్ని, నేటి పరిస్థితులతో పోల్చి చూశారామె. కాలక్రమేణా వేతన వ్యత్యాసంలో వస్తోన్న మార్పులు, పెరుగుతోన్న ఉద్యోగ రేటు. తదితర అంశాల్ని పరిశోధించి.. ఈ ఫలితాల్ని అందరికీ అర్థమయ్యేలా గ్రాఫ్‌ల రూపంలో పొందుపరిచారామె. ఇక 20వ శతాబ్దం నుంచి చదువుకునే మహిళల సంఖ్య క్రమంగా పెరుగుతోందని గుర్తించిన ఆమె. అత్యంత అధిక ఆదాయం కలిగిన దేశాల్లో.. చదువుకునే అబ్బాయిల కంటే అమ్మాయిల సంఖ్యే ఎక్కువని గుర్తించారు. ఇక ఈ పరిశోధనలో భాగంగానే.. మహిళలకు ఇంటా, బయటా ఉన్న బాధ్యతలు, వాటిని సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతోన్న తీరు.. వంటివన్నీ వివరించారు గోల్డిన్. ఈ పరిశోధనలకు గుర్తింపుగానే ఈ ఏడాది అర్థశాస్త్ర విభాగంలో నోబెల్ బహుమతికి ఎంపికయ్యారామె. ' గోల్డిన్ చేసిన లోతైన పరిశోధనలు శ్రామిక శక్తిలో మహిళాభివృద్ధికి ఆటంకంగా మారుతోన్న అంశాలపై మరింత అవగాహన పెంచాయి. ఈ అంతరాల్ని తొలగించడానికి భవిష్యత్తులో ఏం చేయాలో మార్గనిర్దేశనం చేశాయి. అంటూ నోబెల్ కమిటీ ఓ ప్రకటన చేసింది.

హార్వర్డ్ యూనివర్సిటీలో సహ ఆర్థికవేత్త అయిన లారెన్స్ ఎఫ్ కట్జ్‌ను వివాహం చేసుకున్నారు గోల్డిన్. పక్షి ప్రేమకులైన ఈ దంపతులు హైకింగ్ చేయడానికీ ఇష్టపడుతుంటారట! సుదీర్ఘ కాలం పాటు అర్థశాస్త్రంలో గోల్డిన్ అందిస్తోన్న సేవలకు గుర్తింపుగా.. 'సొసైటీ ఫర్ ప్రోగ్రెస్ మెడల్, రిచర్డ్ ఏ ఎస్టర్ బుక్ అవార్డ్, విజనరీ అవార్డ్.. వంటి ఎన్నో ప్రతిష్టాత్మక పురస్కారాలు అందుకున్నారీ అర్థశాస్త్రవేత్త. ❑

# యాలకులతో ఫేస్‌ప్యాక్ !

ముఖం మీది మచ్చలు ఇబ్బందికరంగా అనిపిస్తాయి. వాటిని పోగొట్టడం అనుకున్నంత కష్టమైన పనేమి కాదు. సెలూన్ లేదా ప్లారర్‌కు వెళ్లాల్సిన అవసరం లేకుండా కిచెన్‌లో లభించే యాలకులతో మచ్చలను మాయం చేసి, అందాన్ని పెంచుకోవచ్చు. ఎలాగంటే.



- యాలకులలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ సెప్టిక్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ అన్ని విధాలా చార్మానికి రక్షణనిస్తాయి. అంతేకాదు ఎలర్జీలను తగ్గంచి, చర్మానికి సాంత్వననిస్తాయి.
- పచ్చిపాలు, రెండు మూడు యాలకులు, కొద్దిగా తేనె తీసుకోవాలి. యాలకుల ను పొడి చేసి పాలలో కలపాలి. తరువాత టీ స్పూన్ తేనె వేసి పేస్ట్‌లా వచ్చేంత వరకూ కలపాలి.
- ఈ పేస్ట్‌ను ముఖం మీద మచ్చలు, మొటిమలు ఉన్నచోట మసాజ్ చేస్తున్నట్టుగా రాసుకోవాలి. 15 నిమిషాలయ్యాక చల్లని నీళ్లలో శుభ్రం చేసుకోవాలి. ఇలా తరచుగా చేస్తే ముఖం మృదువుగా మారుతుంది. ❑

## చెలి చిట్కా

ఉడికించిన బంగాళదుంప పొట్టుతో అద్దాలను రుద్దితే వాటిపై మరకలు తొలగి స్పష్టంగా కనిపిస్తాయి. ❑

# నలుగురూ మెచ్చేలా..

కొందరు కనిపించిన ప్రతి ఒక్కరినీ పలకరిస్తుంటారు. కొందరిని మాత్రం అవతలి వాళ్లే పిలిచిమరీ మట్లాడతారు. చుట్టూ చేరి మాట కలపాలని చూస్తారు. ఆఫీసులో సాధారణంగా కనిపించే సీనే ఇది. నలుగురినీ మెప్పించే ఆ మాయ కావాలా.. వీటిని ప్రయత్నించమంటున్నారు నిపుణులు.



- ఎదుటివారు మాట్లాడుతుంటే మధ్యలో ఆపేయడం, దూరడం లాంటివీ చేస్తున్నారా? ఇంకెలా ఇష్టపడతారండి? ఎదుటివారు చెప్పేదాన్ని పూర్తిగా వినండి. వాళ్ల అభిప్రాయాలకు విలువ ఇవ్వండి. వాళ్లెవరితోనైనా మాట్లాడుతంటే కదిలించడం, మధ్యలోకి వెళ్లి మీరు చెప్పానుకున్నది చెప్పడం లాంటి వన్నీ మీమీద వ్యతిరేకత నింపేవే. మాట్లాడేప్పుడు గొంతునూ చూసు కోండి. అవతలి వాళ్లను తక్కువ చేసే విషయాలను పెద్దగా మాట్లాడటం, అవసరానికి చ్చేసరికి నెమ్మదిగా మాట్లాడటం వంటివి ఎవరూ హర్షించరు. వీటిని గమనించుకోండి.
- కావాలని పొగిడే మాటలు ఎదుటివారికి అర్థమవుతాయి. అప్పటికి వాళ్లు చిరునవ్వు చిందించానా మీ మాటపై ఏరపడేది అపనమ్మకమే. నిజంగా అవతలి వ్యక్తిలో నచ్చిన అంశాలున్నాయా. కితాబు ఇవ్వండి. అయితే అది కావాలని చేసినట్టో ముఖస్తుతి కోసమో చేయొద్దు. మనస్ఫూర్తిగా ఇవ్వండి. వాళూప్ల మీపై అభిప్రాయాన్ని మార్చుకుంటారు.
- నిజం మాట్లాడండి. మీరు తప్పించుకోవడానికో, మీ లాభం కోసం మాట్లాడే అబద్ధాలు మీపై గౌరవాన్ని పోగొబతాయి. మీరు తర్వాత నిజమే చెప్పినా దానికి విలువుండదు. ప్రతిదానిలో నాకేం లాభం ని చూసుకునే వారినీ ఎవరూ మెప్పించరు. ఆ తీరునీ చెక్ చేసుకోవాలి
- మిమ్మల్ని మీర ఎక్కువ చేసుకోవద్దు. తక్కువ చేసుకోవద్దు. ఇలాంటి మిమ్మల్ని పక్కన పెట్టేలా చేసేవే. ఆత్మవిశ్వాసంతో ఉండాలి. నేర్చుకోవడానికి సిద్ధంగా ఉండాలి. అలాంటివారినే ఎక్కువమంది అభిమానిస్తారు. ప్రతిదాన్నీ సానుకూలంగా తీసుకోగలగాలి. ఇతరులతో కలిసిపోవాలి. అవతిలివారి కోసం నుంచి ఆలోచించగలగాలి. మొత్తంగా వీళ్లతో కలిసి పనిచేయడం ఆనంద దాయకం అనిపించగలగాలి. ఈ గుణాలను చెక్ చేసుకోండి. అవసర మైతే మార్పులు చేసుకోండి. అభిమా నించేవారు పెరుగు తారు. ❑

# భాగస్వామికి సాయంగా..

ఆఫీసులో ఒత్తిడి, ఇంట్లో బాధ్యతల కారణంగా చిన్న చిన్న విషయాలకే చిరాకు పడుతుండటం, కోపం తెచ్చుకోవటం వంటివి కొందరి ఇళ్లల్లో జరుగుతుంటాయి. వీటి నుంచి మీ భాగస్వామిని దూరంగా ఉంచాలి అనుకుంటున్నారా? అయితే...



- ఆఫీసులో అధిక ఒత్తిడి కారణంగా కుటుంబంతో గడపలేక పోతున్నామన్న బాధ వారికీ ఉంటుంది. కాబట్టి, ఈ విషయంపై పదే పదే గొడవలొద్దు. ఆఫీసు పనిలో సాయం చేయలేకపోవచ్చు. కానీ ప్రయత్నిస్తే వాళ్ల భారాన్ని కొంతవరకూ తగ్గించవచ్చు. ఉదాహరణకు నెలవారీ బడ్జెట్‌లో కొంత ఖర్చు తగ్గించుకొని జమ చేస్తే పిల్లల ఫీజులకు వస్తాయం. బ్యాంకు పనులు, కరెంటు, వాటర్ బిల్లు కట్టడం, ఇంటి సరకులు తెచ్చుకోవటం వంటి విషయాలు సొంతంగా చేసుకున్నా భాగస్వామికి కొంత పని భారాన్ని తగ్గించిన వారవుతారు.
- చాలాసార్లు బాస్ తిట్టడం వల్లనో, క్లయింట్స్‌తో చికాకుల కారణతోనో బాగా అలసిపోయి ఇంటికి వస్తుంటారు. అటువంటి సమయంలో భాగస్వామితో చిన్న చిన్న సమస్యల గురించి చర్చించొద్దు. అప్పటికే చిరాకుగా ఉన్న వ్యక్తికి మీ మాటలు విస్తుగా అనిపిస్తాయి. వీలైనంత వరకూ ఆయన ఆఫీసు నుంచి రాగానే కాఫీ లేదా స్నాక్స్ వంటివి పెట్టి, వారు రిలాక్స్ అయిన సమయంలో చెప్పే ప్రయత్నం చేయండి.
- . ఆఫీసులో పని ఒత్తిడి కారణంగా వారికి ప్రశాంతత ఉండదు. అలాంటప్పుడు వారిని రిలాక్స్‌గా ఉంచేందుకు కొన్ని సలహాలు ఇవ్వండి ఉదాహరణకు స్నేహితులతో కలిసి అలా బయటకు వెళ్లి రమ్మని చెప్పొచ్చు. లేదా మీరే వారిని సరదాగా షికారుకు తీసుకెళ్లొచ్చు. ప్రశాంతమైన వాతావరనంలో చేయిపట్టుకొని నడుస్తూ కబుర్లు చెప్పండి. మనసు తేలిక పడుతుంది. ముఖ్యంగా ఎలాంటి ఒత్తిడైనా మీ చేరువలో తొలగిపోతాయన్న భావన కలిగించే ప్రయత్నం చేయండి. ❑



# శివ తత్వమే జీవిత పరమావధి

'శివ శివ శంకరా! బోళా శంకరా! అది శంకరా! అభయాంకర'! అని శివ నామము పఠిస్తే ఆ బోళాశంకరుడు కనికరిస్తాడు. జీవితంలో కష్టాలు, నష్టాలు దాటి ఆధ్యాత్మిక జీవనం అనే నావలో విహరించాలంటే శివ నామస్మరణే మూలం. శివ నామం సకల పాపహారం. శివుని స్మరించడం వలన పాపాలు తొలగుతాయి. మనసులోని మకిలి పోయి ప్రశాంతత వస్తుంది. ప్రతి సోమవారం శివనామం మనసా, వాచా స్మరిస్తూ ఆ భగ వంతుని చెంతకు వెళ్లితే ఆయన కోరికలన్నీ ఈడెరుస్తాడు. శివునికి నీవు ఖరీదైన వేవి చెల్లించవలసి న అవసరం లేదు. ఆయన దగ్గరకు కోరికలులేని నిండైన మనసుతో వెళ్లి మోకరిస్తే చాలు. అదే ఆయనకు అభిషేకంగా మారుతుంది. నీ నిండైన మనసే ఆయనకు పాలాభిషేకం. శివరాత్రి పర్వదినాన కోవెలలోని శివలింగాన్ని తాకాలని ప్రతి ఒక్కరూ ఉవ్విళ్లూరుతుంటారు. ఆ రోజు కోవెలలోని శివలింగాన్ని తాకితేనే పుణ్యం అనే మిషలో చాలా మంది ఉంటారు. అయితే అది కేవలం భ్రమ. శివుడిని మన ఇళ్లలో ఉండే శివలింగంను కూడా తాకవచ్చు, అభిషేకం చేయవచ్చు. మన తాహతుకు తగ్గట్లు ఓ వెండి, రాగి, స్టీల్ పాత్రలో శివ లింగం ఉంచి నోరారా శివ, శివ అని తలుస్తూ ఆ లింగంపై అభిషేకం చేస్తూ ఉంటే చాలు. ఆయన ప్రసన్నుడు అవుతాడు. అసలు పరమేశ్వ రుడిని ప్రసన్నం చేసుకోవడం చాలా సులువు. మనం పెద్ద, పెద్ద మొక్కులు మొక్కనవసరం లేదు. హృదయం నిండా శివుణ్ణి నింపుకుని, శివ అని స్మరిస్తూ చెంబుడు నీరు ఆయన శిరస్సు పై పోసి చేతికందిన పత్రిని ముఖంపై వేస్తేచాలు, ఆ భక్తిత్పరణకు ఆయన ఉప్పొంగిపోయి ప్రసన్నుడవుతాడు. సంతోషంతో కామధేనువును పెరట్లో కట్టేసి, కల్పవృక్షం ఇంటి ముందు పాతేసి వెళతాడట. ఈ విషయం దూర్జటి తన కాళహస్తీశ్వర మహత్యంలో ప్రస్తావించాడు. కనుక శివ, శివ అంటూనే ఆయన్ని సంతోషపెట్టవచ్చు. ప్రతి ఒక్కరికి శివతత్వమే జీవిత పరమాధిగా, శివనామ స్మరణే జీవిత లక్ష్యంగా, శివుణ్ణి ప్రసన్నం చేసుకోవడమే నిజమైన జీవిత పరమావధిగా భావించవచ్చు.

ఆధ్యాత్మికం

# ఆవిరి కుడుములతో ఆరోగ్యం

**ఆవిరి కుడుములంటే గణనాథుడికి మహా ఇష్టం. అందుకే వినాయక చవితి రోజు అందరూ మోదకాలు చేసి ఆ పార్వతీ నందనుడికి నివేదిస్తారు.** అయితే కేవలం పండగ రోజునే కాదు నవరాత్రులూ పూజలందుకునే గణేషుడికి రోజుకో నైవేద్యం సమర్పించడం మనకు తెలిసిందే ఈ క్రమంల మళ్లీ మళ్లీ మోదకాలు తయారుచేసి గణపతికి నైవేద్యంగా సమర్పించే వారూ చాలామందే! అయితే ఎంతో అమోఘమైన రుచిని నింపుకొన్న ఈ ఆవిరి కుడుములు ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను కూడా చేకూర్చుతాయంటున్నారు పోషకాహార నిపుణులు. మరి, మోదక ప్రియుడికి నివేదన చేసే ఈ ఆవిరి కుడుముల్లో దాగున్న ఆరోగ్య రహస్యాలేంటో తెలుసుకుందాం..

**కుడుములు, ఎందుకు మంచివంటే? .....** సాధారణంగా ఆవిరి కుడుములంటే బియ్యపిండితో తయారుచేస్తాం. అందులో స్టఫింగ్ కోసం కొబ్బరి తురుము, బెల్లం, నెయ్యి,, వంటివి వాడతాం. గణపతికి ఎంతో ప్రీతిపాత్రమైన ఈ మోదకానలు తప్పకుండా తినాల్సిందేనట.

- మోదకాల తయారీలో వాడే నెయ్యి పేగు శ్లేష్మయ పొరను పునర్నిర్మిస్తుంది. తద్వారా పొట్టలోని విషపదార్థాలు సులభంగా బయటికి వెళ్లిపోయి మలబద్ధకం సమస్య నుంచి విముక్తి పొందచ్చు.
- . కొబ్బరిలోని మీడియం చెయిన్ ట్రై-గ్లిజరైడ్స్ రక్తప్రసరణను అదుపులో ఉంచడంలో సహకరిస్తాయి. తద్వారా గుండె పదిలంగా ఉంటుంది.
- కొబ్బరిలోని ప్లాంట్ స్టెరాల్స్, స్టపింగ్ కోసం ఉపయోగించే డ్రైఫ్రేట్.. వంటివి శరీరంలోని చెడు కొవ్వును తగ్గించి. .మంచి కొవ్వును పెంచుతాయి. ఫలితంగా బరువు అదుపులో ఉంటుంది.
- బియ్యప్పిండి, కొబ్బరి, బెల్లంతో తయారుచేసిన కుడుముల్ని ఆవిరిపై ఉడిచించి, నెయ్యిలో నంజుకొని తింగే ఆ రుచి ఆమోఘం . అయితే ఈ పదార్థాలన్నీ తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్‌ని కలిగి ఉంటాయి. కాబట్టి పూర్తి సురక్షితం.



- నెయ్యిలోని బ్యుటికామ్లం శరీర కణజాల్లోని వాపును తగ్గించడంలో ప్రభావవంతంగా పనిచేస్తుంది. ముఖ్యంగా కీళ్ల వాపును తగ్గించి ఆర్థ్రైటిస్ సమస్యను దూరం చేస్తుంది.
- నెలసరికి ముందు మహిళల్లో ఆహారపు కోరికలు (పిఎంఎస్) ఎక్కువగా ఉంటాయి. అలాగే ఈ సమయంలో హార్మోన్లలో మార్పుల వల్ల రక్తంలో చక్కెర స్థాయులు పడిపోతాయి. తద్వారా తీపితిన్నాలన్న కోరిక పెరుగుతుంది. ఈ కోరికల్ని తగ్గించడంలో బియ్యంలోని విటమిన్ 'బి1' సహకరిస్తుంది. అలాగే బియ్యపిండి రక్తంలోని చక్కెరను స్థిరంగా ఉంచడంలో తోడ్పడుతుంది.
- వయసు పైబడిన ఛాయల్ని రూపుమాపి.. నవయవ్వనంగా కనిపించేందుకు, థైరాయిడ్ గ్రంథి పనితీరును మెరుగుపరిచేందుకు ఈ రుచికరమైన కుడుములకు సాటి మరొకరటి లేదు.
- వీటి తయారీకి వాడే పదార్థాలన్నీ తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్‌ని కలిగి ఉంటాయి. అందువల్ల బరువు పెరుగుతామన్న భయం అక్కర్లేదు.
- . మంచి కొవ్వులు, పోషక విలువల్ని నింపుకొన్న ఈ మోదకాలను వద్దనడానికి కారణమే లేదు. అలాగే శారీరక, మానసిక ఆరోగ్యానికి.. దృఢత్వానికీ ఈ వంటకం చక్కగా ఉపయోగపడుతుంది అంటున్నారు పోషకాహార నిపుణులు. ❑

# షఫీక్, రిజ్వాన్ సూపర్ సెంచరీలు

ఆట

## ఇంగ్లాండ్ చేతిలో బంగ్లా చిత్తు

### 134 పరుగుల తేడాతో విజయం

**ధర్మశాల :** బంగ్లాదేశ్‌పై ఇంగ్లాండ్ ఘనవిజయం సాధించింది. వన్డే ప్రపంచకప్‌లో భాగంగా ధర్మశాల వేదికగా జరిగిన మ్యాచ్‌లో ఆల్‌రౌండర్ ప్రదర్శన చేసిన ఇంగ్లండ్ ..137 పరుగులు తేడాతో బంగ్లాను చిత్తుచేసింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఇంగ్లాండ్ నిర్ణీత 50ఓవర్లలో 9వికెట్ల నష్టానికి 364 పరుగులు చేసింది. ఓపెనర్ డేవిడ్ మలన్ (140: 107బంతుల్లో 16ఫోరున్ల, 5సిక్స్‌లు )సెంచరీరితో విరుచు కుపడగా ..జోరూట్ (82: 68బంతుల్లో 8ఫోర్లు, 1సిక్స్ )తో మెరుపులు మెరిపిం చాడు. బెయిన్‌స్టో (52: 59బంతుల్లో ) ఆఫ్‌సెంచరీ సాధించాడు. అనంతరం లక్ష్యచేధను బరిలో దిగిన బంగ్లాదేశ్ 48.1 ఓవర్లలో కేవలం 227 పరుగులు చేసి ఆలౌటయ్యింది. ఓపెనర్ లిటన్‌దాస్ (76), ముస్పికర్ రహీమ్ (51) పోరాడినా ఫలితం లేకుండా పోయింది. మిగతావారెవ్వరూ చెప్పుకోదగ్గట్లుగా రాణించకపోవడంతో ఇంగ్లాండ్ గెలుపొందింది. ఇంగ్లాండ్ బౌలర్లలో రీస్‌టూప్లే 4వికెట్లు పడగొట్టగా ..వోక్స్ 2 వికెట్లు తీశాడు. సామ్‌కరన్ , మూర్క్‌వుడ్, అదిల్ రషీద్, లివింగ్‌స్టోన్ తలో వికెట్ తీశారు.





## రికార్డు ఛేజింగ్‌తో శ్రీలంకను ఓడించిన పాకిస్థాన్

## ఆరు వికేట్లతేడాతో ఘనవిజయం

**హైదరాబాద్:** వన్డేవరల్డ్‌కప్‌లో భాగంగా ఉప్పల్ రాజీవ్‌గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియంలో శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌లో పాకిస్థాన్ వవిజయం సాధించింది. అబ్దుల్లా షఫీక్ (113), మమ్మాద్ రిజ్వాన్ (131) చెరో సెంచరీతో దుమ్మలేపారు. ఫలితంగా శ్రీలంక నిర్దేశించిన 345 పరుగుల లక్ష్యాన్ని 10బంతులు మిగిలి ఉండగానే 4వికెట్ల నష్టానికి చేధించారు. తొలుత టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న శ్రీలంకను ఆదిలోనే దెబ్బకొట్టాలని పాక్ ప్రయత్నించింది. కానీ శ్రీలంక బ్యాట్స్‌మెన్‌లు దుమ్ముదులిపారు. ఓపెనర్ కుశాల్ పెరీరాను పాక్ పేసర్ హసన్ డకౌట్ చేసి ఆరంభంలోనే దెబ్బకొట్టాలని ప్రయత్నించినప్పటికీ చెలరేగి ఆడారు. మరో ఓపెనర్ పాతుమ్ నిసాంక (51) ఆఫ్ సెంచరీతో మెరిశాడు. అతడితో జోడీ కట్టిన కుశాల్ మెండీస్ (122) కూడా పరుగుల వర్షం కురిపించాడు. కేవలం 65బంతుల్లోనే ఆఫ్ సెంచరీ పూర్తి చేశాడు. సమరవిక్రమ కూడా 89బంతుల్లోనే 108 పరుగులు చేశాడు. ఫలితంగా మిగిలిన ప్లేయర్లు అంతా తొందరగానే పెవిలియన్ చేరినప్పటికీ శ్రీలంక 9వికెట్ల నష్టానికి 344 పరుగులు చేసి పాక్ ముందు భారీ లక్ష్యాన్ని ఉంచింది. శ్రీలంక నిర్దేశంచిన 345 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించేందుకు పాక్ బ్యాట్స్‌మెన్‌లు చివరివరకు చెమటోడ్చారు. ఓపెనర్ ఇమామ్ ఉల్ హక్ (12) ,కెప్టెన్ బాబర్ అజామ్ (10) విఫలమైనవేళ అబ్బుదల్లా షఫీక్ (113), మహ్మద్ రిజ్వాన్ (131) చెలరేగి ఆడారు. ఇద్దరూ చెరో సెంచరీతో జట్టుకు భారీ స్కోరును అందించారు. షఫీక్ ఔటైనా తర్వాత క్రీజ్‌లోకి వచ్చిన సౌద్ షకీల్ (31) ,ఇఫ్తిఖర్ అహ్మద్ కూడా రిజ్వాన్‌కు సపోర్టుగా నిలిచాడు. ఫలితంగా 10బంతులు మిగిలిఉండగానే 6వికెటన్ల తేడాతో శ్రీలంకపై పాక్ విజయం సాధించింది.

## రెండోమ్యాచ్‌కు టీమ్ ఇండియా రెడీ

### నేడు ఢిల్లీ అరుణ్‌జైట్లీ స్టేడియంలో అఫ్ఘానిస్థాన్‌తో ఢీ

**ఢిల్లీ:** వరల్డ్‌కప్‌లో భాగంగా భారత్ తన రెండోమ్యాచ్‌కు సిద్ధమైంది. బుధవారం ఢిల్లీలోని అరుణ్‌జైట్లీ స్టేడియంలో ఆఫ్ఘానిస్తాన్‌తో తలపడనుంది.ఇటీవల అస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్‌లో టీమ్‌ఇండియా ప్లేయర్లు ఏమేరకు రాణించారో అందిరికీ తెలిసిందే. 200పరుగుల టార్గెట్‌ను ఛేదించేందుకు బరిలోకి దిగిన భారత జట్టు 2పరుగులకే 3వికేట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. అయితే అంతటి నిరాశలో ఆశాదీపంగా కేఎల్‌రాహుల్, విరాట్ కోహ్లీ కీలక ఇన్నింగ్ ఆడి జట్టు విజయ తీరాలకు చేర్చారు.దీంతో ఈమ్యాచ్‌లోనూ తొలిపోరులో అదరగొట్టిన కోహ్లీ -కెఎల్ రాహుల్‌పైనే అందరి కళ్లు ఉన్నాయి.
అసీస్‌తో ఆరువికెట్ల తేడాతో గెలిచి ప్రపంచకప్‌లో శుభారంభం చేసిన టీమ్‌ఇండియా మరో విజయంపై కన్నేసింది.అఫ్గాన్‌తో జరిగే మ్యాచ్‌లోనూ విజయం సాధించాలనే పట్టుదలతో ఉంది. అస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్‌లో బౌలర్లు అదరగొట్టినా ..బ్యాటింగ్‌లో రోహిత్, ఇషాన్, శ్రేయస్ అయ్యర్ డకౌట్ కావడం అభిమానులను ఆందోళనకు గురిచేసింది. అప్గానిస్థాన్‌తో మ్యాచ్‌లో రాణించాలని కోరుకుంటున్నారు.

**ఆస్పత్రి నుంచి గిల్ డిశ్చార్జ్ ..పాకిస్థాన్ మ్యాచ్‌కూ డౌటే**

అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరిన ఓపెనర్ శుభ్‌మన్‌గిల్ అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరాడు. గతకొన్ని రోజులుగా డెంగీతో బాధపడుతున్న అతడు ప్రపంచకప్‌లోలో అస్ట్రేలియాతో జరిగిన తొలిమ్యాచ్‌కు దూరమయ్యాడు. బుధవారం అఫ్గానిస్థాన్‌తో జరిగే మ్యాచ్‌కూఅందుబాటులోకి ఉండటం లేదు. మరోవైపు పాక్ మ్యాచ్‌కు మరోమూడురోజుల సమయమే ఉంది. దీంతో ఆమ్యాచ్‌లో గిల్ ఆడేది అనుమానే .అసీస్ మ్యాచ్‌లో గిల్ స్థానంలో ఇషాన్ కిషన్ రోహిత్ శర్మతో కలిసి ఓపెనింగ్ చేసిన విషయం తెలిందే. శుభ్‌మన్ అందుబాటులోకి వచ్చేవరకు రోహిత్‌తో కలిసి ఇషాన్ ఓపెనింగ్ చేస్తాడు.





మంగళవారం న్యూఢిల్లీలోని మేజర్ ధ్యాన్‌చంద్ స్టేడియలో ఆసియా గేమ్స్‌లో పతకాలు సాధించిన క్రీడాకారులను అభినందిస్తున్న ప్రధాని మోడీ

## చరిత్ర సృష్టించారు... దేశం గర్విస్తోంది

### ఆసియా గేమ్స్ విజేతలతో ప్రధాని నరేంద్రమోడీ

**న్యూఢిల్లీ :** దేశానికి రికార్డు స్థాయిలో పతకాల పంట పండించిన ఆసియాగేమ్స్ విజేతలను ప్రధాన మంత్రి నరేంద్రమోదీ అభినందించారు. మంగళవారం సాయంత్రం న్యూఢిల్లీలోని మేజర్ ధ్యాన్‌చంద్ స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో ఆసియన్ గేమ్స్ టీమ్‌ను మోదీ స్వయంగా కలుసుకుని అబినందించారు. అన్నిరంగాల్లో క్రీడాకారులు అద్భుతంగా రాణించి చరిత్రను సృష్టించారంటూ ప్రశంసలు కురిపించారు. ముఖ్యంగా మహిళా అథ్లెట్లు అద్భుతమైన ప్రతిభ కనబరిచారని పేర్కొన్నారు.

## జిడిపి వృద్ధి అంచనాను పెంచిన ఐఎంఎఫ్!

**న్యూఢిల్లీ, అక్టోబరు 10:** అంతర్జాతీయ ప్రతికూలతల్లోనూ భారత్ అద్భుతమైన పనితీరును కనబరుస్తోంది. ఇతర దేశాల ఆర్థికాల కంటే మెరుగ్గా ముందుకు దూసుకు పోతోంది. ఈ క్రమంలో అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ భారతదేశ 2024 జిపిడి వృద్ధి అంచనాను సవరించింది. గతంలో అందించిన 6.1శాతం వృద్ధిరేటును 20 బేసిస్ పాయింట్లు పెంచి 6.3శాతంగా పేర్కొంది. ఐఎంఎఫ్ తన అక్టోబర్ 2023 వరల్డ్ ఎకనామిక్ ఔట్‌లుక్ నివేదికలో ఈ వివరాలను మంగళవారం విడుదల చేసింది. ఈ క్రమంలో రిటైల్ ద్రవ్యోల్బణం 5.5శాతానికి పెరుగుతుందని పేర్కొంది. అయితే 2025లో ఇది 4.6శాతానికి చేరుకుం టుందని తన అంచనాల్లో వెల్లడిం చింది. 2023-24 ఆర్థిక సంవత్సరాల్లో భారత వృద్ధి బలంగా ఉంటుందని అంచనా వేసింది. ఇది ఏప్రిల్-జూన్‌లో ఊహించిన దాని కంటే బలమైన వినియోగాన్ని ప్రతిబింబిస్తున్నట్లు తెలిపింది. ఇదే క్రమంలో కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ, రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా 2024 జిడిపి వృద్ధి అంచనాను 6.5 శాతంగా ఉంటుందని ఇప్పటికే తమ అంచనాలను ప్రకటించాయి. ఐఎంఎఫ్ మంగళవారం చైనా, యూరో ప్రాంతంలో వృద్ధికి సంబంధించి తన అంచనాలను తగ్గిస్తూ ప్రకటన చేసింది. అలాగే అమెరికా ఆర్థిక వ్యవస్థ అద్భుతమైన బలంతో ఉందని పేర్కొన్నప్పటికీ, మొత్తం ప్రపంచ వృద్ధి తక్కువగా, అసమానంగా ఉందని పేర్కొంది. ఐఎంఎఫ్ తన తాజా వరల్డ్ ఎకనామిక్ ఔట్‌లుక్‌లో 2023 గ్లోబల్ రియల్ జిడిపి వృద్ధిని 3.0శాతం వద్ద మార్చకుండా స్థిరంగా కొనసాగించింది. కరోనా మహమ్మారి, ఉక్రెయిన్‌పై రష్యా దాడి, గత సంవత్సరం ఇంధన ఇంధన సంక్షోభం నుంచి ప్రపంచ ఆర్థిక వ్యవస్థ కోలుకోవడం కొనసాగిందని ఐఎంఎఫ్ చీఫ్ ఎకనామిస్ట్ పియరీ-ఒలివర్ గౌరించాస్ అన్నారు. అయితే ప్రపంచవ్యాప్తంగా వృద్ధి పోకడలు చాలా భిన్నంగా ఉన్నాయని, మధ్యకాలిక వృద్ధికి అవకాశాలున్నాయన్నారు. చైనాలో రియల్ ఎస్టేట్ సంక్షోభం, అస్థిర వస్తువుల ధరలు, భౌగోళిక రాజకీయ పరిస్థితులు, ద్రవ్యోల్బణంలో పునరుజ్జీవనానికి సంబంధించిన నష్టాల గురించి గౌరించాస్ ఆందోళన వ్యక్తం చేశారు.



## మూడు నెలల కనిష్టానికి సిపిఐ ద్రవ్యోల్బణం!



**న్యూఢిల్లీ, అక్టోబరు 10:** భారత్ గణాంకాల మంత్రిత్వ శాఖ సెప్టెంబర్‌కు సంబంధించిన వినియోగదారుల ధరల సూచి డేటాను, ఆగస్టులోని పారిశ్రామిక ఉత్పత్తి డేటాను అక్టోబరు 12న విడుదల చేయనుంది. అందుకు నిపుణులు కారణాలను విశ్లేసిస్తున్నారు. భారత దేశ రిటైల్ ద్రవ్యోల్బణం సెప్టెంబరులో మూడు నెలల కనిష్టానికి పడిపోయే అవకాశం ఉన్నట్లు నిపుణులు చెబుతున్నారు. వినియోగదారుల ధరల సూచి (సిపిఐ) ద్రవ్యోల్బణం ఆగస్టులో 6.83 శాతంగా ఉంది. కానీ సెప్టెంబరు నెలకు అది 5.4శాతానికి తగ్గుతుందని అంచనా. పారిశ్రామికోత్పత్తి సూచి జులైలో 5.7తో పోలిస్తే ఆగస్టులో 9.1కు పెరిగినట్లు తెలుస్తుంది. అయితే ఇది గడచిన 14 నెలల్లో అత్యధికం. సెప్టెంబరులో టమాటా ధరలు సాధారణ స్థితికి రావడంతో నెలవారీగా ఖర్చుల శాతం తగ్గినట్లు నిపుణులు చెబుతున్నారు. దాంతో పాటు ఇండియన్ మార్కెట్‌లు జీవితకాలపు గరిష్టాల్లో ట్రేడయ్యాయి. అయితే అదే సమయంలో ఆగస్టుతో పోలిస్తే సెప్టెంబర్‌లో ఉల్లి ధరలు 12శాతం పెరిగాయి. తృణధాన్యాలు, పప్పుల ధరలు పెరిగాయి. సెప్టెంబర్‌లో అంతర్జాతీయ చమురు ధరలు దాదాపు 8.8శాతం పెరిగినప్పటికీ, చమురు మార్కెటింగ్ కంపెనీలు మాత్రం ధరలపై ఎలాంటి ప్రభావం చూపకపోవడం కొంత ఊరట కలిగించినట్లు కొన్ని వర్గాలు తెలిపాయి. అన్ని కారణాల వల్ల ద్రవ్యోల్బణం దాదాపు ఒకటిన్నర శాతం తగ్గుతుందని విశ్లేషకులు చెబుతున్నారు.


## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, అక్టోబరు 10:** ఇజ్రాయెల్-హమాస్ ఉద్రిక్తల నేపథ్యంలో సోమవారం క్షీణించిన సూచీలు, మంగళవారం మాత్రం బలంగా తిరిగి కోలుకున్నాయి. ఇప్పటికిప్పుడు ప్రపంచ ఆర్థిక వ్యవస్థ, చమురు సరఫరాపై యుద్ధం ప్రభావం పెద్దగా ఉండకపోవచ్చుననే అంచనాలు మార్కెట్లలో ఉత్సాహం నింపాయి. దీంతో చివరికి సెన్సెక్స్ 566.97 పాయింట్లు పెరిగి 66,079.36 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 177.50 పాయింట్లు పెరిగి 19,689.85 పాయింట్ల వద్ద నిలిచింది. భారతీ ఎయిర్‌టెల్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, టాటా మోటార్స్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, మహీంద్రా అండ్ మహీంద్రా, టెక్ మహీంద్రా, యాక్సిస్ బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, ఇన్ఫోసిస్, టాటా స్టీల్, ఎస్‌బిఐ, మారుతి సుజుకి వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఇండస్ ఇండ్ బ్యాంకు, టిసిఎస్, టైటాన్ కంపెనీ, ఏసియన్ పెయింట్స్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. ప్రభుత్వ రంగ ఇండియన్ బ్యాంకు తమయ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా శివ్ భజరంగ్ సింగ్ బాధ్యతలు స్వీకరించినట్లు తెలిపింది. బ్యాంకు షేరు 1.53శాతం పెరిగి 409.40 రూపాయల వద్ద నిలిచింది. రెండో త్రైమాసికంలో విక్రయాల బుకింగ్‌లు 52శాతం పెరిగి అజ్మేరా రియాలిటీ అండ్ ఇన్‌ఫ్రా ఇండియా లిమిటెడ్ తెలిపింది. దీంతో ఈ సంస్థ షేరు 11.93శాతం ర్యాలీ చేసి 417.50 రూపాయల వద్ద ముగిసింది.



## ఎల్ఐసి మార్కెట్ వాటా తగ్గుదల

**న్యూఢిల్లీ, అక్టోబరు 10:** ప్రభుత్వ రంగ జీవిత బీమా సంస్థ ఎల్ఐసి మార్కెట్ వాటా క్షీణించింది. జీవిత బీమా రంగంలో తనకు ఎదురులేదంటూ ఇన్నాళ్లు నిరూపించుకుంటూ వచ్చిన ఆ సంస్థ మార్కెట్ వాటా సెప్టెంబరు నెలలో తగ్గుముఖం పట్టింది. ఎల్ఐసి కొత్త బిజినెస్ ప్రీమియం వసూళ్లు దాదాపు 10శాతం మేర తగ్గాయి. గతేడాది ఇదే సమయంలో 68.25శాతంగా ఉన్న ఎల్ఐసి మార్కెట్ వాటా, ఈ యేడాది 58.50 శాతానికి తగ్గింది. అదే సమయంలో ప్రైవేట్ సంస్థల మార్కెట్ వాటా స్వల్పంగా పెరగడం విశేషం. అయితే ప్రైవేట్ సంస్థల అన్నింటి వాటా కలిపినా ఎల్ఐసి మార్కెట్ వాటాకు ఇంకా చాలా దూరంలో ఉండడం విశేషం. ఎల్ఐసి సహా వివిధ జీవిత బీమా సంస్థల సెప్టెంబర్ నెల వ్యాపార సరళికి సంబంధించిన డేటాను లైఫ్ ఇన్సూరెన్స్ కౌన్సిల్ తాజాగా వెల్లడించింది. సెప్టెంబరు నెలలో రూ.92,462 కోట్ల విలువైన ప్రీమియంలను ఎల్ఐసి విక్రయించడం విశేషం. పార్టిసిపేటింగ్ ప్రొడక్ట్‌లు తక్కువగా అమ్ముడవ్వడం, నాన్ పార్టిసిపేటింగ్ ప్రొడక్ట్‌లు తగినంత లేకపోవడం, కొన్ని బీమా ప్లాన్‌ల ఫీచర్లు, ధరల్లో మార్పులు వంటివి ఎల్ఐసి మార్కెట్ క్షీణతకు కారణమని విశ్లేషకులు పేర్కొంటున్నారు. అదే సమయంలో ప్రైవేట్ ఇన్సూరెన్స్ సంస్థల మార్కెట్ వాటా పుంజుకోవడం విశేషం. 2022 సెప్టెంబరులో 31.75 శాతంగా ఉన్న వీటి వాటా, ఈ యేడాది 41.50 శాతానికి పెరిగింది. హెచ్‌డిఎఫ్‌సి లైఫ్ ఇన్సూరెన్స్‌నే తీసుకుంటే, సెప్టెంబర్‌లో మార్కెట్ వాటా 6.07 శాతం నుంచి 8.31 శాతానికి పెరిగింది. ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ వాటా 7.19 శాతం నుంచి 10.27శాతానికి పెరిగింది. ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్, బజాజ్ అలియాన్జ్ లైఫ్ ఇన్సూరెన్స్, మ్యాక్స్ లైఫ్ ఇన్సూరెన్స్ మార్కెట్ వాటా కూడా ఒక్కోన శాతం మేర పెరగడం విశేషం. మరోవైపు ఇప్పటికీ ఏజెంట్ల నెట్‌వర్క్‌పైనే ఎల్ఐసి ఎక్కువగా ఆధారపడుతోందని అనలిస్టులు చెబుతున్నారు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో జరిగిన వ్యాపారంలో 96శాతం కొత్త పాలసీలు, ఏజెంట్లు, ఇన్సూరెన్స్ అడ్వైజర్ల రూపంలో వచ్చినవే. అదే సమయంలో ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ 18, హెచ్‌డిఎఫ్‌సి 20శాతం పాలసీలు మాత్రమే ఏజెంట్ల నుంచి రావడం విశేషం. ప్రైవేట్ కంపెనీలు ప్రధానంగా డిజిటల్ బాటపడుతుండగా, ఎల్ఐసి మాత్రం ఇంకా ఏజెంట్లపైనే ఆధారపడుతోందని పేర్కొంటున్నారు.




## వాణిజ్యం

## బ్యాంకు ఆఫ్ బరోడా వడ్డీరేట్ల పెంపు

**న్యూఢిల్లీ, అక్టోబరు 10:** రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఇటీవల జరిగిన ఎంపిసి సమావేశంలో కూడా వడ్డీరేట్లను స్థిరంగా కొనసాగిస్తున్నట్లు ప్రకటించింది. దీంతోచాలా బ్యాంకులు తమ రుణరేట్లతో పాటు డిపాజిట్లపై చెల్లించే వడ్డీరేట్లలో మార్పులు ప్రకటిస్తున్నాయి. ఈ క్రమంలో ప్రభుత్వ యాజమాన్యంలోని బ్యాంకు ఆఫ్ బరోడా ఫిక్స్‌డ్ డిపాజిట్ రేట్లపై వడ్డీరేట్లను పెంచుతున్నట్లు ప్రకటించింది. ముందుగా మూడేళ్ల వరకు చేసే డిపాజిట్లపై 50 బేసిస్ పాయింట్ల వరకు వడ్డీని పెంచింది. ఈ రేటు రూ.2కోట్ల కంటే తక్కువ మొత్తం డిపాజిట్లపై వర్తిస్తుందని బ్యాంకు పేర్కొంది. 2-3 యేళ్ల మధ్య కాలానికి సీనియర్ సిటిజన్లు చేసే డిపాజిట్లపై ప్రస్తుతం 7.90శాతం వరకు వడ్డీని అందిస్తున్నట్లు సంస్థఅధికారి వెల్లడించారు. సాధారణ పౌరులకు బ్యాంకు 7.40శాతంవరకు, సీనియర్ సిటిజన్లకు 7.90శాతం వరకు వడ్డీరేట్లను అందిస్తోంది. బ్యాంకు తన తిరంగా ప్లస్ డిపాజిట్‌స్కీమ్‌పై వడ్డీరేట్లను 399 రోజులకు మార్చింది. సీనియర్ సిటిజన్లు స్కీమ్ కింద కాల్ చేయని డిపాజిట్లపై 7.80శాతం వడ్డీని పొందుతారని తెలిపింది.

## డిఫెన్స్ స్టాక్స్ ర్యాలీ

**ముంబై,అక్టోబరు 10:** ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం నేపథ్యంలో డిఫెన్స్ రంగ స్టాక్‌లు కొంత లాభాల్లో ట్రేడవుతున్నాయి. అమెరికాకు చెందిన వాటితో పాటు ఇండియన్ మార్కెట్‌లో లిస్ట్ అయిన డిఫెన్స్ స్టాక్‌లో ర్యాలీ కనబడుతుంది. యుద్ధంలో వాడే వార్‌హెడ్‌ల్లో ఉపయోగించే టెక్నాలజీకి సంబంధించిన కంపెనీలు సమా ఆయుధాలు తయారు చేసే కంపెనీల షేర్లు లాభాల్లో ట్రేడవుతున్నాయి. ఇండియన్ మార్కెట్లో లిస్టయిన హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్, భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్, భారత్ డైనమిక్స్ లిమిటెడ్, మజగావ్ డాక్ షిప్ బిల్డర్స్, భారత్ ఎర్త్ మూవర్స్ లిమిటెడ్, సోలార్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, పారస్ డిఫెన్స్ అండ్ స్పేస్ టెక్నాలజీస్, భారత్ ఫోర్జ్ లిమిటెడ్ వంటి రక్షణ రంగ స్టాక్‌లు లాభాల్లో కొనసాగుతున్నాయి. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం సమయం లోనూ డిఫెన్స్ స్టాక్స్‌లో మంచి ర్యాలీ కనిపించింది.

## ఉద్యోగుల భద్రతకు టిసిఎస్ కసరత్తు!

**ముంబై, అక్టోబరు 10:** భారత ఐటి దిగ్గజ కంపెనీ టిసిఎస్ విభిన్నమైన ప్రాజెక్టులను నిర్వహిస్తూ భారీ సంఖ్యలో ఉద్యోగులను కలిగి ఉన్న విషయం విదితమే. ఈ క్రమంలో తన టెక్కీల విషయంలో కంపెనీ ప్రస్తుతం అప్రమత్తమైంది. ప్రస్తుతం టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ కంగారు మొత్తం ఇజ్రాయెల్‌లో ఉన్న ఉద్యోగుల గురించే. ఇజ్రాయెల్-పాలస్తీనా యుద్ధ పరిణామాలను నిశితంగా పరిశీలిస్తున్నట్లు టెక్ దిగ్గజం టిసిఎస్ ప్రకటించింది. ఏప్రిల్ 2023 నాటికి ఇజ్రాయెల్‌లో దాదాపు 1,100 మంది టెక్ ఉద్యోగులను కంపెనీ కలిగి ఉంది. ఈ క్రమంలో టిసిఎస్ తన ఉద్యోగుల భద్రతపై చర్యలుచేపట్టింది. ఉద్యోగుల రక్షణను నిర్ధారించడానికి ఇజ్రాయెల్‌లోని హెచ్‌ఆర్ అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతోంది. దీనికి తోడు విప్రో, ఇన్ఫోసిస్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ వంటి దేశీయ సంస్థలు తమ ఇజ్రాయెల్ ఉద్యోగుల భద్రతపై ఆందోళన చెందుతున్నాయి. అలాగే ప్రస్తుతం అక్కడి పరిస్థితుల కారణంగా ఏర్పడబోయే వ్యాపార నష్టాలను, ప్రభావాన్ని కంపెనీలు అంచనా వేస్తున్నాయి. ఎయిరిండియా వంటి ప్రధాన భారతీయ విమానయాన సంస్థలు ఇథియోపియన్ ఎయిర్‌లైన్స్ సహాయంతో సంఘర్షణ ప్రాంతాల నుంచి తమ సిబ్బందిని ఖాళీ చేయగలిగాయి. ఇదే క్రమంలో ఇజ్రాయెల్‌లో నివసిస్తున్న భారతీయ విద్యార్థులు, ముఖ్యంగా ప్రముఖ విశ్వవిద్యాలయాల్లో ఉన్నత విద్యను అభ్యసిస్తున్నవారు భారతీయ అధికారుల నుంచి తదుపరి సూచనల కోసం ఎదురుచూస్తున్నారు. అయితే ఈ పరిస్థితులు సాధారణ స్థితికి చేరుకోవడానికి ఎంత కాలం పడుతుందోనని కంపెనీలు ఆందోళన చెందుతున్నాయి.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.